ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
ఆదివారం 23 ఆగస్టు 2026 సంపుటి: 1 సంచిక: 67 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## హర్మూజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

### ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పట్టువీడకపోవడమే అందుకు కారణం.

వాషింగ్టన్,ఆగస్ట్22 (సింగిడి)




2




2

ఎల్పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణకు

## గ్రీన్‌సిగ్నల్

తెలంగాణకు అనుసంధానం

## సర్కార్‌పై సర్కారోళ్ల

### నేడు ఎల్బీ స్టేడియంలో 'చలో హైదరాబాద్'

# సమరం

ప్రజాస్వామ్యానికి నాలుగు మూలస్తంభాలు.. శాసన వ్యవస్థ, పరిపాలన, న్యాయ వ్యవస్థ, మీడియా. ఇందులో పరిపాలనకు వెన్నెముక ప్రభుత్వ ఉద్యోగులే. అలాంటి ఉద్యోగులే ఇప్పుడు సర్కార్‌పై గళమెత్తుతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్న అసంతృప్తితో.. సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణ, డీఏ బకాయిల విడుదల కోసం నేడు హైదరాబాద్ బాట పట్టారు. ఇప్పటికే నిరసనలు, జనజాగరణ యాత్రలు, ధర్నాలు నిర్వహించిన ఉద్యోగ సంఘాలు.. నేడు ఎల్బీ స్టేడియం వేదికగా 2.6 లక్షల మంది ఉద్యోగులతో భారీ నిరసనకు సిద్ధమయ్యాయి. తమ డిమాండ్లను ప్రభుత్వానికి బలంగా వినిపించేందుకు ఉద్యోగులు సమీకృతమవుతున్నారు. ఇంతకీ ఉద్యోగుల ఆగ్రహానికి కారణమేంటి? ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎందుకు ఇంకా కార్యరూపం దాల్చలేదు? నేటి 'చలో హైదరాబాద్'తో ఉద్యోగులు సర్కార్‌కు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారు?

హైదరాబాద్ బ్యూరో - సింగిడి



### 2.6 లక్షల మంది ఉద్యోగులతో నిరసన

ఉద్యోగులే ప్రభుత్వానికి వెన్నెముక

సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ పునరుద్ధరణ డిమాండ్

హామీ అమలుపై ఉద్యోగుల్లో అసంతృప్తి

#### సీపీఎస్.. ఓపీఎస్ తేడా ఏంటి?

సీపీఎస్‌లో ఉద్యోగి జీతం నుంచి కొంత మొత్తం కంట్రిబ్యూషన్‌గా కట్ చేసి.. పెట్టుబడుల ద్వారా నిర్వహిస్తారు. భవిష్యత్ ప్రయోజనాలు మార్కెట్ రాబడులపై ఆధారపడే అవకాశం ఉంటుంది. ఓపీఎస్‌లో మాత్రం పదవీ విరమణ తర్వాత స్థిరమైన పెన్షన్ భరోసా ఉంటుందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. అందుకే సీపీఎస్‌ను రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

#### హామీకి రెండున్నరేళ్లు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను తీసుకొస్తామని హామీ ఇచ్చిందని ఉద్యోగ సంఘాలు గుర్తు చేస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటినా తుది నిర్ణయం లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు సీపీఎస్ రద్దుతో రాష్ట్ర ఖజానాపై భారీ ఆర్థిక భారం పడే అవకాశం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో ఉద్యోగుల హామీ.. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మధ్య పరిష్కారం ఎలా అన్నది ప్రశ్నగా మారింది.

2



## మేడిగడ్డ 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల

### తేల్చేసిన సీడబ్ల్యూపీఆర్ఎస్ నివేదిక

**పియర్ 19లో అత్యధికంగా 73.3 శాతం నాణ్యత లోపాలు ఉన్నట్లు వెల్లడి**

**కుంగిపోయిన బ్లాక్ పునరుద్ధరణకు మరిన్ని పరీక్షలు చేయాలని సిఫార్సు**

**అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కాంక్రీట్ నాణ్యత బాగుందని నివేదికలో స్పష్టీకరణ**

2

మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ నిర్మాణంలో కాంక్రీట్ నాణ్యత లోపించినట్లు తేలింది. ఈ బ్లాక్‌లోని 16 నుంచి 21వ పియర్ వరకు నాణ్యతా లోపాలున్నట్లు కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించిన కాంక్రీట్ క్వాలిటీ పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. 6 పియర్లలో నాణ్యత లేకపోవడం లేదా ప్రశ్నార్థకంగా ఉన్నట్లు పేర్కొంది. అన్నారంలో ఏ బ్లాక్‌లోనూ, ఏ పియర్‌లోనూ సమస్య లేదని, నాణ్యత బాగుందని స్పష్టం చేసింది. సుందిళ్ల బ్యారేజీలో కూడా కాంక్రీట్ నాణ్యత బాగుందని, ఒక బ్లాక్‌లో ఒక శాతం మాత్రమే సమస్య ఉందని పేర్కొంది.

హైదరాబాద్,ఆగస్ట్22 (సింగిడి)

## మెట్రో రెండో దశలో సరికొత్త హంగులు


ఓచోట 'డబుల్ డెక్', మరోచోట భూగర్భ మార్గం -

మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశలో పలు ప్రత్యేకతలు, సవాళ్లు

హకీంపేట విమానాశ్రయం సమీపంలో భూగర్భ మెట్రో మార్గం

మదీనాగూడ, చందానగర్ మధ్య 1.2 కి.మీ పొడవైన డబుల్ డెక్

2



### గచ్చిబౌలిలో కుప్పకూలిన

## ఏడంతస్తుల భవనం

**ఇద్దరు మృతి..**

**మరొకరికి తీవ్ర గాయాలు**

గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

- హైదరాబాద్,ఆగస్ట్22 (సింగిడి):

### నిషేధిత జాబితా పేరుతో

## వేధింపులు

**ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది**

**ఉప్పల్ బాధితులతో హరీష్ రావు**



2

నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మి గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ం బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు.

- హైదరాబాద్,ఆగస్ట్22 (సింగిడి)



## ఫ్రాన్స్‌లో తొలి హిందూ ఆలయం

ఫ్రాన్స్‌లో మొట్టమొదటి సంప్రదాయ హిందూ దేవాలయ నిర్మాణం పూర్తి

పారిస్‌లోని బుస్సీ-సెయింట్-జార్జెస్‌లో సెప్టెంబర్‌లో ప్రారంభోత్సవం

భారతదేశంలో చెక్కిన రాళ్లతో ఫ్రాన్స్‌లో ఆలయ నిర్మాణం

13 రోజుల పాటు ఘనంగా 'ఫెస్టివల్ ఆఫ్ కల్చర్' వేడుకలు

మహంత్ స్వామి మహారాజ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు

2

### నాలుగేళ్ల లోపు చిన్నారుల మందులపై

## కేంద్రం ఆంక్షలు

క్లోర్‌ఫెనిరమైన్, ఫినైల్‌ఫ్రైన్ ఉన్న ఎఫ్‌డీసీ మందులకు ఇది వర్తింపు

మందుల లేబుల్‌పై హెచ్చరిక తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశం

నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం

ఈ మందుల తయారీ, అమ్మకాలు, పంపిణీపై పరిమితులు

2

### తెలంగాణలో విద్యా, పరిశోధనలకు

## కేంబ్రిడ్జ్ సహకారం

**యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్ చర్చలు**

**హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం**

2



*తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది.*

లండన్, ఆగస్ట్22 (సింగిడి):

### యోగి, అఖిలేశ్, మాయావతికి

## బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు



2

ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్య నేతలకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల ను అందజేశారు. సుమారు 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ఖరీదు సుమారు 10 లక్షలు ఉన్నట్లు భావిస్తున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్ట్22 (సింగిడి)

### ఇందిరమ్మ ఇళ్ల పేరుతో

## ఓట్లు అడగం

అర్హులైన పేదలందరికీ

విడతల వారీగా ఇళ్లు మంజూరు

హైదరాబాద్ తరహాలో

హౌజింగ్ టవర్స్ నిర్మాణం

నిజామాబాద్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



### వెలిగొండ నిర్వాసితులకు

## మూడో విడత పరిహారం

రూ.250 కోట్ల పరిహారం పంపిణీ

ఆగస్టు 31న ప్రాజెక్టు తొలిదశను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన

గత ప్రభుత్వం వల్లే ప్రాజెక్టు పూర్తి చేయడంలో జాప్యం జరిగిందన్న ముఖ్యమంత్రి

ఐదు నదుల అనుసంధానంతో దేశంలో నీటి భద్రత సాధ్యమని వెల్లడి

మార్కాపురంలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు సెప్టెంబర్‌లో శంకుస్థాపన

2



### నేను శంకుస్థాపన చేశా.. నేనే ప్రారంభిస్తున్నా

వెలిగొండపై సీఎం చంద్రబాబు

మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభానికి సిద్ధం

ఆగస్టు 31న ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు సీఎం వెల్లడి

కూటమి ప్రభుత్వం 48 రోజుల్లో నిర్వాసితులకు రూ.768 కోట్ల పరిహారం చెల్లింపు

2




## విశాఖ వేదికగా బ్రిక్స్

### తొట్లకొండను సందర్శించిన బ్రిక్స్ ప్రతినిధులు

**భారత్ అధ్యక్షతన విశాఖలో బ్రిక్స్ యువజన, క్రీడా మంత్రుల సమావేశాలు**

**మొత్తం 11 సభ్య దేశాల ప్రతినిధుల హాజరు**

**సమావేశాలకు ముందు తోట్లకొండ బౌద్ధ క్షేత్ర సందర్శన**

2

భారత్ అధ్యక్షతన జరుగుతున్న 2026 బ్రిక్స్ సదస్సులో భాగంగా సాగర నగరం విశాఖపట్నం కీలక సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోంది. 22,23 తేదీల్లో బ్రిక్స్ యువజన వ్యవహారాల మంత్రుల సమావేశం, క్రీడా మంత్రుల సమావేశం జరుగుతున్నాయి.

విశాఖపట్నం (సింగిడి)

## నాలుగేళ్ల లోపు చిన్నారుల మందులపై కేంద్రం ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్ట్22 (సింగిడి)**

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్ల లోపు చిన్నారులకు క్లోర్‌ఫెనిరమైన్ మలేట్, ఫినైల్‌ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్‌తో కూడిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డీసీ) ఔషధాల వాడకంపై కేంద్రం ఆంక్షలు విధించింది. ఈ ఔషధాల తయారీ, విక్రయాలు, పంపిణీని పరిమితం చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. సాధారణంగా జలుబు, దగ్గు, అలర్జీ వంటి సమస్యల నివారణకు వాడే ఔషధాలలో ఈ కాంబినేషన్‌ను వినియోగిస్తారు. ఇకపై ఈ మందుల లేబుల్స్, ప్యాకేజీలపై "ఈ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్‌ను నాలుగేళ్ల లోపు పిల్లలకు ఇవ్వరాదు" అనే హెచ్చరికను తప్పనిసరిగా ముద్రించాలని ఔషధ తయారీ సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ) చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. గతంలో 2025 ఏప్రిల్ 15న ఈ సమ్మేళనాలు కలిగిన కొన్ని ఎఫ్‌డీసీ మందులపై మాత్రమే ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించగా, తాజా ఉత్తర్వుల ద్వారా ఈ నిబంధనను అన్ని రకాల ఫార్ములేషన్లకు వర్తింపజేసింది. నాలుగేళ్ల లోపు చిన్నారులపై ఈ మందులు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, వీటికి బదులుగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ఔషధాలు అందుబాటులో ఉన్నాయని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్–1940లోని సెక్షన్ 26ఏ కింద కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

### గచ్చిబౌలిలో కుప్పకూలిన
## ఏడంతస్తుల భవనం

నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమంగా ఈ భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్‌లోకి విద్యార్థులు పరుగులు తీశారు.ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్‌ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రమంగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాల నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. అయిన హైడ్రా, సీఎంసీ సిబ్బంది పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హర్ముజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

హర్ముజ్‌ను తమ భూభాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. అయినా సరే ఇరాన్ మాత్రం వెరవడం లేదు. మరోసారి తమను భయపెట్టాలని చూస్తే విధ్వంసకరంగా బదులిస్తామని పేర్కొంది టెహ్రాన్. ఆరు నెలలకు పైగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిస్తోంది ఇరాన్ ఇజ్రాయేల్ అమెరికా యుద్ధం. అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టు వదులుకునేందుకు సిద్ధంగా లేకపోవడం.. అమెరికా మాత్రం ఆ జలసంధిని తమ భూభాగంగా ప్రకటించడం తాజాగా మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోశాయి.

## ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ, ఆగస్ట్22 (సింగిడి)**

దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను కేంద్రం బలోపేతం చేస్తోంది. తాజాగా కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. రూ.7 వేల కోట్లతో దాదాపు 1,800 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్‌ను విస్తరించేందుకు ప్రణాళిక వేస్తోంది. ఇందుకు పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రానికి అనుసంధానించనుంది. గేల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ పైప్‌లైన్ నిర్మాణ బాధ్యతలను చేపట్టనుంది. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల మీదుగా ఈ ప్రాజెక్టును కేంద్రం నిర్మించనుంది. తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ (556 కిమీ), ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ (611 కిమీ), మహారాష్ట్రలోని షిక్రాపూర్ నుంచి గోవా, కర్ణాటకలోని హుబ్లీ (633 కిమీ) వరకు ఎల్‌పీజీ పైప్‌లైన్‌లను విస్తరించనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే భారతదేశంలోని ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు చేరుతుంది.

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

**నిజామాబాద్,ఆగస్ట్22 (సింగిడి):**

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణం చేపడతామని అన్నారు. పైలట్ ప్రాజెక్ట గా నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 230 రూపాయలకే సిమెంట్ బస్తా ఇవ్వడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు మంతంరి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు మంజూరు అంజేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మరియు గృహనిర్మాణ అంశాల మీద అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో గంగస్థాన్ ఫేజ్ 2 భవనానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మరియు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు భూమి పూజ చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలో సంవత్సరానికి 2 లక్షల చొప్పున ఇండ్లు కట్టి ఉంటే పదేండ్లలో 20లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి. కేవలం 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది. 30వేల ఇండ్లను మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసిందన్నారు.

# మేడిగడ్డ 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల



నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతిలో 2 పరీక్షల నిర్వహణ : కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణలో భాగంగా ఇప్పటికే పలు పరీక్షలు జరుగుతున్నాయి. బ్యారేజీల కాంక్రీట్ స్ట్రక్చర్ నాణ్యత ఎలా ఉంది? డిజైన్ ప్రకారం వరద ప్రవాహం వెళ్తుందా? లేక ఇంకేమైనా సమస్యలున్నాయా? వీటికి కాంక్రీట్ నాణ్యతకు ఉన్న సంబంధంపై అధ్యయనం జరిగింది. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతిలో రెండు పరీక్షలు నిర్వహించింది. అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ టెస్ట్, రీబౌండ్ హ్యామర్ టెస్ట్‌ల ఆధారంగా బ్యారేజీల కాంక్రీట్ నాణ్యతపై చేసిన అధ్యయన నివేదికను సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త ఎంఎస్ హనుమంతప్ప కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్‌కు పంపారు. మేడిగడ్డ బ్యారేజీ 8 బ్లాక్‌లలో 68 స్పిల్‌వే గేట్లు, 17 అండర్ స్లూయిస్ గేట్లు కలిపి 85 రేడియల్ గేట్లున్నాయి. వీటికి సంబంధించిన అన్ని పియర్స్‌పై అధ్యయనం జరిగింది.

ఆరో బ్లాక్ కాంక్రీట్ నాణ్యతపై సందేహం : బ్యారేజీలో 84,800 యూపీవీ, 50,400 ఆర్‌హెచ్‌టీ నమూనాలు సేకరించి పరీక్షించారు. 8 బ్లాక్‌లకుగాను ఒకటి నుంచి ఆరు, ఎనిమిదో బ్లాక్‌లో ఎలాంటి నాణ్యతా సమస్యలు లేవని పేర్కొంది. అన్నారం, సుందిళ్లలో కొన్ని ఎక్సలెంట్, గుడ్ అని పేర్కొనగా మేడిగడ్డలో మాత్రం గుడ్, సంతృప్తికరం అనే నిర్ధారణలు ఎక్కువగా ఉన్నాయి. ఆరో బ్లాక్‌లోని 33,34వ పియర్‌లో తక్కువ భాగం కాంక్రీట్ నాణ్యతపై సందేహం వ్యక్తం చేసినా 95 శాతం ఫలితాలు బాగున్నాయి కాబట్టి మొత్తమ్మీద కాంక్రీట్ నాణ్యత సంతృప్తికరమేనని పేర్కొంది. అయితే 2023లో కుంగిన ఏడో బ్లాక్‌లో మాత్రం రెండు పరీక్షల్లోనూ నాణ్యతకు సంబంధించి లోపాలు వెలుగు చూశాయి.

నాణ్యతలో పూర్తిగా సందేహాలున్నట్లు పేర్కొంది. ఈ బ్లాక్‌లో మొత్తం 11 పియర్స్ ఉండగా12 నుంచి 15 వరకు, తర్వాత 22వ పియర్ బాగున్నాయి. 22వ పియర్‌లో కూడా 3.9 శాతం ఫలితాలు సందేహం, 1.9 శాతం పూర్ అని నివేదికలో పేర్కొన్నా మిగిలిన ఆరు పియర్లలో చాలా ఎక్కువగా ఉండటంతో ఇవి సమస్యగా పేర్కొంది. అత్యధికంగా నాణ్యత సందేహం, పూర్ అని పేర్కొన్న వాటిలో 19, 18, 20, 17, 21, 16వ పియర్‌లకు సంబంధించి వరుసగా 73.3శాతం, 65.5, 61.1, 50.5, 49.9, 41.3 శాతాలుగా ఉన్నాయి. వీటి పునరుద్ధరణకు సమగ్ర పరిశీలన, అనుబంధ పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ఎస్ సిఫార్సు చేసింది.

అన్నారంలో ఎలాంటి సమస్యా లేదు : అన్నారం బ్యారేజీలో నూటికి నూరు శాతం ఎలాంటి నాణ్యతా సమస్యలు లేవని నివేదిక వెల్లడించింది. 50 శాతానికి ఫలితాలు ఎక్సలెంట్‌గా తెలిపింది. మిగిలినవి గుడ్ అని పేర్కొంది. ఈ బ్యారేజీలో ఉన్న 72 పియర్స్‌కు అధ్యయనం జరిగింది. 60,973 UPV నమూనాలు, 39,600 రీబౌండ్ హ్యామర్ టెస్ట్ నమూనాలు సేకరించి పరీక్షించారు. ఇందులో 49.7శాతం నుంచి 54.5 శాతం కాంక్రీట్ ఎక్సలెంట్‌గా.. 45.5 శాతం నుంచి 50.3 శాతం వరకు గుడ్‌గా నివేదిక పేర్కొంది. అన్నారంలోని ఆరు బ్లాక్‌ల్లోనూ నాణ్యతకు సంబంధించి ఎలాంటి సమస్య లేనట్లుగా తెలిపింది. సుందిళ్ల బ్యారేజీలోని ఏడు బ్లాక్‌ల్లోని అన్ని పియర్స్‌కు పరీక్షలు నిర్వహించారు. 69,356 UPV, 41,103 RHT నమూనాలు సేకరించారు. ఇందులో నాలుగో బ్లాక్‌లోని ఐదు పియర్స్‌లో మాత్రమే స్వల్ప సమస్యలున్నాయి. బ్లాక్‌వారీగా చూస్తే నాలుగో బ్లాక్ కన్సాలిడేటెడ్ నివేదిక ప్రకారం 1.1 శాతం సమస్య ఉంది. ఇందులో కూడా 42వ పియర్ దిగువ భాగంలో కుడివైపు కొద్దిగా సమస్య ఉందని UPV ఫలితాలన్నింటిలో కాంక్రీట్ నాణ్యత చాలా బాగున్నట్లు రాగా రీబౌండ్ హ్యామర్ టెస్ట్‌లలో ఓ బ్లాక్‌లో కొన్ని నమూనాల్లో తేడా వచ్చినా బ్యారేజీ మొత్తమ్మీద చూసినపుడు కాంక్రీట్ నాణ్యత స్థిరంగా ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

# సర్కార్‌పై సర్కారోళ్ల సమరం

### పెన్షన్ భద్రతే ప్రధాన డిమాండ్

ఉద్యోగుల వాదన ప్రకారం.. ప్రతి నెలా జీతం నుంచి కంట్రిబ్యూషన్ చెల్లించినా, పదవీ విరమణ సమయంలో ఎంత ప్రయోజనం వస్తుందనే విషయంలో స్పష్టత ఉండదు. మార్కెట్ పరిస్థితులు, పెట్టుబడుల పనితీరుపై ఆధారపడాల్సి రావడం భవిష్యత్ ఆర్థిక భద్రతపై ఆందోళన కలిగిస్తోందని చెబుతున్నారు. కుటుంబ భద్రత కోసం ఓపీఎస్ అవసరమని పట్టుబడుతున్నారు.

### ఉద్యమం నుంచి చలో హైదరాబాద్

సీపీఎస్ ఉద్యోగులు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా జనజాగరణ యాత్రలు, ప్రచార కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహించారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో ఇప్పుడు ఆందోళనను మరింత ఉధృతం చేస్తున్నారు. నేడు ఆగస్టు 23న ఎల్బీ స్టేడియం వేదికగా 2.6 లక్షల మంది ఉద్యోగులతో భారీ నిరసనకు TSCPSEU పిలుపునిచ్చింది. సీపీఎస్ రద్దుతో పాటు డీఏ బకాయిల విడుదల, ఇతర సేవా సమస్యల పరిష్కారాన్ని కూడా కోరుతోంది.

### ఉద్యోగుల గళం..

ఉద్యోగులు ప్రభుత్వ పాలనలో కీలక భాగస్వాములు. అలాంటి ఉద్యోగులే తమ సమస్యల కోసం ఇవాళ రోడ్డెక్కడం ప్రభుత్వానికి రాజకీయంగానూ, పరిపాలనాపరంగానూ సవాలుగా మారుతోంది. ఎల్బీ స్టేడియంలో 2.6 లక్షల మంది ఉద్యోగుల సమీకరణ ఎంతటి రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తుంది? తమ డిమాండ్లపై ఏం చెబుతారు? ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన కోరుకుంటారు? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

### మాట నిలబెట్టుకుంటారా?

ఉద్యోగులు కోరుకుంటున్నది స్పష్టమే.. సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణ, డీఏ బకాయిల విడుదల, ఎన్నికల హామీల అమలు. ప్రభుత్వం మాత్రం ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతోంది. మరి 2.6 లక్షల మంది ఉద్యోగుల సమరానికి సర్కార్ ఎలాంటి సమాధానం ఇస్తుంది? హామీని అమలు చేసే దిశగా అడుగు వేస్తుందా? లేక ప్రత్యామ్నాయ పరిష్కారంతో ముందుకు వస్తుందా? ఎల్బీ స్టేడియం నుంచి ఉద్యోగులు వినిపించే గళం.. సర్కార్‌కు కీలక సంకేతంగా మారనుంది.

## తెలంగాణలో విద్యా, పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం



తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## విశాఖ వేదికగా బ్రిక్స్

బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, ఇథియోపియా, భారత్, ఇండోనేషియా, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, యూఏఈ సహా 11 సభ్య దేశాల మంత్రులు, ఉన్నత స్థాయి ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ రెండు సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు. సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు, ఇవాళ ఉదయం బ్రిక్స్ దేశాల ప్రతినిధులు నగరంలోని ప్రఖ్యాత బౌద్ధ వారసత్వ ప్రదేశమైన తోట్లకొండను సందర్శించారు. బంగాళాఖాతానికి అభిముఖంగా ఉన్న ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న గొప్ప సాంస్కృతిక, చారిత్రక వారసత్వాన్ని వారికి పరిచయం చేసింది. ఈ సందర్భంగా ప్రతినిధులు అక్కడ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. 'స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే నినాదంతో ఈ ఏడాది భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ జరిగిన యువజన మంత్రుల సమావేశంలో యువత అభివృద్ధి, సాధికారతపై ప్రధానంగా దృష్టి సారించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, శ్రేయస్సు, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. ఈ భేటీలో బ్రిక్స్ యూత్ మినిస్టీరియల్ జాయింట్ డిక్లరేషన్‌తో పాటు, బ్రిక్స్ యూత్ కోఆపరేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆమోదించనున్నారు. రేపు జరగనున్న క్రీడా మంత్రుల సమావేశంలో క్రీడల్లో పరస్పర సహకారాన్ని పునరుద్ఘాటించనున్నారు. ముఖ్యంగా సంప్రదాయ, దేశీయ క్రీడలు, క్రీడా సాంకేతికత, క్రీడా పరికరాల తయారీ, ఆవిష్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశం చివరిలో బ్రిక్స్ క్రీడా ఉమ్మడి ప్రకటనను ఆమోదించే అవకాశం ఉంది. ఈ రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం కానున్నారు. అలాగే, ద్వైపాక్షిక చర్చలు, బీచ్ రోడ్‌లో బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్, ఆంధ్రప్రదేశ్ సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. కేంద్ర సహాయ మంత్రి రక్షా ఖడ్సే, కార్యదర్శులు సునీల్ పలివాల్, హరి రంజన్ రావు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

## మెట్రో రెండో దశలో సరికొత్త హంగులు

**హైదరాబాద్,ఆగస్ట్22 (సింగిడి)**

మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ ప్రత్యేకతలు, సవాళ్లతో కూడుకున్నది. ఈ మార్గం సంక్లిష్టమైన రైల్వే క్రాసింగ్‌లు, ఫ్లైఓవర్లు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు, విమానాశ్రయ ప్రాంగణాల గుండా వెళ్లాల్సి ఉంటుంది. జేబీఎస్ నుంచి శామీర్‌పేట కారిడార్‌లో హకీంపేట విమానాశ్రయం రన్‌వే కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు హెచ్ఎండీఏ ప్రణాళిక చేసిన హైవే టన్నెల్ వెంబడి 1.65 కి.మీ మేర భూగర్భ మెట్రో మార్గాన్ని ప్రతిపాదించారు. అదేవిధంగా నాగోల్ టూ శంషాబాద్ మార్గంలో విమానాశ్రయం సమీపంలో 1.6 కి.మీ భూగర్భ మెట్రో విభాగాన్ని ప్రతిపాదించారు. మదీనాగూడ, చందానగర్ మధ్య 1.2 కి.మీ పొడవైన డబుల్ డెక్‌లో ఫ్లైఓవర్, రెండో ఎలివేటెడ్ మెట్రో వెళ్లేలా డిజైన్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయానికి సంబంధించి కార్గో విమానాశ్రయ స్టేషన్లతో పాటు విమానాశ్రయ ప్రాంగణంలోనే మెట్రో డిపో ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయి. దీనికి ఆమోదం తెలపాలని మెట్రో అధికారులు పౌర విమానయాన శాఖను కోరారు. బేగంపేట విమానాశ్రయ రన్‌వే చుట్టూ ఉన్న 'ఫన్నెల్ జోన్'లో ఎత్తుకు సంబంధించిన పరిమితులు ఉన్నాయి. అందువల్ల శామీర్‌పేట, మేడ్చల్ మెట్రో కారిడార్లను తక్కువ ఎత్తులో నిర్మించేలా ప్రణాళిక చేశారు. ఈ మార్గాలకు అనుమతి కావాలని కోరారు.

రైల్వే క్రాసింగ్‌లు : మెట్రో మార్గం ఫలక్‌నుమా, ఆరాంఘర్, శంషాబాద్, గుండ్లపోచంపల్లి, లోతుకుంట, అల్వాల్ వద్ద రైల్వే ట్రాక్‌లను దాటాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి దక్షిణ మధ్య రైల్వే నుంచి ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం లభించింది. అయితే సుచిత్ర ప్రాంతానికి సంబంధించిన అనుమతి ఇంకా పెండింగ్‌లో ఉంది.

జాతీయ రహదారి మార్గాలు : NH-65 (మదీనాగూడ నుంచి పటాన్‌చెరు వరకు, చింతలకుంట నుంచి హయత్ నగర్ వరకు) NH-44 (ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు, బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు)

## నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

కష్టాల్లో ఉన్నపుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమిషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ఎ భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## ఫ్రాన్స్‌లో తొలి హిందూ ఆలయం

**న్యూఢిల్లీ, ఆగస్ట్22 (సింగిడి)**

ఫ్రాన్స్‌లో హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ మొట్టమొదటి భారీ హిందూ దేవాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. పారిస్‌లోని బుస్సీ–సెయింట్–జార్జెస్ ప్రాంతంలో బీఏపీఎస్ (బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ) నిర్మించిన ఈ స్వామినారాయణ్ హిందూ మందిరాన్ని సెప్టెంబర్ లో అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 2 నుంచి 14వ తేదీ వరకు 13 రోజుల పాటు 'ఫెస్టివల్ ఆఫ్ కల్చర్' పేరిట ప్రత్యేక సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలను బీఏపీఎస్ ఆధ్యాత్మిక గురువు మహంత్ స్వామి మహారాజ్ తన ఆశీస్సులతో పర్యవేక్షించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ ఆలయ ప్రారంభోత్సవం, సాంస్కృతిక ఉత్సవాల గురించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సత్సంగ సభల్లో మార్చి, ఏప్రిల్ నెలల్లోనే బీఏపీఎస్ అధికారికంగా ప్రకటించింది. యూకే, యూరప్ దేశాల బీఏపీఎస్ హెడ్ యోగవివేక్‌దాస్ స్వామి ప్రత్యేక వీడియో సందేశం ద్వారా ఈ ఆలయ చారిత్రక ప్రాధాన్యతను, ఉత్సవాల వివరాలను తెలియజేశారు. ఈ ఆలయ నిర్మాణంలో ఒక విశేషం ఉంది. ఆలయానికి అవసరమైన రాళ్లను భారత్ నుంచి ఫ్రాన్స్‌కు తరలించడం జరిగింది. ఈ రాళ్లను మన దగ్గర శిల్పులతో చెక్కించి, వాటిని అక్కడ ఆలయ నిర్మాణంలో ఉపయోగించడం జరిగింది. "ఈ ఆలయం భారతదేశంలో తయారై, ఫ్రాన్స్‌లో నిర్మించబడింది. ఇది మాకు ఎంతో గర్వకారణం" అని ఫ్రాన్స్‌లోని ప్రవాస భారతీయురాలు భావి పరేఖ్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన తర్వాత ఇప్పుడు ఈ ఆలయ ప్రారంభోత్సవం తమకు మరో ముఖ్యమైన సందర్భమని ఆమె తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం ఈ ఆలయాన్ని సందర్శించాలని బీఏపీఎస్‌తో అనుబంధం ఉన్న మరో ప్రవాస భారతీయుడు ఆహ్వానించారు. సెప్టెంబర్‌లో జరిగే 13 రోజుల కార్యక్రమాలకు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు. ఆలయ ప్రారంభోత్సవానికి ఇప్పటికే శిఖరాలు, మధ్య గోపురంపై 'కలశ', 'ధ్వజ దండ పూజలు' వంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శాంతి, సామరస్యం, శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మహంత్ స్వామి మహారాజ్, సీనియర్ స్వాములు, భక్తులు 'పారిస్ మందిర్ మహోత్సవని జై!' అంటూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ ఆలయ ప్రారంభంతో ఫ్రాన్స్‌లోని హిందూ సమాజ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం కానుండగా, ఇది సందర్శకులకు గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుభూతిని అందిస్తుందని భావిస్తున్నారు.

### యోగి, అఖిలేశ్, మాయావతికి
## బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు

యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ చీఫ్ మాయావతికి కూడా ఆ జాకెట్లను అందజేశారు. భద్రతలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. వీరితో పాటు ఆ జాబితాలో 11 మంది మంత్రులు ఉన్నారు. సంజయ్ నిషాద్, నంద్ గోపాల్ గుప్తా, ఓం ప్రకాశ్ రాజ్‌భర్, బీజేపీ నేత అపర్ణయాదవ్ ఉన్నారు. తొలి దశలో 8 మందికి , రెండో దశలో 44 మందికి జాకెట్లను అందజేశారు. బీజేపీ నేతలు స్వతంత్ర దేవ్ సింగ్, జైవీర్ సింగ్, మహేంద్ర సింగ్‌కు కూడా జాకెట్లు ఇచ్చారు. యూపీలోని సుమారు 98 మంది ఇతర ముఖ్య నేతలకు ప్రత్యేకమైన భద్రతను కల్పించనున్నారు.

# వెలిగొండ నిర్వాసితులకు మూడో విడత పరిహారం

**మార్కాపురం (సింగిడి)**

దశాబ్దాల నాటి వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు నాయుడు మూడో విడత పునరావాస, పునర్నిర్మాణ (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ కింద రూ.250 కోట్ల చెక్కును నిర్వాసిత కుటుంబాలకు అందించారు. ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన చారిత్రక ప్రకటన చేశారు. దీంతో ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల 30 ఏళ్ల కల సాకారం కానుంది. ఇప్పటికే రెండు విడతల్లో పరిహారం అందించిన ప్రభుత్వం, తాజాగా మూడో విడతలో 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు పంపిణీ చేసింది. దీంతో ఇప్పటి వరకు మొత్తం 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల మేర పరిహారం అందినట్లయింది. ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ పనులు 85 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి నిర్వాసితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. అసాధ్యమనుకున్న ప్రాజెక్టును సుసాధ్యం చేసి చూపిస్తున్నామన్నారు. "1996లో నేను శిలాఫలకం వేసిన ఈ ప్రాజెక్టును 2026లో ప్రారంభించుకోవడం నా అదృష్టం. గత రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేసి పనులను వేగవంతం చేశాం. ఎన్టీఆర్ ప్రారంభించిన అనేక ప్రాజెక్టులను పూర్తి చేసే అవకాశం నాకు దక్కింది" అని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో 50 శాతం లోటు వర్షపాతం ఉందని, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాని క్లిష్ట పరిస్థితుల్లోనూ వెలిగొండకు నీరివ్వాలనే సంకల్పంతో పని చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. "2019లో మేం అధికారంలోకి వచ్చి ఉంటే 2021 నాటికే ఈ ప్రాజెక్టు పూర్తయ్యేది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, డ్రామాల వల్లే ఇంత జాప్యం జరిగింది" అని ఆయన విమర్శించారు. పోలవరం పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీరందించి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేయడం ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతాలకు నీరివ్వవచ్చని సీఎం తెలిపారు. దేశంలో నీటి భద్రత సాధించేందుకు గంగా–గోదావరి–కావేరి నదుల అనుసంధానం చేయాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించినట్లు వెల్లడించారు.

# నేను శంకుస్థాపన చేశా.. నేనే ప్రారంభిస్తున్నా

**మార్కాపురం (సింగిడి)**

మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఆగస్టు 31వ తేదీన ప్రారంభించి నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మూడో విడత పరిహారంగా రూ.250 కోట్ల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 48 రోజుల్లోనే వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. మూడు విడతల్లో మొత్తం 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. తొలి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లు అందించగా, శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు సీఎం చేతుల మీదుగా అందజేశారు. నిర్వాసితులకు ఇంకా రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తయితే 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందుబాటులోకి వస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "1996లో నేనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేశాను. ఇప్పుడు 2026లో నా చేతుల మీదుగానే ప్రారంభించడం నా అదృష్టం. గత రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేసి మొదటి దశ పనులు పూర్తి చేశాం" అని తెలిపారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్నా, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీరు రాకపోయినా, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. "వాస్తవానికి ఈ ప్రాజెక్టు 2021లోనే పూర్తి కావాల్సింది. కానీ గత పాలకుల డ్రామాల వల్ల ఆలస్యమైంది. వారు రాష్ట్రాన్ని ఆర్థికంగా చిదిమేశారు. అయినా 'సూపర్ సిక్స్' వంటి పథకాలను అమలు చేస్తూనే, ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం" అని విమర్శించారు. గంగా–గోదావరి–కావేరి నదుల అనుసంధానం ద్వారా దేశంలో నీటి భద్రత సాధించవచ్చని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించినట్లు గుర్తుచేశారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 23-8-2026



# ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం..

- అమీన్పూర్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.8.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**పటాన్చెరు, ఆగస్టు 22 (సింగిడి):** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, కాలనీల్లో నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తాము, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. శనివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని రాజేంద్ర రెడ్డి కాలనీ, సాయి అంబిక కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, నరేంద్ర నగర్ కాలనీ, సాయిరామ్ ఎంక్లేవ్, శంకర్ గ్రీన్ హోమ్స్, బృందావన్ టీచర్స్ కాలనీ, నవ్య నందనవనం కాలనీ, నర్రేగూడెం రాజీవ్ గృహకల్ప కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. మొత్తం రూ. 8.19 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే నేరుగా సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సీసీ రోడ్లు, యూజీడీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యం..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అమీన్పూర్ పరిధిలో దశాబ్దాలుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా



పరిష్కరించామని తెలిపారు. ఇప్పటికే అనేక ప్రాంతాలకు తాగునీటి సరఫరా అందిస్తున్నామని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు సైతం తాగునీటిని అందించేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

**ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు**

కాలనీల్లోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కుల అభివృద్ధి, పచ్చదనం పెంపుపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన మేరకు అదనపు సిబ్బందిని నియమించి, నిరంతర పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వసతులు**

అమీన్పూర్‌లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీల కారణంగా విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

**అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరం**

ప్రాంత అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలు పర్యవేక్షిస్తూ, వాటి నాణ్యతపై సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేస్తూ, అవసరమైన చోట నిధులు సమకూర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అమీన్పూర్‌లో అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రతి కాలనీలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, డిఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గోపాల్, మల్లేష్, కృష్ణ, రాములు, బిజిలి రాజు, జగదీష్, బాలరాజు, చంద్రశేఖర్, యూసుఫ్, మల్లేష్, బాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం : కుప్పకూలిన ఏడంతస్తుల అక్రమ భవనం

**ఇద్దరు మృతి**

**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 22 (సింగిడి):** మాదాపూర్ సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో శనివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం 50 గజాల స్థలంలో నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా పక్కకు వాలి సమీపంలోని వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ పాక్షికంగా దెబ్బతింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. అక్రమ నిర్మాణం**

ఈ భవనాన్ని ఖాజా అనే వ్యక్తి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలోనే ఈ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్



అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ, యజమాని వాటిని బేఖాతరు చేస్తూ భవన నిర్మాణాన్ని కొనసాగించారు. క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు చెల్లించి ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టినట్లు స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో ఇలాంటి భవనాలు పుట్టుకొస్తున్నాయని అధికారులు సైతం గుర్తించారు. ఈ అక్రమ నిర్మాణంపై గతంలోనూ పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన కరువైంది. కాగా, సరిగ్గా రెండేళ్ల క్రితం కూడా ఇదే అంజయ్య నగర్‌లో ఓ ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగిన సంఘటన గమనార్హం.

**సహాయక చర్యలు ముమ్మరం: రీజనల్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ రావు**


ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే హైడ్రా, డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఈ దుర్ఘటనపై రీజనల్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ రావు మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. విక్టిమ్ లొకేషన్ సిస్టమ్ ద్వారా శిథిలాల కింద రెండు మృతదేహాలు ఉన్నట్లు గుర్తించి, వాటిని వెలికితీసి పోలీసులకు అప్పగించామని తెలిపారు. లభ్యమైన రెండు మృతదేహాల్లో ఒకరి వద్ద కేబుల్స్ లభించడంతో అతన్ని ఎలక్ట్రిషియన్‌గా భావిస్తున్నామని, మరో వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు. ఉదయం పని నిమిత్తం భవనంలోకి ఇద్దరు వ్యక్తులు వచ్చినట్లు స్థానికులు తెలిపారని, శిథిలాల కింద ఇంకా ఎవరైనా చిక్కుకున్నారేమోనన్న కోణంలో తనిఖీలు, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఛైర్పర్సన్ అనన్య



**వికారాబాద్, ఆగస్టు 22 (సింగిడి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయా వార్డుల్లో శనివారం మున్సిపల్ చైపర్సన్ గడ్డం అనన్య సీ సీ రోడ్ల పనులను స్థానిక కౌన్సిలర్లతో కలసి లాంచానంగా ప్రారంభిం చారు. 30వ వార్డు గరీబ్ నగర్‌లో కౌన్సిలర్ కాకి విజయలక్ష్మి నాగరాజు ఆధ్వర్యంలో రూ. 1.30 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మెరుగైన అంతర్గత దారి సౌకర్యం కల్పించేందుకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గరీబ్ నగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా ముందుకు సాగుతోందని, అదే స్ఫూర్తితో వికారాబాద్ పట్టణంలో కూడా ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కౌన్సిలర్లు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఉషోదయ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీలో రూ. 42 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉషోదయ కాలనీకి మంజీరా నీటి సరఫరాను మంజూరు చేయించి, కాలనీవాసులకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు. కాలనీవాసులు తమ ప్రాంతంలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఉషోదయ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు శాలువాతో కూన శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గారు, స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, ఉషోదయ కాలనీ వాసులు నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, గురు ప్రసాద్, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, రమేష్, వీరన్న గౌడ, కోటేశ్వరరావు, యాదగిరి, ధూళిపాల శ్రీనివాసరావు, సోమశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# అన్ని వయసుల వారికీ 'ఫిజికల్ లిటరసీ' లక్ష్యం

- వైస్ ఛాన్స్‌లర్ డా. కిషోర్ గోపీనాథన్
- యువతతో పాటు చిన్నారులు, వృద్ధులు శారీరక చైతన్యాన్ని పెంపొందించుకోవాలి
- రాష్ట్రంలో 100 శాతం ఫిజికల్ లిటరసీ సాధనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ధ్యేయం

**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 22 (సింగిడి):** తెలంగాణలో అన్ని వయసుల ప్రజలకు 100 శాతం ఫిజికల్ లిటరసీ అందించడమే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమని ఆ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఫిజికల్ లిటరసీ కార్యక్రమం అమలుపై ఆ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ సహకారంతో శనివారం రాష్ట్ర స్థాయి వర్చువల్ ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్




ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ మాట్లాడుతూ ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువత క్రీడల్లో పాల్గొనేందుకు మాత్రమే పరిమితం కాదని స్పష్టం చేశారు. చిన్నారులు, యువత, వృద్ధులు సహా అన్ని వయసుల వారు శారీరక చైతన్యాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకునేలా చేయడమే యూనివర్సిటీ ఉద్దేశమన్నారు. ఆధునిక క్రీడలతో పాటు గ్రామస్థాయిలో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించి, ప్రజల్లో శారీరక చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఫిజికల్ లిటరసీని అంతర్జాతీయ స్థాయిలో విస్తృతం చేసేందుకు ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో జిల్లా యువజన, క్రీడల అధికారుల సమన్వయంతో అన్ని వయసుల ప్రజలకు ఫిజికల్ లిటరసీని చేరువ చేసేలా కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని వీసీ ఆదేశించారు. జిల్లా స్థాయి ఫిజికల్ లిటరసీ కోఆర్డినేటర్లు కీలక పాత్ర పోషిస్తూ జిల్లా కలెక్టర్, సామాజిక ప్రభావశీలులు, వివిధ ప్రచార కార్యక్రమాలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అవసరమైన డేటాబేస్‌ను రూపొందించుకుని వనరుల వ్యక్తులుగా వ్యవహరించాలని సూచించారు. ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ గవర్నెన్స్, హెచ్ఆర్ ప్రతినిధి అమిత్ మాలిక్ మాట్లాడుతూ ఇప్పటివరకు 50 దేశాల్లో ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిజికల్ లిటరసీ అనేది శరీరం, మనస్సు, హృదయం సమన్వయంతో కూడిన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి ఫిజికల్ లిటరసీ ప్రయాణానికి ఈ మూడు అంశాలే పునాదులని వివరించారు. అన్ని వయసుల వారు ప్రతిరోజూ చురుకుగా ఉండి తమ శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇదొక చక్కని జీవన విధానమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎస్. స్వర్ణలత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి. శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు




**అల్వాల్, ఆగస్టు 22(సింగిడి):** మెగాస్టార్ చిరంజీవి 71 వ జన్మదిన వేడుకలు మెగాస్టార్ చిరంజీవి అభిమానులు జనసేన నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఓల్డ్ అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు. సిబ్బందికి పంపిణీ పండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అల్వాల్ సర్కిల్ ఇంచార్జ్ శ్రీనివాస్, ఫణిందర్ రెడ్డి, శ్యాం ప్రసాద్, శ్యామ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వంశీ, ప్రభాకర్, జి ఎం వేణు, రాజ్, కిరణ్, వేణు , పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# జై భవాని టిఫిన్ సెంటర్‌లో పురుగులు పడిన అన్నం

**పరిశుభ్రతను పట్టించుకోని అధికారులు**

**వికారాబాద్, ఆగస్టు 22 (సింగిడి):** ఉరుకులు పరుగుల జీవితంలో బయట ఆహారం భుజించటం అనివార్యమైన తరుణంలో హోటళ్ళను నమ్ముకుని ఆకలి తీర్చుకునే నేపథ్యంలో కలుషితం ఆహారం తినాల్సి రావడం ఆందోళన కలిగించే విషయం. హోటళ్ళ నిర్వహణ పై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడంతో నిర్వహకులు



ఇష్టారాజ్యాంగా వండి వారుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలోని జై భవాని టిఫిన్ సెంటర్ హోటల్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వినియోగదారులకు పురుగులు పడిన అన్నం వడ్డిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హోటల్‌లో ఆహార పదార్థాల నాణ్యతపై నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాల్సి ఉన్నప్పటికీ, అన్నంలో పురుగులు కనిపించడం పట్ల వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఆహారం తీసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. జై భవాని టిఫిన్ సెంటర్‌లో కూడా సంబంధిత అధికారులు తనిఖీ చేసి, ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే హోటళ్ళ లో పరిశుభ్రత పాటించడం లేదని వడ్డించే వారు, శుభ్రం చేసేవాళ్ళు ఒక్కరే ఉంటున్నారని దీంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్న సందర్భాలు కోకొల్లలని ఈ విషయంలో నిర్వహకులు సమాలోచన చేయాలని కోరుతున్నారు.

# మొబిలిటీ వ్యాలీ పనులు వేగవంతం చేయాలి

- రైతుల సమస్యలను పరిష్కరించాలి
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు రైతుల విజ్ఞప్తి

**వికారాబాద్, ఆగస్టు 22(సింగిడి):** జిల్లా పరిధిలోని మోమిన్‌పేట మండలం ఎన్కతల గ్రామ రెవెన్యూలో కొనసాగుతున్న మొబిలిటీ వ్యాలీ ప్రాంతాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, నాయకులు లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మొబిలిటీ వ్యాలీ పనుల పురోగతిని వారు పరిశీలించారు. పనులు ప్రారంభమై చాలాకాలం గడుస్తున్నప్పటికీ నేటికి ఎందుకు పూర్తికావడం లేదని సంబంధిత పరిస్థితులపై ఆరా తీశారు. మొబిలిటీ వ్యాలీ కోసం భూములు కోల్పోయిన రైతులు ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. భూములు కోల్పోయినప్పటికీ తమకు రావాల్సిన పరిహారం డబ్బులు ఇంకా పూర్తిగా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన డబ్బులను వెంటనే





చెల్లించేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను విన్న సబితా ఇంద్రారెడ్డి, మెతుకు ఆనంద్ పరిహారం అందక ఇబ్బందులు పడుతున్న రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. మొబిలిటీ వ్యాలీ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగేందర్ గౌడ్, శుభప్రధపటేల్, జిల్లా పరిషత్మాజీ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు నరసింహ రెడ్డి, ఎన్కతల గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు డబ్బాని వెంకట్, నవాబుపేట మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, నాయకులు మహేశ్వర్ రెడ్డి, శాంత కుమార్, పురుషోత్తం, అఫ్రోజ్, రాజు, స్థానిక నాయకులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులపై 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలి

**కూకట్‌పల్లి, ఆగస్టు 22 (సింగిడి):** సీపీఎం కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బాలానగర్ మండల ఏఎస్ఓ కార్యాలయంలో అధికారులకు రేషన్ కార్డులపై 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, నాయకులు వీరాచారి, కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విపరీతంగా పెరుగుతున్న ధరల కారణంగా పేద ప్రజలు వాటిని కొనుగోలు చేయలేని, కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే కాకుండా, వాటితో పాటు వంట నూనె, పప్పులు, జొన్నలు, గోధుమలు తదితర 14 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలానగర్ మండల ఏఎస్ఓ కళ్యాణ్ కు వినతిపత్రం అందించి, ఈ ప్రజా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. సీపీఎం నాయకులు సమర్పించిన విజ్ఞప్తిపై ఏఎస్ఓ కళ్యాణ్ స్పందిస్తూ, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



# ఎడిటోరియల్

Editorial

## రూపాయి బియ్యంతో దళారుల దందా

ఉచిత రూపాయికే కిలో బియ్యం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పక్కదారి పడుతోంది. బియ్యం స్మార్ట్ కార్డులు అందచేసినా, చాలావరకు బియ్యం అక్రమంగా మార్కెట్‌కు తరలిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టన్నుల కొద్ది బియ్యం పోర్టులు దాటిపోయాయి. తెలంగాణలో కూడా అదే విధంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ తరలించి నయాదందా తెరతీసారు. ఎన్టీఆర్ హాయంలో పేదలకు బియ్యం అందించాలని కిలో రెండు రూపాయలకే పథకం తెచ్చారు. అది పలు రూపాంతరాలు చెంది. ఉమ్మడి ఎపిలో కిరణ్ కుమార్ రెడ్డి సిఎంగా ఉండగా కిలో రూపాయికే అందిస్తున్నారు. దీని ధరలు పెంచడానికి ప్రభుత్వాలు జంకుతున్నాయి. ఎక్కడ ఓటు బ్యాంక్ పోతుందో అన్న భయంలో పాలకులు ఉన్నారు. పేదవాడి కడుపు నింపాలనే సంకల్పంతో ప్రభుత్వాలు రూపాయి ఖర్చుకు వెనుకాడకుండా ఉచితంగా బియ్యం ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ లబ్ది అక్రమార్కుల పాలిట 'కాసుల పంట'గా మారుతోంది. రూపాయి లేకపోయినా పేదవాడు ఆకలితో అలమటించకూడదని ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుంటే, ఆ పథకం ఆశయం కాస్తా దారి మళ్లుతోంది. ఉచిత బియ్యం అర్హులైన పేదల కడుపు నింపాల్సింది పోయి, బ్లాక్ మార్కెట్ వ్యాపారుల జేబులు నింపుతుండటం తీవ్ర విచారకరం. తినడానికి ఇచ్చే బియ్యం.. గడప దాటక ముందే విక్రయం జరుగుతోంది. వందలకోటల బిసినెస్ దీనివెనక నడుస్తోంది. ఈ రోజుల్లో చాలా చోట్ల రేషన్ కార్డు ఉండి, రేషన్ బియ్యాన్ని ఆహారంగా వాడుకోని వర్గాలు దాన్ని ఒక అదనపు ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నాయి. ప్రతి నెల లేదా మూడు నెలల కోటా పంపిణీ మొదలవగానే లబ్దిదారుల ఇళ్ల ముందే దళారులు ప్రత్యక్షమవుతు న్నారు. ప్రభుత్వం అందించిన నాణ్యమైన బియ్యాన్ని ఇంట్లో ఉంచుకోవాల్సిన పేదలు, కేవలం ఐదు–పది రూపాయల ఆశకు లోనై వ్యాపారులకు అమ్మేస్తున్నారు. మరికొన్ని చోట్ల దందా ఇంకొంచెం ముందుకెళ్లింది. అసలు బియ్యం సంచులను ఇళ్లకు కూడా తీసుకెళ్లడం లేదు. షాపు వద్దకు వెళ్లి వేలిముద్ర వేసి, బియ్యాన్ని అక్కడ వదిలేసి, కిలోకు రూ. 10 నుండి రూ. 15 తీసుకుని వెళ్లిపోతున్నారు. ఈ విధంగా మిగిలిపోయిన బియ్యాన్ని రేషన్ డీలర్లు, దళారులు చీకటి పడగానే గోదాములకు, పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంకొన్ని రేషన్ షాపుల్లో డీలర్లు స్థానిక హోటళ్లకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా.. బహిరంగ మార్కెట్లో వీటిని కేజీకి రూ. 20 నుండి రూ. 25 వరకు విక్రయిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం ఇక్కడ తీవ్రంగా నీరుగారిపోతోంది. ఈ దందాను అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు కఠినతరం చేసినా లాభం లేకుండా పోయింది. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సన్నబియ్యాన్ని బయట మార్కెట్లో అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల అధికారులు హెచ్చరించడం షరామామూలుగా మారింది. దీంట్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపడం లేదు. దీంతో వ్యారం యధావిధిగా సాగుతోంది. చ్చరించారు. లబ్దిదారులు బియ్యం అమ్ముకున్నట్లు ఆధారాలతో సహా నిరూపణ అయితే వారి రేషన్ కార్డును శాశ్వతంగా రద్దు చేస్తారు. వరుసగా ఆరు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోని వారిని అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి తొలగిస్తారు. ఆకస్మిక తనిఖీల్లో బియ్యం నిల్వల్లో తేడాలు వచ్చినా, రీ సైక్లింగ్ దందాలో భాగస్వామ్యమైనా డీలర్ల లైసెన్సులను రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఉచితంగా అందిస్తున్న ఆహార ధాన్యాలను కేవలం ఆకలి తీర్చుకోవడానికే ఉపయోగించాలి. వ్యాపార వస్తువుగా మార్చి చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికీ రాబోయే 15 రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖను నేరుగా ప్రజల చెంతకు చేర్చాలనే తపనతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని తినలేక రీసైక్లింగ్‌కు తరలించే దుస్థితి ఉండేదని, దానిని మారుస్తూ దేశంలోనే తొలిసారిగా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.42 కోట్ల మంది పేదలు లబ్ది పొందుతున్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డులు అందక ఇబ్బంది పడిన వారికి ఉపశమనం కలిగిస్తూ.. ప్రభుత్వం కొత్తగా 16 లక్షల కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత అందుతోంది. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి కూడా ఈ కార్డులు ఎంతో కీలకం కానున్నాయి. అయితే ప్రభుత్వాలు కఠిన చర్యలు తసీఉకోనంత వరకు ఈ దందా ఆగదు. అక్రమంగా తరలింపు కూడా ఆతదని పాలకులు గుర్తించాలి.

# గోదావరి తీరాన విద్యా వైభవం





### రాధాబాయమ్మ భూదానానికి సగౌరవ వందనం
### ధర్మపురి విద్యా ప్రాంగణానికి స్థలదాత 'మధ్వాచారి రాధాబాయమ్మ' పేరు పెట్టాలి



దాతృత్వానికి చిరునామాగా నిలిచిన మధ్వాచారి రాధాబాయమ్మ మహోన్నత త్యాగం ధర్మపురి పట్టణ విద్యా వికాస చరిత్రలో ఒక సువర్ణాక్షర లిఖిత అధ్యాయం. పుణ్య గోదావరి నదీ తీరాన, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య సన్నిధిలో వెలసిన ధర్మపురి క్షేత్రం కేవలం ఆధ్యాత్మికతకే కాక, వేద వాఙ్మయా నికి, సంస్కృతికి, సాహితీ వైభవా నికి పుట్టినిల్లు. అటువంటి చారిత్రక పుణ్యభూమిపై అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి, జ్ఞానజ్యోతులను ప్రసరింప జేసేందుకు ఆనాడు మధ్వాచారి రాధా బాయమ్మ చేసిన భూదానం సామాన్యమైనది కాదు. విద్య అనేది వ్యక్తి వికాసానికే కాక, సమస్త సమాజ గమనాన్ని సమూలంగా మార్చగల దివ్యౌషధమని విశ్వసించిన ఆ మహనీయురాలు, నాటి కాలంలోనే విద్యావ్యాప్తి కోసం తన అమూల్యమైన ఆస్తిని త్యాగం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఒకప్పుడు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యాసంస్థల స్థాపనకు భూమిని సేకరించడం ప్రభుత్వాలకు కూడా అత్యంత క్లిష్టమైన సవాలుగా ఉన్న ఆ రోజుల్లో, రాధాబాయమ్మ ముందుచూపుతో సమాజ శ్రేయస్సును కాంక్షించి అత్యంత విలువైన ఆరు ఎకరాల తొమ్మిది గుంటల విశాలమైన భూమిని నిస్వార్థంగా దానమిచ్చారు.

సుమారు ఆరు దశాబ్దాల క్రితం జరిగిన ఈ మహోన్నత భూదానం ధర్మపురి విద్యా సౌధాల నిర్మాణానికి అత్యంత పటిష్టమైన పునాది రాయి వేసింది. నాడు ప్రభుత్వ నిధులతో వంగపల్లి నారాయణ రావు పర్యవేక్షణలో చేపట్టిన నిర్మాణాలతో ప్రారంభమైన ఆ ప్రాంగణం, నేడు ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలుగా విస్తరించి, చుట్టుపక్కల వందలాది పల్లెల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నిరంతర జ్ఞాన ద్వారాలను తెరిచి ఉంచింది.

'విద్యా దానం మహాదానం' అన్న భారతీయ సనాతన సంస్కృతిలోని ఉన్నతమైన సూక్తికి రాధాబాయమ్మ జీవితం, ఆమె చేసిన త్యాగం నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తాయి. భవనాలు కాలక్రమంలో శిథిలమవ్వవచ్చు, గోడలు కూలి కొత్త నిర్మాణాలు వెలయవచ్చు, తరాలు మారవచ్చు; కానీ విద్యార్థుల భవిష్యత్తు కోసం సమర్పించిన ఆ పుణ్యభూమి మాత్రం తరతరాలకు అక్షర సంపదను పంచుతూ నిరంతరం చిరంజీవిగా నిలుస్తుంది.

ఆ విద్యా ప్రాంగణంలో అక్షరాభ్యాసం చేసి, విద్యా కుసుమా లుగా వికసించిన ఎందరో పూర్వ విద్యార్థులు సమాజంలో ఉన్నతోన్నత స్థానాలకు చేరుకున్నారు. ఈ చదువుల తల్లి ఒడిలో ఎదిగిన బిడ్డలు నేడు లబ్ధప్రతిష్ఠులైన వైద్యులుగా, శాస్త్రవేత్త లుగా, న్యాయ కోవిదులుగా, సమర్థవంతమైన పరిపాలనాధికా రులుగా, విద్యావేత్తలుగా, వ్యాపార దిగ్గజాలుగా, ప్రజాప్రతిని ధులుగా దేశవిదేశాల్లో తమదైన ముద్ర వేస్తూ సమాజానికి సేవలందిస్తున్నారు. ఒక విద్యాసంస్థ నిజమైన గెలుపును కేవలం సువిశాలమైన తరగతి గదులతోనో, విద్యార్థుల సంఖ్య తోనో కొలవలేం; ఆ ప్రాంగణం నుంచి రూపుదిద్దుకుని సమాజ పురోగతికి ఊతమిచ్చిన ఉత్తమ పౌరుల విజయాలే ఆ సంస్థ వైభవానికి అసలైన కొలమానం. ఆ దృష్టితో ఆలోచిస్తే, వేలాది మంది జీవితాల్లో విజ్ఞాన దీపాలు వెలిగించిన రాధాబాయమ్మ చూపిన దాతృత్వం అత్యంత విశిష్టమైనది, అజరామరమైనది.

ఈ మహోన్నత చరిత్రను స్మరించుకుంటూ, సదరు విద్యాసం స్థలు కొనసాగుతున్న విశాల ప్రాంగణానికి 'మధ్వాచారి రాధాబాయమ్మ ప్రభుత్వ విద్యా సంస్థల ప్రాంగ ణం'గా నామక రణం చేయాలని ధర్మపురి మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించడం స్థానిక చరిత్రలో ఒక అద్భుతమైన, చారిత్రాత్మకమైన మైలురాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన సమావేశమైన పాలకవర్గం ఈ మహత్తర నిర్ణయాన్ని తీసుకుని, ఆ తీర్మానాన్ని అమలు పరిచేలా చర్యలు తీసుకో వాలని కోరుతూ స్థానిక శాసనస భ్యులు, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించింది. తమ ప్రాంత మూలాలను, సమాజానికి నిస్వార్థంగా సేవలందించిన దాతలను స్మరించు కోవడంలో ప్రజాప్రతినిధులు చూపిన ఈ చొరవ అభినందనీయం. నామకరణం చేయడం అంటే కేవలం ఒక ప్రవేశ ద్వారం వద్ద లేదా శిలాఫలకంపై అక్షరాలు చెక్కడం మాత్రమే కాదు; అది ఆ ప్రాంతం తన గతాన్ని సగౌరవంగా నెమరు వేసుకుంటూ, నాటి త్యాగధనుల ఆదర్శాలను నేటి యువతరానికి, రేపటి భావితరాలకు సగర్వంగా చాటిచెప్పే సాంస్కృతిక కర్తవ్యం. ఆ విద్యా ప్రాంగణంలోకి అడుగు పెట్టే ప్రతి విద్యార్థికి, సంపదకు అసలైన సార్థకత సమాజ హితం కోసం పాటుపడటంలోనే ఉందని ఆ పేరు నిరంతరం స్ఫూర్తిని రగిలిస్తుంది.

ఇటీవల జరిగిన ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 15 వార్డు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, వేముల నాగలక్ష్మి రాజేష్ చైర్ పర్సన్‌గా, ఇందారపు రామయ్య ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సంగన భట్ల దినేష్ ప్రస్తుతం జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పని చేస్తున్నారు... ధర్మపురి మండల స్వస్థలమైన తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జువ్వాడి నర్సింగ రావు రాష్ట్ర వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నారు. ప్రస్తుతం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ధర్మపురి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధులు తదితర సంక్షేమ శాఖల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో విద్యా ప్రాంగణానికి స్థలదాత పేరును పెట్టాలన్న ప్రతిపాదనకు ప్రభుత్వ స్థాయిలో సానుకూల స్పందన లభిస్తే, అది ధర్మపురి ప్రజల చిరకాల ఆకాంక్షకు గౌరవప్రదమైన పరిష్కారంగా నిలుస్తుంది.

ప్రభుత్వ విద్యాశాఖ, ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థుల సంఘాలు సమష్టిగా సమన్వయం చేసుకుని ఈ నామకరణ ప్రక్రియను త్వరితగతిన అధికారికంగా పూర్తి చేయాల్సిన బాధ్యత ఉంది. కళాశాల ప్రధాన ద్వారం వద్ద రాధాబాయమ్మ సేవా నిరతిని, ఆమె విద్యాభివృద్ధికి అందించిన తోడ్పాటును స్పష్టంగా వివరించేలా ఒక శాశ్వత శిలాఫలకాన్ని ప్రతిష్ఠించడం సమంజసమైన కార్యం. అదేవిధంగా, ఆరు దశాబ్దాల క్రితం ఆమె చేసిన ఆరు ఎకరాల తొమ్మిది గుంటల భూదానానికి సంబంధించిన పాత దస్తావేజులు, చారిత్రక రికార్డులు, నాటి నిర్మాణ వివరాలను పకడ్బందీగా సేకరించి, భద్రపరిచి విద్యాసంస్థ ప్రాంగణంలో ప్రత్యేక ప్రదర్శనగా నిలపడం ద్వారా ధర్మపురి ప్రాచీన విద్యా వైభవం భావితరాలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. భూమిని సంపాదించే వారు లోకంలో ఎందరో ఉంటారు, కానీ సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సమస్తాన్ని త్యాగం చేసే మహానుభావులు అరుదుగా ఉంటారు. మధ్వాచారి రాధాబాయమ్మ నాటిన ఆ విద్యా విత్తనం నేడు మహా వృక్షమై వేలాది మందికి జ్ఞాన నీడను అందిస్తున్న వేళ, ఆ ప్రాంగణానికి ఆమె పేరును శాశ్వతంగా అంకితం చేయడం ఆ పుణ్యమూర్తికి యావత్ సమాజం సమర్పించే అత్యంత గౌరవప్రదమైన, సమగ్రమైన కృతజ్ఞతా నివాళి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్**
**జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

# నాభర్తను విడిచి పెట్టండి

### బ్రిటన్‌కు భారతీయ నావికుడి భార్య వినతి



**న్యూఢిల్లీ, (నినాదం):** రష్యా 'షాడో ఫ్లీట్'కు చెందినదిగా అనుమానిస్తున్న చమురు ట్యాంకర్‌పై ఇటీవల బ్రిటన్ దళాలు దాడి చేసి.. ఓ భారతీయుడిని అరెస్ట్ చేశాయి. ఈ ఘటనపై ఆ భారత నావికుడి భార్య మాట్లాడుతూ.. తన భర్తను బలిపశువును చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కేవలం తన యజమాని ఆదేశాలను మాత్రమే పాటించారని చెప్పారు. సదరు నౌక ఇంగ్లిష్ ఛానల్ మీదుగా ప్రయాణిస్తుండగా.. బ్రిటన్ కమాండోలు అందులోకి ప్రవేశించారు. నౌక కెప్టెన్‌గా ఉన్న 38ఏళ్ల అజయ్ పంత్‌ను అరెస్ట్ చేశారు. ఇటీవల అతడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ కేసులో అతడు గరిష్ఠంగా 10ఏళ్ల జైలు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే అజయ్ భార్య రితూ పంత్ మీడియాతో మాట్లాడుతూ.. 'నౌక యజమాని వద్ద నా భర్త కేవలం ఓ ఉద్యోగి మాత్రమే. యాజమాన్యం ఎలా చెబితే అలాగే చేశారు. తాను చేసిన తప్పేంటో కూడా అర్థం కావట్లేదని ఆయన వాపోతున్నారు. చేయని తప్పునకు జైల్లో కుమిలిపోతున్నారు' అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నౌకలో 98వేల టన్నుల చమురును అక్రమంగా రవాణా చేస్తున్నారన్నది బ్రిటన్ ఆరోపణ. నౌక కెప్టెన్‌గా కార్గోలో ఏముందో అజయ్ పంత్‌కు కచ్చితంగా తెలుసునని బ్రిటిష్ ప్రాసిక్యూషన్ కోర్టులో వాదించింది. అయితే, దీన్ని అజయ్ న్యాయవాది తోసిపుచ్చారు. కెప్టెన్ బాధ్యత కేవలం నౌకలోని కార్గోను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడమేనని, అందులో ఏముందో వారికి తెలిసే అవకాశం లేదని అన్నారు. ఈ కేసుపై డిసెంబరు 15 నుంచి విచారణ జరగనుంది. మరోవైపు, కాన్సులార్ అనుమతితో బ్రిటన్ జైల్లో ఉన్న అజయ్ పంత్‌ను భారత విదేశాంగ శాఖ కలిసి ఘటన గురించి తెలుసుకుంది. జూన్ 14న ఈ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.

కామెరూన్ జెండాతో ఉన్న చమురు ట్యాంకర్ 'స్మిట్రోస్'.. ఇంగ్లిష్ ఛానల్‌లో ప్రయాణిస్తున్న సమయంలో బ్రిటన్ సైనిక దళాలు అందులోకి ప్రవేశిం చాయి. 6 గంటలపాటు సాగిన ఈ ఆపరేష న్‌లో బ్రిటన్ రాయల్ మెరైన్ కమాం డోలు, ఎన్‌సీఏ అధికా రులు పాల్గొన్నారు. నౌకలో మొత్తం 24 మంది సిబ్బంది ఉండగా.. కెప్టెన్‌గా ఉన్న అజయ్‌ను బ్రిటన్ దళాలు అరెస్ట్ చేశాయి. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత విధించిన ఆంక్షలను తప్పించుకునేందుకు.. రష్యా వందల సంఖ్యలో నౌకలను వివిధ దేశాల జెండాలతో నడుపుతోంది. ఈ 'షాడో ఫ్లీట్'లో భాగంగానే ఈ ట్యాంకర్ రష్యా నుంచి చమురు రవాణా చేస్తోందని బ్రిటన్ ఆరోపించింది. జూన్ 5న ఇది రష్యా పోర్టు నుంచి ఈజిప్టునకు బయల్దేరిందని పేర్కొంది. ప్రస్తుతం ఈ నౌక ఇంగ్లాండ్ దక్షిణ తీరంలో ఓ సురక్షిత స్థానంలో ఉంది.

# జర్నలిస్టుల 50శాతం రైల్వేపాస్ రాయితీపై కేంద్రం మౌనమేల?

## పునరుద్ధరణ కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టు సమాజం

భారతదేశంలో జర్నలిజం కేవలం ఒక ఉద్యోగం కాదు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, పాల నను ప్రశ్నించడం, వాస్తవాలను సమాజం ముందుంచడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత. అయితే ఇలాంటి ప్రజాసేవా వృత్తిలో ఉన్న జర్నలిస్టులకు గతంలో అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**కరోనా ముందు ఉన్న రాయితీ.. ఆ తర్వాత ఏమైంది?**

కోవిడ్–19కు ముందు దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైల్వే ప్రయా ణంలో 50 శా తం వరకు రాయితీ అందేది. దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి వార్తల సేకరణ చేయాల్సిన జర్నలిస్టులకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడేది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పత్రికలు, స్థానిక మీడియా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులకు ఇది ఆర్థికంగా కొంత ఊరట కల్పించేది. కరోనా సమయంలో రైల్వే సేవల్లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆ సమయంలో నిలి పివేయ బడిన అనేక రాయితీలు అనంతరం దశలవారీగా పునరుద్ధ రించబడినా, జర్నలిస్టుల రైల్వే రాయితీ మాత్రం పాత స్థాయిలో తిరిగి అందుబాటులోకి రాలేదన్న ఆవేదన మీడి యా వర్గాల్లో కొన సాగుతోంది. ఇక్కడే ప్రధాన ప్రశ్న ఉత్పన్నమవుతోం ది... కరోనా పరిస్థితులు ముగిసి సంవత్సరాలు గడిచినా జర్నలిస్టుల రైల్వే రాయితీపై కేంద్రం ఎందుకు స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం లేదు?

**రైల్వే రాయితీ ఎందుకు అవసరం?**

జర్నలిస్టుల పని సాధారణ కార్యాలయ ఉద్యోగంతో పోల్చలేం. ఒక సంఘటన జరిగినప్పుడు వెంటనే ఘటనాస్థలానికి చేరుకోవాలి. ఎన్నికలు, ప్రకృతి వైపరీత్యాలు, పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక సమస్యలు, ప్రజా ఉద్యమా లు... వార్త ఎక్కడ ఉంటే అక్కడికి జర్నలిస్టు వెళ్లాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా పనిచేసే జర్నలిస్టులకు ప్రయాణ ఖర్చులు ఒక ప్రధా న భారంగా మారుతున్నాయి. ముఖ్యంగా స్థానిక పత్రికలు, చిన్న మీడియా సంస్థల్లో పనిచేసేవారికి జీతాలు పరిమితంగానే ఉంటా యి. ప్రయాణ ఖర్చులు పెరుగుతున్న సమయంలో రైల్వే రాయితీ లేకపోవడం వారి వృత్తి నిర్వహణపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది.

**ఇది కేవలం ఆర్థిక రాయితీ అంశమేనా?**



కాదు. దీన్ని మీడియా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పారదర్శకతతోనూ అనుసంధానించి చూడాలి. ప్రజాస్వామ్యంలో మీడియాను నాలుగో స్థంభంగా అభివర్ణిస్తారు. అయితే ఆ స్థంభాన్ని బలంగా నిలబెట్టే జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరా లను కూడా ప్రభుత్వం పరిగణ నలోకి తీసుకోవాలి. ప్రయాణ ఖర్చులు అధికమైతే చిన్న మీడియా సంస్థలు దూర ప్రాంతాల వార్తల కవరేజీని తగ్గించే అవకా శం ఉం టుంది. దాంతో స్థానిక సమస్యలు జాతీయ స్థాయికి చేరే అవకాశా లు కూడా తగ్గుతాయి. అందువల్ల జర్నలిస్టుల రైల్వే రాయితీని కేవలం ఒక 'సబ్సిడీ'గా కాకుండా వార్తా సేకరణకు సంబంధించిన వృత్తిపరమైన సౌకర్యంగా చూడాల్సిన అవసరం ఉంది.

**రైల్వేకు ఆర్థిక భారం ఎంత?**

రైల్వే వ్యవస్థకు ఆర్థిక పరిమితులు ఉన్నాయన్నది వాస్తవం. రైల్వే ప్రయాణికుల రాయితీల విషయంలో ఖర్చు, ఆదాయం వంటి అంశాలను ప్రభుత్వం పరిగణ నలోకి తీసుకోవాలి. అయితే అదే సమయంలో జర్నలిస్టుల సంఖ్య, ప్రయాణాల పరిమాణం, రాయితీ వల్ల రైల్వేపై పడే వాస్తవ ఆర్థిక భారం వంటి అంశాలపై పారదర్శ కంగా అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవచ్చు. అవసరమైతే అన్ని జర్నలిస్టులకు కాకుండా అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు మాత్రమే, లేదా నిర్దిష్ట వృత్తిపరమైన ప్రయాణాలకు మాత్రమే రాయితీని పరిమితం చేయవచ్చు. డిజిటల్ అక్రిడిటేషన్ వ్యవస్థ ద్వారా దుర్వినియోగాన్ని కూడా నియంత్రిం చవచ్చు.

**కేంద్రం స్పష్టత ఇవ్వాల్సిన సమయం వచ్చింది**

జర్నలిస్టుల రైల్వే రాయితీపై కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? పునరుద్ధరించకపోతే కారణం ఏమిటి? పునరుద్ధరించే ఉద్దేశం ఉంటే గడువు ఎంత? అర్హత ప్రమాణాలు ఎలా ఉంటాయి?... ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమా ధానం అవసరం. 'రాయితీ ఇవ్వలేం' అని చెప్పడం ఒక నిర్ణయం. 'పరిశీ లిస్తున్నాం' అంటూ సంవత్సరాల తరబడి స్పష్టత లేకుండా ఉంచడం మరో విషయం. రెండో పరిస్థితి జర్నలిస్టుల్లో మరింత అసంతృప్తికి దారితీస్తుంది. కేంద్రం ముందున్న ప్రత్యామ్నాయాలుప్రభుత్వం కోరుకుంటే కొన్ని మధ్యంతర మార్గాలను కూడా పరిశీలించవచ్చు. అక్రిడిటెడ్ జర్నలిస్టులకు 50 శాతం రాయితీ పునరుద్ధరణ.

**అధికారిక వార్తా కవరేజీ కోసం చేసే ప్రయాణాలకు ప్రత్యేక రాయితీ.**

డిజిటల్ జర్నలిస్ట్ అక్రిడిటేషన్‌ను కూడా స్పష్టమైన నిబంధనలతో పరిధిలోకి తీసుకురావడం. నకిలీ లేదా అనర్హమైన క్లెయిమ్‌లను నిరోధించేందుకు డిజిటల్ వెరిఫికేషన్. రాయితీపై వార్షిక వ్యయం, లబ్ధిదారుల సంఖ్య వంటి వివరాలను పారదర్శకంగా ప్రకటిం చడం. ఇలాంటి విధానంతో రైల్వేపై ఆర్థిక భారాన్ని నియంత్రిస్తూ జర్నలిస్టులకు అవసరమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించవచ్చు.

**మౌనం కన్నా నిర్ణయం ముఖ్యం**

ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అది స్పష్టంగా ఉండాలి. రాయితీ ని పునరుద్ధరించాలనుకుంటే కాలపరిమితితో ప్రకటించాలి. పునరుద్ధరించలేని పరిస్థితి ఉంటే అందుకు గల కారణాలను ప్రజలకు, మీడియా సంస్థలకు వివరించాలి. ఎందుకంటే జర్నలిస్టులు అడుగుతున్నది ప్రత్యేకమైన విలాసం కాదు. దేశంలో వార్తల కోసం నిరంతరం ప్రయాణించే వృత్తి వర్గానికి గతంలో అందుబాటులో ఉన్న ఒక సౌకర్యాన్ని పునరాలోచించాలన్నదే వారి డిమాండ్. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే స్వేచ్ఛాయుతమైన, బాధ్యతాయు తమైన మీడియా అవసరం. మీడియా బలంగా ఉండాలంటే జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలపై ప్రభుత్వానికి స్పందన ఉండాలి. అందుకే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి జర్నలిస్టు సమాజం కోరుకునేది ఒక్కటే... మౌనం కాదు... స్పష్టమైన నిర్ణయం.



**క్కల్ కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9440287170.**

ప్రభాతవర సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం
23-8-2026

# కార్పొరేషన్‌పై 'జెన్--జీ వాచ్‌డాగ్' నిఘా

- అవినీతికి అడ్డుకట్టే లక్ష్యంగా 40,50 మందితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేందర్‌రావు



**కరీంనగర్, ఆగస్టు 22(సింగిడి):** కరీంనగర్ నగరపాలక సంస్థలో అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు 40,50 మందితో 'జెన్, జీ విజిలెన్స్ వాచ్‌డాగ్ కమిటీ' ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తెలిపారు. యువ న్యాయవాదులు, సమాచార హక్కు కార్యకర్తలు, సమాచార సాంకేతిక నిపుణులు, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువతను ఇందులో భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. శనివారం రోజున కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగరపాలక సంస్థలో చేపట్టే అభివృద్ధి, ఇంజినీరింగ్ పనులతో పాటు పట్టణ ప్రణాళిక అనుమతులపై కమిటీ నిరంతర పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా పనుల వివరాలు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని, మంజూరైన నిధులు, పనుల విలువ, నాణ్యత, బిల్లుల చెల్లింపులు తదితర అంశాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. పెద్ద భవనాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణ అనుమతులు, ఆమోదిత ప్రణాళికలకు అనుగుణంగా నిర్మాణాలు జరుగుతున్నాయా అనే అంశాలపైనా ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలు, అవినీతి ఆరోపణలను నేరుగా తెలియజేసేందుకు కమిటీ సభ్యుల సంప్రదింపు నంబర్లను నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రదర్శిస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన ప్రచార సామగ్రిని తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానన్నారు. నగరపాలక సంస్థలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యవహారాలను గుర్తించి ప్రక్షాళన చేసే కార్యక్రమాన్ని చేపడతామని రాజేందర్‌రావు తెలిపారు. ఇటీవల పట్టణ ప్రణాళిక విభాగంలో అవినీతి నిరోధక శాఖ తనిఖీలు నిర్వహించడం ఆందోళనకర పరిణామమన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత నగర పాలకుల హయాంలో అవినీతి పెరిగిందన్న ఆరోపణలు తమ దృష్టికి వస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా అవినీతిని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.

**22ఏ భూముల సమస్యకు త్వరలో పరిష్కారం..**
కరీంనగర్‌లోని 22ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాజేందర్‌రావు తెలిపారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల్లో సుమారు 140 సర్వే నంబర్ల పరిధిలో దాదాపు వెయ్యి ఎకరాల భూములు 22ఏ జాబితాలోకి వెళ్లినట్లు బాధితులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. సుమారు 300 మంది బాధితుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశానన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతోనూ రెండుసార్లు చర్చించామని, సమస్య పరిష్కారానికి సీసీఎల్ఏ అధికారులతో సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే బాధితులకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో పాటు పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ముఖ్యమంత్రిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన రాజేందర్‌రావు, ముఖ్యమంత్రిని అనుచితంగా విమర్శించడం సరికాదని పేర్కొన్నారు. ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆమె క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ కార్పొరేటర్లు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, 22ఏ భూ బాధితుల ఐక్యవేదిక అధ్యక్షుడు పాషా మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు




- కళాకారులకు బహుమతుల ప్రదానం
- ముఖ్య అతిథిగా హాజరైన నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్‌రావు

**కరీంనగర్, ఆగస్టు 22(సింగిడి):** మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు కరీంనగర్‌లోని కళాభారతిలో శనివారం ఘనంగా నిర్వహించారు. చిరంజీవి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై వివిధ రంగాల కళాకారులకు బహుమతులు అందజేశారు. చిరంజీవి హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్, ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ, ఏఅండ్‌జీ బ్యూటీ హబ్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ, చిరంజీవి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నటనపై ఆసక్తి ఉన్న యువతను ప్రోత్సహించేలా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. 70 ఏళ్లు దాటినా యువకుడిలా ఉత్సాహంగా సినిమాల్లో రాణిస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటున్న చిరంజీవి, రాజకీయాల్లోనూ సేవలందించారని గుర్తుచేశారు. చిరంజీవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానుల సంఘం ప్రతినిధులు సొల్లు అజయ్‌వర్మ, మిలీనియం శ్రీనివాస్, మిడిదొడ్డి కపిల్‌మాధవ్, తంగళ్ల జంగం, కెమెరామెన్ రవి, కేదార్‌నాథ్‌తో పాటు పలువురు ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ స్టేడియంలో వాకింగ్‌ట్రాక్‌కు మరమ్మతులు

### వాకర్స్ సమస్యలపై స్పందించి గుంతలు పూడ్చించిన సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



**కరీంనగర్, ఆగస్టు 22(సింగిడి):** అంబేడ్కర్ స్టేడియం వాకింగ్ ట్రాక్‌లో వర్షపు నీరు నిలిచి వాకర్స్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయని పలువురు వాకర్స్ సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ట్రాక్‌కు ఇరువైపులా పెరిగిన చెట్ల పొదలను తొలగించాలని కోరారు. వాకర్స్ సమస్యలపై స్పందించిన నరేందర్‌రెడ్డి, ట్రాక్‌లోని గుంతలను పూడ్చించి నీరు నిలవకుండా అవసరమైన పనులు చేపించారు. సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు వారం రోజుల పాటు వాకింగ్ చేస్తూ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తానని తెలిపారు. వాకర్స్‌కు ఇబ్బందులు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సిటీ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి రమణ రెడ్డి, పెంచాల కిషన్ రావు, పెద్ది శ్రీనివాస్, పోలీస్ శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## "సముద్రాల"కు ఘనంగా గ్రామస్తుల అంతిమ వీడ్కోలు

### జనసంద్రంగా మారిన విలాసాగర్

### భారీగా తరలివచ్చిన నాయకులు వ్యాపారులు



**జమ్మికుంట, ఆగస్టు 22 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ప్రముఖ వేద పండితులు సముద్రాల ప్రసాదాచార్యులు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందగా శనివారం విలాసాగర్ గ్రామంలో కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం ఉదయం నుండి ప్రసాదాచార్యుల పార్థివదేహాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు ప్రముఖులు గ్రామస్తులు సందర్శించి వారి పార్థివ దేహం వద్ద ఘన నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ తో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షుడు సిరిసేటి అశోక్ కుమార్ గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు.

**జనసంద్రమైన విలాసాగర్**
విలాసాగర్ గ్రామానికి చెందిన ప్రముఖ వేద పండితులు సముద్రాల ప్రసాదాచార్యుల అంత్యక్రియలకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు విలాసాగర్ గ్రామానికి చేరుకొని ఆయన అంత్యక్రియలో పాల్గొన్నారు. గతంలో ఆయన జమ్మికుంట మండలం తో పాటు ఓదెల మండలం లోని పలు గ్రామాలలో పౌరుహిత్యం నిర్వహించారు. ప్రసాదాచార్యుల కు ఉన్న పరిచయాలతో వివిధ జిల్లాల నుండి కూడా చాలామంది గ్రామానికి చేరుకొని ఘన నివాళులు అర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు. విలాసాగర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున అశ్రు నివాళుల మధ్య పాల్గొన్నారు.



## ప్రగతి ఫలాలు ప్రతి గడపకు,ఇంటికి అందజేస్తా..

ఇంటి,ఇంటికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్
కౌశిక్‌రెడ్డి అబద్ధపు ప్రచారాలు మానుకో..
లస్మక్కపల్లిలో విద్యార్థులతో మధ్యాహ్న భోజన పరిశీలన
సీఎం విదేశీ పర్యటనకు వెళ్లకుండా బీజేపీ కుట్ర





**జమ్మికుంట, ఆగస్టు 22 (సింగిడి):** సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న క్రమంలో గ్రామాలలో చాలా వరకు సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున వీణవంక మండలం బేతిగల్,వల్భాపూర్, నర్సింగాపూర్, లస్మక్కపల్లి,వీణవంక,రామకృష్ణాపూర్,కొండపాక,హిమ్మత్ నగర్,శ్రీరాముల పేట,నర్సింహులపల్లి, చల్లూర్,మామిడాలపల్లి, ఎల్బాక,గంగారం,బొంతుపల్లి, ఘన్ముక్ల,మల్లన్నపల్లి గ్రామాలలో 19 లక్షల విలువ చేసే 49 చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి,ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఇంటి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆపద,కష్ట సమయంలో మమ్మల్ని ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ తమ సంతోషాన్ని తెలిపారు. అనంతరం దేశాయిపల్లి గ్రామంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు ప్రణవ్,ఆయన మాట్లాడుతూ గడిచిన రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం,అభివృద్ధి అందజేస్తున్నామని దాంతోపాటు పరిస్థితి బాగోక ఆసుపత్రుల పాలైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆసరగా నిలుస్తున్నామని అన్నారు. లస్మక్కపల్లి గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

**కౌశిక్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు మానుకో...**
డబుల్ బెడ్ రూం ఇళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని,మంత్రులుగా,ఎమ్మెల్సీగా,విప్ గా ఉన్నా కూడా చేయలేని పనిని ఇంచార్జిగా చేసి చూపెట్టామని వాటి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించామని అన్నారు.. అబద్ధాలు ప్రచారం చేయడంలో కౌశిక్ రెడ్డి ముందుంటాడని,ఇప్పటికే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. పేదల మీద చిత్త శుద్ధి ఉంటే ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో లబ్ధిదారులకు ఇళ్లు ఎందుకు పంచలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**విదేశీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డిని ఆపడం బీజేపీ కుట్ర..**
తెలంగాణలో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్తే దానికి అనుమతి ఇవ్వకపోవడం రాజకీయ కుట్రగా అభివర్ణించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.. ముఖ్యమంత్రి హోదాలో విద్యా శాఖ మంత్రిగా అక్కడ విద్యాసంస్థలు సందర్శించి విద్యార్థులకు ఇప్పుడు అందిస్తున్న విద్యతో పాటు ఇంకా మెరుగైన మౌలిక వసతులు అందించేలా కృషి చేస్తే తెలంగాణ విద్యాసంస్థ దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని భయంతో ఆపేశారని,ఇది బీజేపీ పార్టీకి తగదని హెచ్చరించారు. ఇలాంటి కుట్రలకు భయపడే లేదని విద్యార్థుల భవిష్యత్ కోసం పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 22ఏ భూముల బాధితులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి

### జాబితాలో చేరిన, తొలగించిన భూముల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి రాజు అడిచెర్ల




**కరీంనగర్, ఆగస్టు 22(సింగిడి):** తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేట్, పట్టా భూములు చేరడంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి రాజు అడిచెర్ల అన్నారు. శనివారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ, సొంత ఇల్లు నిర్మించుకోవాలన్నా, పిల్లల భవిష్యత్తు కోసం భూమి కొనుగోలు చేసినా రిజిస్ట్రేషన్లు జరగక భూయజమానులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 22ఏ నిబంధన ఉద్దేశం చట్టబద్ధంగా బదలాయింపు నిషేధిత భూములను రక్షించడమే తప్ప, చట్టబద్ధమైన పట్టాదారుల హక్కులను హరించడం కాదని స్పష్టం చేశారు. 2023 డిసెంబర్ నుంచి 22ఏ జాబితాలో చేర్చిన, తొలగించిన ప్రతి సర్వే నంబర్ వివరాలతో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏ చట్టం, ప్రభుత్వ ఉత్తర్వు లేదా న్యాయస్థాన ఆదేశాల ఆధారంగా భూములను జాబితాలో చేర్చారో స్పష్టం చేయాలన్నారు. ఒకే సర్వే నంబర్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ భూములు ఉంటే వాటిని వేరు చేసి నిజమైన పట్టా భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం కల్పించాలని కోరారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి 27న ధర్నాలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 22 (సింగిడి):** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. లింగారెడ్డి తెలిపారు. ధర్నాలను విజయవంతం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన డీటీఎఫ్ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నాలుగు దశల పోరాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మూడో దశలో ఈ నెల 27న అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ధర్నాలకు ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రస్థాయిలో మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించని పక్షంలో అన్ని వర్గాలను కలుపుకుని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కాబట్టి ఈ నెల 27న జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ధర్నాలకు ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని లింగారెడ్డి కోరారు. సమావేశంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్. అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాస్‌రెడ్డి, బి. తిరుపతిరెడ్డి, వీరేశం, భోజా నాయక్, వీరన్న, ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్ సుదర్శనం, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి పలువురు యువకులు

### పార్టీలోకి ఆహ్వానించిన పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్



**జమ్మికుంట, ఆగస్టు 22 (సింగిడి):** జమ్మికుంట పట్టణ కేంద్రంలో 28వ వార్డ్ లో శనివారం పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌన్సిలర్ ఒగ్గు రమేష్ 28 వార్డ్ లోని యువకులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై మొగ్గుచూపిన వారిని పార్టీ లోకి ఆహ్వానిస్తూ పలువురు యువకులకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ ఆధ్వర్యంలో చేరారు ఈ సందర్భంగా 28వ వార్డులోని యువకులు కాంగ్రెస్ పార్టీ పై ఆసక్తి పెంచుకొని పార్టీలో చేరాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఒగ్గు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఆదరిస్తున్నారని అభిమానిస్తున్నారని అందుకని పార్టీపై అభిమానంతో పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో 13 వార్డు కాంగ్రెస్ పార్టీనాయకులు ఎగిత అశోక్. వార్డు అధ్యక్షులు లింగంపల్లి. అన్వేష్ నూతనంగా పార్టీ లో చేరిన గాదె శ్రీధర్ లింగంపల్లి అభిలాష్ ఠాకూర్ శివకుమార్ గోగికారి సాయికుమార్ రాం పూర్ణ చందర్ రామ్ లక్ష్మణ్ మూడెం రంజిత్ దాసారపు వాసులు చేరారు.

## మౌలిక వసతుల కల్పనతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (సింగిడి):** మౌలిక వసతుల కల్పనలో భాగంగా శనివారం 125 – గాజుల రామారం డివిజన్ పలు కాలనీలలో సుమారు 4.32 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న బీటీ రోడ్డు, సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీల అభివృద్ధి లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అన్ని కాలనీలను అభివృద్ధి పరచామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గాజులరామారం డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగాఉషోదయ కాలనీ ఫేస్ 2లో 1.66 కోట్ల రూపాయలు – బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ప్రాగా టూల్స్‌లో 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు,సాయి గ్రామంలో 22 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కట్టమైసమ్మ బస్తీలో 34 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులు,బతుకమ్మ బండలో 80 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. శివపురం కాలనీలో 30 లక్షలతో సీసీ రోడ్డు పనులు,యండమూరి లే ఔట్ లో 60 లక్షలు వెచ్చించి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ జగన్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, నవాబ్ భాయ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు పీరారెడ్డి, కుమారస్వామి, కోటేశ్వరరావు, రవీంద్ర, రామ్ రెడ్డి, టి. ప్రతాపరెడ్డి, గాంధీ, వీరభద్రం, సోమిరెడ్డి, వినోద్ కుమార్, చంద్రశేఖర్, వీరభద్రరావు, శ్రీనివాసరావు, రాజన్న, మధు, కాజా, తిమ్మయ్య, డి. లక్ష్మి, అంబదాస్, జితేంద్ర, మల్లారెడ్డి, శ్రీకాంత్, చెట్ల వెంకటేష్, మంజుల, లక్ష్మణ్ నాయక్, సిద్దయ్య స్వామి, చందన, బాలరాజ్, బండారి శ్రీధర్ ముదిరాజ్, బుర్ర ముఖేష్, భాస్కర్, సుమన్ రెడ్డి, శివానంద్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలు సహకారం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగష్టు 22(సింగిడి):** పారదర్శకమైన, తప్పులులేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యంగా జరుగుతున్న ప్రత్యేక ఓటరు సవరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక ఓటరు సవరణతో భాగంగా జరుగుతున్న మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలిస్ ఓటర్లుకు నోటీసులు జారీ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ సర్ ప్రక్రియ పురోగతి, అనామలీస్, అన్‌మ్యాపు ఓటర్లకు నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ 17న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురించామని, ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరుస్తామని తెలిపారు. జిల్లాలో 11,739 మంది అన్‌మ్యాప్ ఓటర్లు, 20,685 మంది అనామలీస్ ఉన్న ఓటర్లు ఉన్నారని, మొత్తం 32,424 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సి ఉందని వెల్లడించారు. సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు ద్వారా నోటీసులు జారీ చేసి, వారం రోజుల్లో నిర్వహించే విచారణకు హాజరు కావాలని తెలిపారు. అవసరమైన ఆధారాలను పరిశీలిస్తూ అక్టోబర్ 15 నాటికి ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రతి మండలంలో ఎంపిడిఓలను, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్‌ను అదనపు ఏఈఆర్ఓలుగా నియమించి అవసరమైన శిక్షణ అందించినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీల్లో విచారణకు హాజరై తమ జనన తేదీ, నివాసం తదితర వివరాలను ధృవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన ఆధారాలను సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం, విద్యార్హత ధృవ పత్రాలు, ఆధార్‌తో పాటు ఎన్నికల సంఘం సూచించిన ఇతర పత్రాలను సమర్పించ వచ్చని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ సూపర్‌వైజర్లు సమన్వ యంతో పనిచేసి సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మ కోరారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, భూపాలపల్లి తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎన్నికల సెక్షన్ డిటి అబ్బాస్, సిబ్బంది నవీన్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో భక్తుల సందడి



**హనుమకొండ, ఆగష్టు 22(సింగిడి):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి దేవాలయానికి పోటెత్తారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఓడిబియ్యం పోసి అమ్మవారికి చీరలు సమర్పించారు. భక్తులు ఉదయం నుండి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు, ప్రసాద వితరణ ఏర్పాట్లును ఈ.ఓ రామల సునీత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ,ఎకౌంట్స్ అడిషనల్ డైరెక్టర్ పద్మజ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదా లను అందజేశారు.

## మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సీపీ



**హన్మకొండ, ఆగష్టు 22(సింగిడి):** కాజీపేట మండలం మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ సందర్శించారు. శిక్షణ కేంద్రాన్ని చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించడంతో పాటు వివిధ అంశాలపై శిక్షణకై వచ్చే పోలీస్ అధికారులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, తరగతి గదులను పరిశీలించారు. ఈ కేంద్రం విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఇతర సిబ్బంది పనితీరును సీపీ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, ఇన్స్ స్పెక్టర్ రవికుమార్, ఆర్. ఐ సింహచలం శ్రీనివాస్, ఆర్. ఎస్. ఐ రవి తేజ తో పాటు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగష్టు 22(సింగిడి):** అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి విభాగం, ఐసీయూ, రక్త పరీక్షల ల్యాబ్‌లను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ఆసుపత్రిలోని సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వైద్యసేవలకు వచ్చే ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రంగా ఉందని అభినందించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్త నియామకాల ద్వారా వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి రావడం, మాతా శిశు సంరక్షణ సేవలు, ప్రసవాల సంఖ్య పెరుగుతుండటం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. కోసం ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం చిట్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బల్క్ భూముల సర్వే, భూ భారతి, సాదా బైనామా, సర్ ప్రక్రియకు నోటీసులు జారీ తదితర అంశాలపై తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామాలో 2325, భూ భారతి 93 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ ఓటర్లు, అనామలిస్ ఓటరులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జారీ చేసిన నోటీసు, నోటీసు తీసుకున్న వ్యక్తి ఫోటోలు ఎన్నికల సంగం పోర్టల్ అప్ లోడ్ చేయాలని సూచించారు. బల్క్ ల్యాండ్ సర్వే పూర్తి అయిన సర్వే నంబర్లపై సమగ్ర నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్, తహసీల్దార్ వసంత రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగినిపై సూపరింటెండెంట్ అసభ్య పదజాలం

- కేయూ హాస్టల్ కార్యాలయంలో ఘటన
- రిజిస్ట్రార్, వీసీకి మహిళా ఉద్యోగినీ ఫిర్యాదు

**హన్మకొండ, ఆగష్టు 22(సింగిడి):** కాకతీయ యూనివర్సిటీ హాస్టల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా జూనియర్ అసిస్టెంట్‌పై సూపరింటెండెంట్ అసభ్య పదజాలంతో దూషించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు బాధిత ఉద్యోగి కేయూ రిజిస్ట్రార్, వీసీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం ఈ నెల 15న సూపరింటెండెంట్ ఫోన్ చేసిన సమయంలో ఆ మహిళ ఫోన్ ఎత్తలేదనే నెపంతో, మరుసటి రోజు విధులకు హాజరైన ఆమెను కార్యాలయంలో అందరి సమక్షంలో ప్రశ్నిస్తూ తమాషా చేస్తున్నావా?, నాటకాలాడుతున్నావా?, యూస్లెస్ ఫెలో" అంటూ దూషించారని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. సూపరింటెండెంట్ దూషించిన తీరుకు మహిళ ఉద్యోగిని తీవ్ర మనస్తాపానికి గురై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. ఈ వ్యవహారంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని రిజిస్ట్రార్ హామీ ఇచ్చినట్లు సమాచారం. మహిళా ఉద్యోగినీపై అధికారుల సమక్షంలోనే అసభ్య పదజాలం ఉపయోగించారన్న ఆరోపణలపై కేయూ అధికారులు ఎలాంటి చర్యలుతీసుకుంటారనేది ఇప్పుడుచర్చనీయాంశంగా మారింది.

## రూపా రెడ్డి హత్య దుర్మార్గమైన చర్య



**మిర్యాలగూడ ఆగష్టు 22(సింగిడి):** కొండమల్లేపల్లి లోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డిని అత్యంత కిరాతకంగా విద్యార్థి చంపడం దుర్మార్గమైన చర్య అని మరో గ్రంథాలయం ఉద్యమ నాయకులు,సామాజికవేత్త కస్తూరి ప్రభాకర్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ లు అన్నారు. రూపారెడ్డి హత్య నిరసిస్తూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ట్రస్మా, రస్మా ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో చేపట్టిన ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ చదువు నేర్పే ఉపాధ్యాయులను దుర్మార్గంగా 27 కత్తిపోట్లతో హత్య చేయడం సహించరాని నేరమన్నారు. విద్యార్థులలో నేర ప్రవృత్తి పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అనైతిక కార్యక్రమాలు నివారణకు కౌన్సిలర్లను నియమించి నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక స్పృహ ఉండే విషయాలు నేర్పించాలని అందుకు ఒక పిరియడ్ కేటాయించాలని సూచించారు. విద్యార్థుల్లో నేర ప్రవృత్తి పెరగడానికి గంజాయి, డ్రగ్స్ వంటి నిషేధిత మత్తు పదార్థాలు కారణాలు అని వాటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సినిమాలు ,సీరియల్లో వచ్చే వాటితో పాటు మొబైల్ ఫోన్లు విద్యార్థులు అత్యధికంగా వాడడం వల్ల నైతికత, సామాజిక స్పృహ కోల్పోతున్నారని అన్నారు. సెల్ ఫోన్ వాడకంపై కేంద్ర ప్రభుత్వం 18 సంవత్సరాలలోపు విద్యార్థులకు నిషేధం విధించాలని కోరారు. భూపాల్ రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావడం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేర ప్రవృత్తి నివారణ, అసాంఘిక కార్యక్రమాల నివారణ కోసం పాఠ్య పుస్తకాల్లో పాఠ్యాంశాన్ని చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల రవీందర్ రెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి అమరేందర్ రెడ్డి శ్రీనివాస చారి జయరాజ్ ఓరుగంటి శ్యాంసుందర్ శ్రీనివాస్,రాజు,శ్రీనివాస్ రెడ్డి, కందుల మధుసూదన్ రెడ్డి,రియాజ్ మోహినుద్దీన్, బోనాల రాంరెడ్డి,శ్రీ రామ కవచం నాగరాజు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, వేలాదిమంది ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో చెక్.. నేరాలపై నజర్

- కోదాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఎస్పీ నరసింహా వార్షిక తనిఖీ



**కోదాడ,ఆగష్టు 22(సింగిడి):** కోదాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ వార్షికంగా తనిఖీ చేశారు. సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ సత్వర న్యాయం అందేలా పనిచేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని కోదాడ రూరల్, అనంతగిరి, చిలుకూరు, చింతలపాలెం, మేళ్లచెరువు పోలీస్‌స్టేషన్ల కేసుల నమోదు, దర్యాప్తు వివరాలను పరిశీలించారు. గ్రామాల చరిత్ర రికార్డులు, సస్పెక్ట్, రౌడీషీట్లను తనిఖీ చేసి స్టేషన్ల పనితీరు బాగుందని సిబ్బందిని అభినందించారు. పెండింగ్ కేసులు, ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అనుమానితుల కదలికలపై నిఘా ఉంచి నేరాలను అరికట్టాలని సూచించారు. దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసి జిల్లా పోలీస్ కార్యాలయానికి అనుసంధానం చేసినట్లు తెలిపారు. విద్యార్థులు గొడవలు, మత్తు పదార్థాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండేలా 'పోలీసు ప్రజా భరోసా' కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. కోదాడ సర్కిల్‌కు అంతరాష్ట్ర సరిహద్దు ఉన్నందున నిఘాను మరింత పెంచామని ఎస్పీ తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలతో పాటు ప్రధాన మార్గాల్లో ప్రతిరోజూ వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. అక్రమ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు, ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు సమాచార వనరులను బలోపేతం చేశామని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు నవీన్‌కుమార్, యాకూబ్, అంజిరెడ్డి, డీసీఆర్‌బీ సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగుళ్లలో భక్తుల కొలహాలం

శ్రావణ శుక్రవారం..

స్వామివారికి రుద్రాభిషేకం



**భూపాలపల్లి, ఆగష్టు 22(సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ప్రసిద్ధిగాంచిన చారిత్రిక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత ఘనపేశ్వరాలయం కోటగులలో భక్తుల సందడి నెలకొంది. శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా వరలక్ష్మీ వ్రత సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయ్ నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వాయినాలు సమర్పించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలరించారు. వరలక్ష్మీ వ్రతం శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు జూపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వాచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నేరం చేస్తే సొంత శాఖ అయినా ఉపేక్షించం

- దంపతుల హత్య కేసులో ప్రధాన నిందితుడిగా తేలిన కానిస్టేబుల్
- ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఎస్పీ నరసింహా ఉత్తర్వులు
- డీఎస్పీ ఆధ్వర్యంలో దర్యాప్తు.. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు కేసు



**కోదాడ/మోతే,ఆగష్టు 22(సింగిడి):** మోతే మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన భార్యాభర్తల హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్‌ను పోలీస్ శాఖ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. మోతే పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న షరీఫ్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా తేలడంతో శాఖాపరంగా తీవ్రంగా పరిగణించి ఈ చర్యలు చేపట్టారు. మోతే మండల కేంద్రంలోని ఓ వ్యవసాయ భూమిలో పాతిపెట్టిన భార్యాభర్తల మృతదేహాల ఘటనపై మోతే పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో పోలీసులు సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారాన్ని సేకరించి దర్యాప్తును వేగవంతం చేశారు. నేరం జరిగిన 24 గంటల్లోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్ ప్రధాన నిందితుడిగా తేలడంతో అతను ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ హత్య వంటి తీవ్ర నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్ననేపథ్యంలో షరీఫ్‌పై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఉద్యోగం నుంచి శాశ్వతంగా డిస్మిస్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు కేసు...**

కేసులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లను కూడా నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తును మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు డీఎస్పీని దర్యాప్తు అధికారిగా నియమించారు. నిందితులకు త్వరగా కఠిన శిక్ష పడేలా ఆధారాలను సేకరించి, కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారణ జరిగేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

**బాధిత కుటుంబానికి పరిహారం..**

హత్యకు గురైన వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని తెలిపారు.

**చట్టం ముందు అందరూ సమానమే...**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా సొంత శాఖకు చెందిన వారైనా ఉపేక్షించేది లేదని జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని, చట్టం ముందు అందరూ సమానులేనని ఈ చర్య ద్వారా ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ పెండింగ్ స్కాలర్షిప్‌ను వెంటనే విడుదల చేయాలి

ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ ఆగష్టు 22(సింగిడి):** బీసీ, ఎస్సీ ఎస్టీ పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గిరిజన విద్యార్థి సంఘం, ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . అలాగే ఎస్సీ ఎస్టీ , బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని అన్నారు. విద్యార్థి సంఘాలు చేపడుతున్న న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ పరిహారం ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఆగష్టు 22(సింగిడి):** నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణ , పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఇంజనీరింగ్ ,రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 8 ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ నిధులు విడుదలైనందున, ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడి పరిష్కరించాలని చెప్పారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ. 2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని వెల్లడించారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, ఏ ఎమ్మార్పీ ఎస్ ఈ జె. సాల్మన్ రాజు, తదితరులు హాజరయ్యారు.

# సాగర్ నీళ్లు మా హక్కు.. వెంటనే ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

- రైతులకు అన్యాయం చేస్తే ఉద్యమం తప్పదు
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**నల్గొండ ప్రతినిధి, ఆగష్టు 22(సింగిడి): :** నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత ఉన్నప్పటికీ ఎడమ కాల్వకు సాగునీటిని విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. నల్గొండ జిల్లాకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ద్వారా శ్రీశైలం నీటిని తరలించుకుపోతున్నప్పటికీ తెలంగాణకు చెందిన జిల్లా మంత్రులు స్పందించడం లేదని జగదీష్ రెడ్డి విమర్శించారు. శ్రీశైలానికి వరద వస్తున్న సమయంలో నీరు ఎటువైపు వెళ్తుందో అందరికీ తెలుసని, పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపు విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. సాగర్‌లో నీటి మట్టం తక్కువగా ఉన్న సందర్భాల్లోనూ రైతులకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. వరుసగా 17 సార్లు సాగునీరు అందించామని, ఎడమ కాల్వ పరిధిలోని లిఫ్ట్‌లకు కూడా నీటిని అందించామని తెలిపారు. నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు నీటిని విడుదల చేయడం లేదో జిల్లా మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా జిల్లా ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలపై స్పందించాలని ఆయన కోరారు. పదవుల భయంతో ఆంధ్రప్రదేశ్‌కు లొంగిపోయారని తాను ఆరోపిస్తున్నానని, వారి నిర్లక్ష్యం వల్ల సాగర్ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఇప్పటివరకు 148 టీఎంసీల నీటిని తరలించుకుపోయారని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఇది ఎల్‌నినో కారణంగా వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం నీటి విషయంలో అనుసరిస్తున్న విధానాల వల్ల ఏర్పడిన పరిస్థితి అని విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, నల్లగొండ జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, హుజూర్‌నగర్ ఇన్‌చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

విటమిన్ సి అనేది శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం, ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# విటమిన్ సి వినియోగం...






**విటమిన్ సి, లేదా ఆస్కార్బిక్ ఆమ్లం, ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మరియు అనేక శారీరక ప్రక్రియలకు అవసరమైన పోషకం. శరీరం దీనిని స్వంతంగా ఉత్పత్తి చేయలేదు కాబట్టి, మనం తీసుకునే ఆహారం ద్వారా లేదా సప్లిమెంట్ల ద్వారా దీనిని పొందాలి.**

విటమిన్ సి విస్తృత ప్రయోజనాలలో... రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, వాటి పనితీరును కూడా మెరుగు పరుస్తుంది. ఇవి శరీరంలోకి ప్రవేశించే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయ పడతాయి. అంతే కాకుండా, విటమిన్ సి యాంటీబాడీల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లను గుర్తించి నాశనం చేస్తాయి.

కాలాజెన్ ఉత్పత్తిలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. కాలాజెన్ అనేది చర్మం, ఎముకలు, కండరాలు, రక్త నాళాలు, ఇతర కణ జాలాలను కలిపి ఉంచే ఒక ప్రోటీన్. గాయాలు త్వరగా మానడానికి మరియు కొత్త కణజాలం ఏర్పడటానికి ఇది చాలా అవసరం. విటమిన్ సి రక్తపోటును తగ్గించడంలో సహాయ పడుతుంది. రక్త నాళాల పనితీరును మెరుగు పరుస్తుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా కొంత పాత్ర పోషిస్తుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ కావడం వల్ల, ఇది శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తుంది. ఈ ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణ మవుతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని సూచిస్తున్నాయి.

విటమిన్ సి మెదడు పనితీరుకు కూడా అవసరం. ఇది న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితి, అభిజ్ఞా పనితీరును ప్రభావితం చేస్తాయి. కొన్ని పరిశోధనలు విటమిన్ సి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగు పరచడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి.

వయస్సు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యల్లో మచ్చల క్షీణత ఒకటి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి, ఈ సమస్యను నివారించడంలో లేదా ఆలస్యం చేయడంలో సహాయ పడుతుంది.

కొన్ని అధ్యయనాలు విటమిన్ సి ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలలో. ఇది శ్వాస నాళాల్లోని వాపును తగ్గించడంలో సహాయ పడుతుంది.

విటమిన్ సి లోపం వల్ల స్కర్వీ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, స్వల్పకాలిక లోపం కూడా అలసట, బలహీనత, చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆహారంలో తగినంత విటమిన్ సి లేకపోవడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది, దీని వలన తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది.

విటమిన్ సి పుష్కలంగా లభించే ఆహారాలు చాలా ఉన్నాయి. నారింజ, నిమ్మ, ద్రాక్షపండు, బత్తాయి, బెర్రీలు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్రోకలీ, క్యాప్సికం (ముఖ్యంగా ఎరుపు మరియు పసుపు), బంగాళా దుంపలు, టమోటాలు, పాలకూర, క్యాబేజీ, కివి, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ.

విటమిన్ సి నీటిలో కరిగే విటమిన్ కాబట్టి, వంట చేసేటప్పుడు కొంత మొత్తం కోల్పోయే అవకాశం ఉంది. అందువల్ల, పండ్లను కూరగాయలను పచ్చిగా తినడం లేదా తక్కువ నీటిలో తక్కువ సమయం ఉడికించడం మంచిది.

జాతీయ విటమిన్ సి దినోత్సవం మన ఆరోగ్యానికి ఈ ముఖ్యమైన పోషకం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి కణజాల మరమ్మత్తు వరకు అనేక కీలకమైన విధులను నిర్వహిస్తుంది. మన ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు కూరగాయలను చేర్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన మరియు శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఈ రోజున, విటమిన్ సి ప్రయోజనాలను గుర్తించి, మన రోజువారీ ఆహారంలో దానిని చేర్చుకోవడానికి ప్రయత్నిద్దాం.

## స్టాక్ మార్కెట్
Stock Market



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. బుధవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో భారీ నష్టాలను మూటగట్టుకున్న సూచీలు.. నేడు కోలుకున్నాయి. ముఖ్యంగా రియాలిటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, పీఎస్‌యూ బ్యాంక్ స్టాక్స్ రాణించడం సూచీలకు కలిసొచ్చింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్, నిఫ్టీ మిడ్‌క్యాప్ షేర్లు ఒకటిన్నర శాతం మేర రాణించాయి.

సెన్సెక్స్ ఉదయం 76,576.14 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,503.60) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో దాదాపు 800 పాయింట్ల లాభంతో 77,326.65 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 238.22 పాయింట్ల లాభంతో 76,741.82 వద్ద ముగిసింది. నిఫ్టీ 80.75 పాయింట్ల లాభంతో 23,962.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.40గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండిగో, ఎటర్నల్ షేర్లు రాణించాయి. ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 78.10 డాలర్లుగా ఉండగా.. బంగారం 4104 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## పీఎఫ్ రూల్స్ మారాయ్..

దేశంలో ఎక్కడినుంచైనా సరే.. నేరుగా అకౌంట్లోకి నగదు..

**ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) ఖాతాదారులకు మరో గుడ్ న్యూస్. కేంద్రం కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా కీలక ప్రకటన చేశారు. ఈపీఎఫ్‌వో సేవలు వేగంగా అందించేందుకు ఒక సెంట్రలైజ్డ్ ఐటీ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని వల్ల అన్ని రాష్ట్రాల్లో ఉండే ప్రాంతీయ కార్యాలయాల్లోని సభ్యుల రికార్డులన్నీ సైంట్రలైజ్డ్ జాతీయ డేటాబేస్‌లోకి తీసుకువచ్చారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా పీఎఫ్ క్లెయిమ్స్, వడ్డీ జమ వేగంగా ప్రాసెస్ అవుతాయి.**



2025-26 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం చొప్పున ఈపీఎఫ్ఓ వడ్డీని జమ చేస్తోంది. జూలై 15వ తేదీ నాటికి 34 కోట్ల మంది ఖాతాదారులకు అందించనున్నారు. తొలిసారిగా ఆటో ప్రాసెస్ విధానంలో వడ్డీ జమ చేస్తున్నారు. ఇక రూ. 5 లక్షల్లోపు క్లెయిమ్స్‌ను పేపర్ లెస్ విధానంలో ఆటో సెటిల్‌మెంట్ చేయనున్నారు. సెటిల్‌మెంట్ జరిగిన రోజే సభ్యుని బ్యాంకు ఖాతాకు డబ్బు బదిలీ అవుతుంది. మూడు రోజుల్లో క్లెయిమ్స్ సెటిల్ అవుతుంది. ఇక కొత్త ఐటీ వ్యవస్థ ద్వారా మరో పెద్ద మార్పు కూడా అమల్లోకి తెచ్చారు. ఈపీఎస్ పెన్షనర్లు ఇక నుంచి ఏ పీఎఫ్ కార్యాలయం నుంచైనా సేవలు పొందవచ్చు. అలాగే లైఫ్ సర్టిఫికేట్లను ఏ కార్యాలయం నుంచి అయినా సమర్పించవచ్చు. దేశంలో ఎక్కడైనా తమ బ్యాంకు ఖాతా ద్వారా పెన్షన్ పొందవచ్చు. ఇంతకుముందు తమ పీఎఫ్ అకౌంట్ పరిధిలోని బ్రాంచ్ కార్యాలయం నుండి తమ పెన్షన్‌ను అందుకునేవారు. ఇప్పుడు దేశంలో ఎక్కడినుంచైనా పొందవచ్చు ఇక తుది పీఎఫ్ సెటిల్‌మెంట్‌లో ఇప్పుడు చెల్లింపు ఆమోదం తేదీ వరకు వడ్డీని లెక్కిస్తారు. ఇంతకుముందు వడ్డీని కేవలం గత నెల చివరి రోజు వరకు మాత్రమే లెక్కించేవారు. కానీ ఇప్పుడు రూల్స్ మార్చారు. ఇక నుంచి ఉద్యోగాలు మారినప్పుడు ఆధార్‌తో లింక్ అయిన ఖూచీలు ఉన్నాఖీ ఖాతాలు ఆటోమేటిక్‌గా కొత్త కంపెనీకి బదిలీ అవుతాయి. పెన్షన్ అర్హత కోసంసర్వీస్ హిస్టరీ కూడా ఆటోమేటిక్‌గా బదిలీ చేయబడుతుంది. గతంలో ఇందుకోసం పీఎఫ్ ఖాతాదారులు రిక్వెస్ట్ పెట్టాల్సి వచ్చేది. అలాగే పీఎఫ్ కార్యాలయం నుండి ఆమోదం అవసరమయ్యేది. ఇప్పుడు ఎలాంటి క్లెయిమ్ దాఖలు చేయకుండానే ఆటోమేటిక్‌గా ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి బదిలీ అవుతాయి. ఇక ఇప్పటినుంచి క్లెయిమ్‌లు దాఖలు చేసేటప్పుడు సభ్యులకు వారి విత్‌డ్రాయల్ పరిమితి గురించి సమాచారం తెలియచేస్తుంది. దీని ద్వారా క్లెయిమ్స్ తిరస్కరణలు అనేవి తగ్గనున్నాయి. అలాగే విత్ డ్రాయల్స్‌కు సంబంధించి ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందిస్తారు.

## నిస్సాన్ నుంచి టెక్టాన్ SUV.. ధర రూ.10.49 లక్షలు

**మిడ్ సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని తీవ్రతరం చేస్తూ నిస్సాన్ ఇండియా టెక్టాన్ ఎస్‌యూవీని దేశీయ మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ధర రూ.10.49 లక్షల నుంచి (ఎక్స్‌షోరూమ్) ప్రారంభమవుతుంది. బుకింగ్‌లు ప్రారంభమయ్యాయని, జులై 20 నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయని కంపెనీ తెలిపింది. బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్‌ను తన కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు కంపెనీ ఈ సందర్భంగా ప్రకటించింది.**




నిస్సాన్ టెక్టాన్‌లో 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఇచ్చారు. ఇది 100 హెచ్‌పీ పవర్‌ను, 166 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 1.3 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 163 హెచ్‌పీ పవర్‌ను, 280 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. 6 స్పీడ్ మాన్యువల్, 7 స్పీడ్ డీసీటీ (1.3 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌కు)తో వస్తోంది. 1.0 లీటర్ ఇంజిన్ కలిగిన మోడల్ లీటరుకు 19.4 కిలోమీటర్లు, 1.3 లీటర్ ఇంజిన్ లీటరుకు 18.5 కిలోమీటర్లు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది.

ఇంటీరియర్ పరంగా చూస్తే లోపల 10.1 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఇచ్చారు. వైర్‌లెస్ ఛార్జర్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, డ్యూయల్ జోన్ ఏసీ కంట్రోల్, పనోరమిక్ సన్‌రూఫ్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి సదుపాయాలు ఉన్నాయి. నిస్సాన్ టెక్టాన్‌లో ఎల్ఈడీ హెడ్‌లైట్స్, సి- ఆకారంలో డీఆర్ఎల్స్ ఉన్నాయి. 18 అంగుళాల అల్లాయ్ వీల్స్ ఇచ్చారు. ఆరు మోనోటోన్, ఐదు డ్యూయల్ టోన్ సహా 11 పెయింట్ స్కీమ్ ఆప్షన్లలో లభిస్తుంది.

భారత సేఫ్టీ రేటింగ్ ఏజెన్సీ అయిన బీఎన్‌క్యాప్ నుంచి ఫైవ్‌స్టార్ రేటింగ్ పొందిన ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు ఉన్నాయి. ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్, టీపీఎంఎస్, 360 డిగ్రీ కెమెరా వంటివి ఉన్నాయి. లేన్ కీప్ అసిస్ట్, బ్లైండ్ స్పాట్ మానిటరింగ్ వంటి ాణాూూా ఫీచర్లు ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న రెనో డస్టర్, టాటా సియారా, మారుతీ సుజుకీ విక్టోరిస్, టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్, హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్ వంటి మోడళ్లకు గట్టి పోటీ ఇవ్వనుంది.


## తక్కువ స్థలంలోనే హైడ్రాలిక్ హోమ్ లిఫ్టులు




**హైదరాబాద్‌బ్యూరో (సింగిడి):** పాత ఇళ్లలో కూడా తక్కువ సివిల్ మార్పులతో, లోతైన పిట్ లేదా ప్రత్యేక మెషిన్ రూమ్ అవసరం లేకుండా హైడ్రాలిక్ హోమ్ లిఫ్ట్‌లను ఏర్పాటు చేసే సరికొత్త సేవ లను హైదరాబాద్‌కు చెందిన క్యూబ్ ఎలివేటర్స్ ప్రారంభించింది. ఇటలీకి చెందిన హైడ్రానిక్ లిఫ్ట్ ఎస్‌పీఏ భాగస్వామ్యంతో 'లిఫ్ట్ ది అన్-లిఫ్టెడ్' పేరుతో ఈ సేవలను అందుబాటు లోకి తీసుకొచ్చింది. సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్‌లో ఇప్పటికే 200కు పైగా హోమ్ లిఫ్ట్‌లను విజయవం తంగా ఏర్పాటు చేయగా, మరో 100కు పైగా ఇన్‌స్టాలేషన్లు కొనసాగుతున్నాయి. ఈ లిఫ్ట్‌లు భారత జాతీయ భద్రతా ప్రమాణం ఐ ఎస్ 17900కు అనుగుణంగా రూపొందించినట్లు వెల్లడించింది. ప్రపంచ స్థాయి ఇటాలియన్ సాంకేతికతను సరసమైన ధరల్లో భారతీయ కుటుంబాలకు అందిం చడమే తమ లక్ష్యమని క్యూబ్ ఎలివే టర్స్ సీఈఓ అవినాష్ చల్లా తెలిపారు.

## టీసీఎస్ లాభం రూ.13,349 కోట్లు..

**ముంబయి:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఒజూ) త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4.61 శాతం వృద్ధితో రూ. 13,349 కోట్ల నికర లాభాన్ని నమోదైనట్లు రెగ్యులేటరీ పేర్కొంది. గతేడాది ఇదే సమయంలో కంపెనీ లాభం రూ. 12,760 కోట్లుగా నమోదైంది.



కంపెనీ ఆదాయం రూ. 70,698 కోట్ల నుంచి 14 శాతం వృద్ధితో రూ. 72,275 కోట్లకు పెరిగింది. తొలి త్రైమాసికానికి గానూ ఒక్కో షేరుకు రూ. 12 చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. జులై 15ను రికార్డు డేట్‌గా ప్రకటించింది. గడిచిన మూడు నెలల్లో కంపెనీలోఉద్యోగుల సంఖ్య 9,200 పెరిగింది. టీసీఎస్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,93,798కి చేరింది. ఫలితాల నేపథ్యంలో టీసీఎస్ షేరు విలువ బీఎస్ఈలో 0.52 శాతం క్షీణించి రూ. 2047.75కు చేరింది.

"భౌగోళిక రాజకీయ, స్థూల ఆర్థిక ప్రతికూలతలు ఉన్నా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మెరుగైన వృద్ధిని సాధించాం. గడిచిన త్రైమాసికంలో ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఎస్‌కేఎఫ్‌తో ప్రతిష్టాత్మక ఒప్పందం కుదుర్చు కున్నాం. అదే సమయంలో 9.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 90,711 కోట్లు) విలువైన బలమైన ఆర్డర్ బుక్ నమోదు చేశాం. కీలక ఆదాయ విభాగాల్లో క్లయింట్‌లను చేర్చుకుంటూ ఏఐ వ్యాపారాన్ని 2.6 బిలియన్ డాలర్ల స్థాయికి చేర్చాం. ఏఐ, ఆధునికీకరణ, సైబర్‌సెక్యూరిటీ, సావరిన్ క్లౌడ్, ప్లాట్‌ఫారమ్ సింప్లిఫికేషన్‌లో పెట్టుబడుల వల్ల ఆర్డర్లు వస్తున్నాయి" అని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ కృతి వాసన్ పేర్కొన్నారు

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 23-8-2026

# జై రామ్ తండా బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సీతక్కకి వినతి



**నిర్మల్ ప్రతినిధి/మామడ,(సింగిడి):** మామడ మండలం జైరం తాండాకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పంచాయతీరాజ్ ఌ గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరా సహా), మహిళా ఌ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క కి వినతిపత్రం అందజేశారు. జైరం తాండా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి, బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే తాండా ప్రజల రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

# సుస్థిర భవిష్యత్తుకే 'సస్టెయిన్‌ఎక్స్ 2026'

**హైదరాబాద్‌లో ఘనంగా టీఎఫ్ఎంసీ వార్షిక సదస్సు**
**జ్యోతి ప్రజ్వలన చేసిన తెలంగాణ ఐటి జాయింట్ సెక్రెటరీ అనుదీప్ దురిశెట్టి**




**రాజేంద్రనగర్, (సింగిడి):** స్థిరమైన అభివృద్ధి, బాధ్యతాయుత నాయకత్వం, భవిష్యత్‌కు సిద్ధమైన సంస్థల నిర్మాణమే ధ్యేయంగా నిర్వహించిన 'సస్టెయిన్‌ఎక్స్ – 2026' వార్షిక సదస్సు హైదరాబాద్ వట్టినాగులపల్లి లో ఘనంగా జరిగింది. తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ఉన్నతాధికారులు, సామాజిక రంగ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో ప్రతినిధుల నమోదు, జాతీయ గీతాలాపన, సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. టీఎఫ్ఎంసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాథల సత్యనారాయణ స్ఫూర్తిదాయక ప్రసంగంతో సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'జీసీసీ కాన్‌క్లేవ్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సెషన్‌లో తెలంగాణ ఐటీ జాయింట్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి అనుదీప్ దురిశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. హైదరాబాద్ మౌలిక వసతుల భవిష్యత్తు, అభివృద్ధిలో భాగస్వామ్యుల పాత్రను ఆయన విశ్లేషించారు. అలాగే 'ప్రొక్యూర్‌మెంట్ కాన్‌క్లేవ్'లో సుస్థిర కొనుగోళ్లు, మౌలిక వసతుల స్థిరత్వంపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఆరోగ్యం, హెచ్‌ఆర్, సీఎస్ఆర్ రంగాలు సాంకేతికత, ఆరోగ్యం, సామాజిక బాధ్యతలకు ప్రాధాన్యమిచ్చారు. సినీ నటుడు డాక్టర్ భద్రం, వైద్య నిపుణులతో కలిసి నిర్వహించిన 'వన్ లైఫ్' సంభాషణ ఆకట్టుకుంది. హెచ్‌ఆర్ కాన్‌క్లేవ్‌లో భవిష్యత్ కార్యాలయాల రూపకల్పనపై, టీఎక్స్, కిమ్స్ హాస్పిటల్స్ ప్రతినిధులతో హెల్త్‌కేర్ లీడర్‌షిప్‌పై ప్రత్యేక చర్చలు జరిగాయి. సీఎస్ఆర్ కాన్‌క్లేవ్‌లో సర్వేజన ఫౌండేషన్ కార్యక్రమాలతో పాటు, టీఎఫ్ఎంసీ కేర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సపోర్ట్ ది గర్ల్ చైల్డ్' ప్రోగ్రామ్ అందరినీ ఆకట్టుకుంది. యాదాద్రి, పోచంపల్లి ప్రాంతాలను సుస్థిర పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాలపై ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చారు.

**పురస్కారాల ప్రదానం – సాంస్కృతిక ముగింపు**

సాయంత్రం లాయిడ్స్ సంస్థ ప్రతినిధి ఎలిజబెత్ ప్రసంగించారు. సేవల్లో ప్రతిభ కనబరిచిన జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు 'సివిక్ ఎక్సలెన్స్ అవార్డులు' ప్రదానం చేశారు. ముగింపు వేడుకల్లో వ్యాపార ప్రదర్శనలు, నెట్‌వర్కింగ్ జోన్లు, ఫ్యూజన్ డాన్స్ ప్రదర్శనలు అలరించాయి. పరిశ్రమ, సాంకేతికత, ఆరోగ్యం, సీఎస్ఆర్, పౌర సేవలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సుస్థిర ఆలోచనలను కార్యాచరణ రూపంలోకి మార్చడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు.

# 23 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం




**మంచిర్యాల, (సింగిడి):** ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఎంఎస్ మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు చెల్ల విక్రమ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత జేఏసీ సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నస్పూర్ సీసీసీలోని ఎంఆర్ఓ సంతోష్‌కు ఆటో కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెల్ల విక్రమ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం రూ. 1,000 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి ఆటో కార్మికుడికి ఏటా రూ. 15 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు 33 నెలలు కావస్తున్నందున ఇప్పటివరకు రావాల్సిన రూ. 36 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని కోరారు.

**మృతుల కుటుంబాలకు అండగా నిలవాలి**

ప్రమాదాలు, ఇతర కారణాలతో మృతి చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని కోరారు. ప్రభుత్వం తీసుకురానున్న ఈవీ ఆటోల నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాపిడో వంటి ప్రైవేటు సంస్థల ఆధారంగా కాకుండా ప్రభుత్వం స్వయంగా నూతన యాప్ రూపొందించి ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా ఆటో ఐక్య సంఘాల ఆధ్వర్యంలో బంద్‌లో పాల్గొంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరె వెంకటేష్, నస్పూర్ టౌన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు పులి రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీకి కొత్త సారథ్యం

**వై.వి.రావు అధ్యక్షుడిగా కడారి సునీల్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక**



**సుల్తానాబాద్, (సింగిడి):** ఏఐటీయూసీ పెద్ద పల్లి జిల్లా నాలుగో మహా సభ ల్లో నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నర హరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన మహాసభల సంద ర్భంగా రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కామ్రేడ్ బాలరా జు నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షు డిగా కామ్రేడ్ వై. వి. రావు, ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కడారి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కా మ్రేడ్ పూసల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కే. రాజారత్నం, జూపాక రామ చందర్, సహాయ కార్య దర్శులుగా నాంసాని శం కర్, శనిగరపు చంద్రశేఖర్, నూనేటి రాధమ్మ, కో శాధికారిగా రెడ్డపాక లక్ష్మణ్ ఎన్నికైనట్లు బాలరా జు తెలిపారు. మహాసభలో మొత్తం 35 మంది కౌన్సిల్ సభ్యులు, 17 మంది కార్యవర్గ సభ్యులు, 9 మంది ఆఫీస్ బేరర్స్‌తో జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేసిన ట్లు వెల్లడించారు. కార్మికుల హ క్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నూ తన కమిటీ సమష్టిగా పనిచేయాలని నాయకు లు పిలుపుని చ్చారు. తనను మరోసారి జిల్లా ప్ర ధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నం దుకు కడారి సునీల్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికకు సహక రించిన రాష్ట్ర నాయకత్వంతో పాటు ప్రతి ఒక్కరికీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# 'శక్తి'తో బీటెక్ అవకాశం కోల్పోతాం!

**జీవో 97 రద్దు చేయాలని**
**కిట్స్ పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన**



**కోదాడ, (సింగిడి)::** 'శక్తి' పథకం పేరుతో పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని నిరసి స్తూ కోదాడ పట్టణానికి చెందిన కిట్స్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. కళా శాల ఎదుట పెద్ద సంఖ్యలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేసి, జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తే డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు బీటెక్‌లో నేరుగా రెండో సంవత్సరంలో చేరే లేటరల్ ఎంట్రీ విధానానికి స్వస్తి పలికే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో తమ ఉన్నత విద్య, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు, సాంకేతిక విద్యా నిపుణులతో విస్తృతంగా చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. వేలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విలీన ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో డిప్లొమా విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పిడీఎస్‌యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి




**నల్లగొండ ప్రతినిధి (సింగిడి):** సెప్టెంబర్ 1, 2న నల్గొండలో జరిగే పి. డీ. ఎస్. యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి. డీ. ఎస్. యూ రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు లు అన్నారు. శుక్రవారం నల్గొండ లోని శ్రామిక భవన్ లో ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు లు మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఎంపికైన విద్యార్థి ప్రతినిధులు, ప్రొఫెసర్లు, టీచర్లు, మేధావులు విద్యారంగ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. ఈ రాష్ట్ర క్లాసులను జి. వెంకటేశ్వర్లు సీనియర్ అడ్వకేట్ ప్రారంభిస్తారని, పి. డీ. ఎస్. యూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జార్జి రెడ్డి మిత్రుడు బి ప్రదీప్, సాదినేని వెంకటేశ్వరరావు పి. డీ. ఎస్. యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ ఏ వినాయక్ రెడ్డి, అవినా పి. డీ. ఎస్. యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, ఎం శ్రీనివాస్, పి. డీ. ఎస్. యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, జీడి సారయ్య భారత నాస్తిక సమాజం తదితరులు వివిధ అంశాలపై క్లాసులు బోధిస్తారన్నారు. సమాజం మానవీయ విలువలు పడిపోయి సంక్షోభంలో ఉందన్నారు. విద్యార్థులకు సామాజిక స్పృహ లేకపోవడం వల్ల అశ్లీల సాహిత్యం, గంజా యి మత్తు పదార్థాలకు అలవాటై ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. వీటిని కట్టడి చేయా ల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నా యన్నారు. మరోవైపు పాలకుల విద్యారంగ వ్యతిరేక విధానాలతోని విద్య సరుకుగా మారుతుంది అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి నేడు లేదన్నారు. లక్షల రూపాయలు చెల్లిస్తేనే చదువు దొరికే దుస్థితి నేడు నెలకొంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా కార్పొరేటీక రణకు పాల్పడుతుంద న్నారు. పేపర్ లీకేజీ అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలో విద్యార్థులు వీరోచిత పోరాటం వల్లనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో విద్యార్థి ఉద్యమాలు వెల్లువ లాగా వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్ స్కాలర్షిప్ లను విడుదల చేయలేదన్నారు. పాఠశాలల మూసివేతకు గురి చేస్తూ తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు పోరాడుతుంటే కనీసం స్పందించకుండా పోలీసులను పెట్టి నిర్బంధం ప్రయోగిస్తుం దన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను అన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సామాజిక స్పృహ అందించడానికి, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని కోరారు. పి. డీ. ఎస్. యూ జిల్లా కార్యదర్శి కామల్ల సంజయ్, జిల్లా నాయకులు అంబటి శ్రీనాద్, మోజెస్, చరణ్, గోపి, శశికుమార్, వేణు గోపాల్, నాగరాజు, జితిన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయానికి మరింత చేరువ..!

**నేడు మందమర్రి, బెల్లంపల్లిలో కోర్టులు ప్రారంభం**



**మంచిర్యాల, (సింగిడి):** న్యాయం కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితికి ఇక తెరపడనుంది. కోర్టు సేవలు స్థానికంగానే అందుబాటు లోకి రావడంతో మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాల ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కానున్నాయి. కేసులు, న్యాయపరమైన వ్యవహారాల కోసం సమయం, డబ్బు వెచ్చించి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది. ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో జిల్లాలో న్యాయ వ్యవస్థను మరింత విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాల్లో నూతన కోర్టులను శనివారం ప్రారంభించ నున్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమాపాక చేతుల మీదుగా కోర్టుల ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ క్రమంలో జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మొక్కను అందజేశారు.

**మందమర్రిలో ఉదయం ప్రారంభం...**

శనివారం ఉదయం 9. 30 గంటలకు మందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్–కమ్–జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును ప్రారంభించనున్నారు. కోర్టు అందుబాటులోకి రావడంతో మందమర్రి పరిసర ప్రాంతాల ప్రజలకు న్యాయపరమైన సేవలు స్థానికంగానే అందే అవకాశం ఏర్పడనుంది.

**బెల్లంపల్లిలో మధ్యాహ్నం..**

శనివారం మధ్యాహ్నం 12 గంటలకు బెల్లంపల్లి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని ప్రారంభించనున్నారు. ఇప్పటికే న్యాయ సేవల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడుతున్న ప్రజలకు ఈ కోర్టు అందుబాటులోకి రావడం ఎంతో ఉపయుక్తంగా మారనుంది. న్యాయం కోసం ఎదురుచూసే సామాన్యుడికి అది ఒక భరోసా. కేసు విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన కుటుంబాలకు ప్రయాణ ఖర్చులు, సమయం, ఇతర ఇబ్బందులు భారంగా మారుతుంటాయి. స్థానికంగా కోర్టులు అందుబాటులోకి రావడంతో ఈ సమస్యలకు కొంత ఉపశమనం లభించనుంది. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారులు, మహిళలు, వృద్ధులు, రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారులు తదితరులకు స్థానిక కోర్టుల ఏర్పాటు ప్రయోజనకరంగా ఉండనుంది. ఒక కేసు కోసం పదేపదే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గితే కుటుంబాలపై పడే ఆర్థిక, మానసిక భారం కూడా తగ్గే అవకాశం ఉంది.

**న్యాయ సేవల విస్తరణకు మరో అడుగు**

మందమర్రి, బెల్లంపల్లిలో కోర్టుల ప్రారంభంతో జిల్లాలో న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయి. న్యాయం అందుకోవడం ప్రతి పౌరుడి హక్కు అన్న భావ–నకు అనుగుణంగా స్థానికంగా న్యాయస్థానాల అందుబాటులోకి రావడం కీలక ముందడుగుగా భావిస్తున్నారు. కోర్టుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి న్యాయశాఖ అధికారులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు, స్థానికులు హాజరుకానున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే న్యాయ వ్యవస్థకు ఈ కొత్త కోర్టులు మరింత బలం చేకూర్చనున్నాయి.

# రైతాంగానికి, నిరుద్యోగ యువతకు అండగా ఉంటాం

**ఘనంగా సి వి ఆర్ జయంతి వేడుకలు**
**సిఎన్ ఆర్, సి వి ఆర్ ఆశయాలు కొనసాగిస్తాం**





**నారాయణ పేట ప్రతినిధి, (సింగిడి):** జిల్లా కేంద్రం లో చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి వేడుకలను కుంభం శివకుమార్ రెడ్డి, స్వర్గీయ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి తనయుడు అభిజయ్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటరాగా కొత్తగంజ్ దగ్గర సి వి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సి వి ఆర్ భవన్లో ఏర్పాటు చేసిన జయంతి సభలో పలువురు నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి సేవలను, అలాగే పార్టీ మనుగడ సాగించిన విషయాలను కొనియాడారు. అనంతరం కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాంతీయ అభివృద్ధి, రైతు సంక్షేమం వైద్య–విద్యారంగాల పురోగతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. స్థానిక అభివృద్ధి పనులు, రైతుల సమస్యలు భవిష్యత్ ప్రణాళికలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రైతుల కష్టాలను, ఆకలి మంటలను క్షేత్రస్థాయిలో చూశామని, భూమికి–రైతుకు ఉన్న అనుబంధం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ప్రాజెక్టుల ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించేం దుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మక్తల్–నారాయణ పేట, ధన్వాడ ప్రాంతాల్లో చెరువులను అనుసంధానిస్తూ నీటిని పారించే ప్రణాళికలు వేగవంతం అవుతున్నా యని వెల్లడించారు. రైతులకు భూమి పరిహారం ఇతర హక్కుల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**వైద్య, విద్యారంగాల్లో ముందడుగు**

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, వంద పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణం, మెడికల్ కాలేజ్ భవన పనులు ప్రారంభమైనట్లు వివరించారు.

**రైల్వే లైన్ సాధన..** దశాబ్దాల కల అయిన రైల్వే లైన్ నిర్మాణం కోసం దాదాపు 430 కోట్లకు పైగా నిధులు, క్యాబినెట్ ఆమోదం, భూసేకరణ ప్రక్రియ వేగవంతమైం దని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉపాధి లభించేలా టెక్నికల్ కాలేజీలు, జూనియర్ కాలేజీలు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని మాట ఇచ్చారు.

**సేవా దృక్పథంతో పాలన**

పదవులు అనేది కేవలం అధికారం కోసం కాదని, ప్రజలకు సేవ చేసుకో వడానికి లభించిన ఒక అవకాశమని శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉచిత వైద్య శిబిరాలు, సహాయక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత సమగ్ర వికాసం కోసం, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు శ్రమిస్తామని, సమిష్టిగా కృషి చేసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. సి వి ఆర్ వర్ధంతి సందర్భంగా పెద్దఎత్తున అన్నదానం చేపట్టా రు. కార్యక్రమంలో చిట్టెం అభిజయ్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ సదాశివ రెడ్డి, మాధవరెడ్డి, ఎల్ ఎన్ హరినారాయణ్ భట్టాడ్, కోట్ల రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ రవి కుమార్ యాదవ్, కోట్ల మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ లు, బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజు, జి. సుధాకర్, సలీం, ఈదెప్ప, లిఖి రఘు, చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి అభిమానులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం ఫైర్!

**అధికార పార్టీకి తొత్తులుగా పోలీసు వ్యవస్థ**
**అక్రమ దందాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులచే సమగ్రవిచారణ చేపట్టాలని డిమాండ్**



**కోదాడ, (సింగిడి)::** కోదాడ నియోజకవర్గంలో శాంతి భద్రతలు కరువయ్యాయని, ఇసుక మట్టి గంజాయి ఆర్థిక నేరాలకు అడ్డగా మారిందని, పోలీసులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శాంతి భద్రతల కరవకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి కోదాడ గాంధీ విగ్రహం ఎదుట బీ ఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఆర్థిక దందాలకు సెటిల్మెంట్లకు అడ్డగా మారాయిని తీవ్రంగా విమర్శించారు.. అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్కు రప్పించి బాధితుల నుండి డబ్బులు గుంజుతున్నట్టు బాధితులు బహిరంగంగానే తమ గోడును వెళ్ళబోసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల అండతో అక్రమ ఇసుక మట్టి దంద ఇష్ట రాజ్యాంగ కొనసాగుతున్నప్పటికీ రెవెన్యూ పోలీసు వ్యవస్థ చూడనట్టు వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏమిటో అందరికీ తెలిసిందే అన్నారు... దీంతోపాటు కోదాడ మున్సిపాలిటీ లో పాలకవర్గం లేని సందర్భంలో అధికారులు కమిషన్ల పేరిట లక్షల దండుకున్నట్లు ఆధారాలున్నప్పటికీ ఆమెపై చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ఎమ్మెల్యే కను సన్నలలోనే ఈ అక్రమ దందాలు కొనసాగుతున్నాయని, లేనట్లయితే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పోలీస్ కస్టడీలో దళిత బిడ్డ కర్ల రాజేష్ దుర్మరణం పాలై సంవత్సరం గడుస్తున్నప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోపోవటం వెనుక అధికార పార్టీ నాయకుల వత్తిడి ఉన్నట్టు స్పష్టంగా కనబడుతుంది అన్నారు.. పశువుల అక్రమ రవాణాలో కేసులు లేకుండా చేస్తానని నిందితుడి నుండి 18 లక్షలు స్వాహా చేసిన చోటా అధికార పార్టీ నాయకుడి పై చర్యలు తీసుకోవాలన్నారు.. ఇక పట్టణంలో శాంతిభద్రతలు దయనీయంగా ఉన్నాయని, దొంగతనాలు జరుగుతున్న ప్పటికీ చర్యలు లేవని విమర్శించారు.. ఏకంగా బస్టాండ్ ఎదుటి మేడం కత్తితో పొడిచి చంపటం, గంజాయి విక్రయం కేసులో నిందితుడు పట్టణ పోలీస్ స్టేషన్ నుంచే తప్పించుకోవటం వారి బాధ్యత రాహిత్యాన్ని స్పష్టం చేస్తుందన్నారు. గంజాయి దందాను నిర్వహించడంలో శాంతి భద్రతల పరిరక్షణలో పట్టణ పోలీసులు విఫలమయ్యారని, తక్షణమే పట్టణ సిఐని ఇక్కడి నుండి బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. కోదాడ నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు. ఇసుక మట్టి గంజాయి మాఫియా అధికార పార్టీ నాయకుల సెటిల్మెంట్లు తదితర దందాలపై టాస్క్ ఫోర్స్ అధికారులచే సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. చర్యలు తీసుకోకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్. కె నయీమ్ కౌన్సిలర్ నరేష్ ఉపేందర్ గౌడ్ పిట్టల భాగ్యమ్మ కరీముల్లా బాబా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిజాం వ్యతిరేక పోరాట యోధుడు కందిబండ రంగారావు

## నేడు కందిబండ రంగారావు వర్ధంతి

**నిజాం పాలనలో ఒక ముస్లిం హత్య కేసులో ఇరుక్కున్న ఆయనకు ఉరిశిక్ష పడే ప్రమాదం**




కందిబండ రంగారావు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేసిన కరుడుగట్టిన స్వాతంత్ర్య సమర యోధుడు. ఖమ్మం జిల్లా లోని వైరా మండలం, సిరిపురం (కనకగిరి) గ్రామంలో 1907, సెప్టెంబర్ 26న రంగారావు జన్మించారు. చేయని హత్యకు మరణ శిక్ష విధించబడి, మృత్యువు అంచుల్లోకి వెళ్లి చివరి క్షణంలో, అదృష్ట వశాత్తూ, తల రాత మార్చబడి, తిరిగి స్వేచ్ఛా వాయువులు పీల్చిన అరుదైన స్వాతంత్ర్య సమర యోధుడు కందిబండ రంగారావు.

రంగారావు 1927లో నిజాం కళాశాల నుండి బి. ఏ. డిగ్రీ పూర్తిచేశారు. అలా రంగారావు ఖమ్మం జిల్లాలో ప్రప్రథమ పట్ట భద్రుడుగా గుర్తింపు పొందారు. ప్రజాసేవ చేయాలని భావించి, అందుకు అనువైనదిగా ఎంచి సిరిపురం గ్రామంలోనే స్థిరపడ్డారు. వంశపారం పర్యంగా వస్తున్న గ్రామాధికారి వృత్తిలో, గ్రామ కరణంగా అధికారిక విధులను నిర్వర్తిస్తూండే వారు. గ్రామ సర్పంచ్‌గా వైరా పంచాయతీ సమితి ఉపాధ్యక్షులుగా, తెలంగాణ గ్రామాధికారుల సంఘం అధ్యక్షులుగా ఆయన పనిచేసారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రంగారావు మాత్రమే కాదు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులంతా పాల్గొని పోలీసుల లాఠీ దెబ్బలు తినటమే కాకుండా జైలు శిక్షలను కూడా అనుభవించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రంగారావు తీవ్ర పోరాటం చేసారు. ఆ సమయంలో ఉప్పల మడక గ్రామానికి చెందిన ఇబ్రహిం అనే ముస్లిం వ్యక్తిని హత్య చేసారనే ఆరోపణ చోటు చేసుకుంది. అందుకు ఆయన అరెస్టయ్యారు.

నేరం చేశారని ఆఖరుకు రంగారావును ఉరికూడా తీస్తారని వార్త దావానలంలా వ్యాపించింది. ఆ వార్తను నమ్మిన ఆయన కుటుంబ సభ్యులు చేసేది లేక, ఉరి శిక్ష ఖాయమని నమ్మి, అంత్య క్రియలకు కూడా సిద్ధపడ్డారు. ఆయన పార్థివ శరీరాన్ని తీసుకొద్దామని వరంగల్ సెంట్రల్ జైలుకు వెళ్లినప్పుడు ఆయనను ఉరి తీయ లేదని, ఆయన బ్రతికే ఉన్నారని తెలిసింది. ఉరి తీయడానికి తీసుకెళ్లే ముందు నిజాం ప్రభుత్వంలో హోంశాఖ కార్య దర్శిగా పనిచేస్తున్న ఆయన క్లాస్‌మేట్ డా. అహ్మద్ తన మిత్రుడిని ఉరి తీయ కుండా అడ్డుకున్నట్టు తెలుసు కుని సంతోషించారు. హత్య కేసులో, విచారణలో హతుని భార్య తన భర్తను రంగారావు హత్య చేయ లేదని సాక్ష్యం ఇవ్వడంతో బతికి బయట పడ్డారు. ఆరునెలల తర్వాత వరంగల్ సెంట్రల్ జైలు నుండి రంగారావు విడుదల అయినారు. రంగారావు తన స్వగ్రామమైన సిరిపురంలో 1987, ఆగష్టు 23వ తేదీన మరణించారు.

నుంచి మరొక ముస్లిం అది కూడా ఒక యువతి, హతుని భార్య మానవత్వంతో సాక్ష్యం చెప్పి, ప్రాణ భిక్ష పెట్టిన అరుదైన సంఘటన ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ విశేషం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 23-8-2026

సత్వర న్యాయం అందించడంలో న్యాయ,పోలీస్ వ్యవస్థల మధ్య

# సమన్వయంతో కేసులు పరిష్కరించాలి

## ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పి.వసంత్

**నల్లగొండ ప్రతినిధి (సింగిడి):** వివిధ కేసులలో సత్వర న్యాయం అందించడంలో న్యాయ, పోలీసు వ్యవస్థల మధ్య సమన్వయం, సహకారం అవసరమని ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ పి .వసంత్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో కేసుల పరిష్కారంలో న్యాయ, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంపై నిర్వహించిన జిల్లా స్థాయి కో–ఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఒక నాణేనికి ఇరువైపులా ఉన్నట్లుగానే వివిధ కేసుల పరిష్కారంలో న్యాయ, పోలీస్ వ్యవస్థలు ఉంటాయని అన్నారు. కేసుల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేసేందుకు న్యాయ, పోలీస్ వ్యవస్థల మధ్య సరైన సమన్వయం అవసరమని , వివిధ కేసుల పరిష్కారంలో ప్రత్యేకించి కష్టతరమైన కేసుల పరిష్కారంలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించడంలో పోలీస్ సహకారం అవసరమన్నారు. వాటిని ఎలా అధిగమించాలో అలాంటి కేసులలో సరైన న్యాయం అందించేందుకు సమన్వయం అవసరమని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్య కేసును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నేతృత్వంలో జిల్లా పోలీసులు సమర్థవంతంగా ఛేదించి నిందితులను త్వరగా పట్టుకోవడాన్ని జిల్లా జడ్జి అభినందించారు.



జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రిమినల్, అండర్ ట్రయల్, ఎన్ బి డబ్ల్యూ కేసుల సత్వర పరిష్కారంలో పోలీస్, న్యాయ,రెవెన్యూ శాఖల సమన్వయం ఎంతో అవసరమన్నారు. న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో జిల్లా యంత్రాంగం తరపున న్యావ్యవస్థకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ వివిధ రకాల కేసుల పరిష్కారంలో సాంకేతికత వినియోగం, అమలు ఎంతో అవసరమని ,అంతేకాక వివిధ కేసులలో న్యాయం అందించడంలో న్యాయవ్యవస్థ సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు . జిల్లాలో పోలీస్ శాఖ తోపాటు, అన్ని శాఖల సమన్వయంతో కేసుల పరిష్కారానికి పోలీస్ శాఖ తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా ఈ –సాక్ష్యం, ఖచ్చితమైన ఆధారాల సేకరణ, ఎఫ్ఐఆర్ వినియోగం, ఈ – సమన్లు తదితర విషయాలలో సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. అదనపు జడ్జి కె. కవిత మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో ప్రత్యక్షంగా ఎదురయ్యే సమస్యలను చర్చించేందుకు, పరిష్కరించేందుకు సమన్వయ సమావేశం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. ప్రత్యేకించి నాన్ వెలబుల్ వారెంట్ కేసుల పరిష్కారంలో ఇది అవసరమని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎన్ బి డబ్ల్యు కేసులను అత్యంత ప్రాధాన్యత కింద తీసుకోవాల్సిన అవసరం ఉందని, పాత కేసుల పరిష్కారంలో గుర్తింపు, పరిశీలన, అమలు, నివేదిక, సమీక్ష పద్ధతులు బాగా ఉపయోగపడతాయని అన్నారు. వివిధ కేసుల పరిష్కారాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకొని సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్, న్యాయ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు .

# వాసిరెడ్డి మురళికి ఘన స్వాగతం

**చుంచుపల్లి, (సింగిడి):** విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్, చుంచుపల్లి సీపీఐ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి మురళి చేపట్టిన తీర్థయాత్రలు విజయవంతంగా పూర్తయ్యాయి. తీర్థయాత్రలను ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వచ్చిన ఆయనకు సీపీఐ శ్రేణులు, విద్యానగర్ కాలనీ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. తీర్థయాత్రలు ఆధ్యాత్మికంగా మనసుకు ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని అందించడంతో పాటు భక్తిభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. వాసిరెడ్డి మురళి తీర్థయాత్రలను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి రావడం పట్ల సీపీఐ నాయ కులు, కార్యకర్తలు, విద్యానగర్ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ శ్రేణులు, కాలనీ ప్రజలు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. తీర్థయాత్రల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. యాత్రలో ఎదురైన



ఆధ్యాత్మిక అనుభూతులను, దర్శించు కున్న పుణ్యక్షేత్రాల గురించి వాసిరెడ్డి మురళితో పలువురు మాట్లాడారు. విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్‌గా స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వాసిరెడ్డి మురళి, చుంచుపల్లి మండలంలో సీపీఐను బలోపేతం చేసేందుకు కూడా నిరంతరం పనిచేస్తున్నారని సీపీఐ నాయకులు పేర్కొన్నా రు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించడంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మికతకు కూడా ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న వాసిరెడ్డి మురళికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని సీపీఐ శ్రేణులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో మరింత చురుగ్గా పనిచేసి విద్యానగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తీర్థయాత్రలను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా వాసిరెడ్డి మురళికి పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, యువకులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, విద్యానగర్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొని వాసిరెడ్డి మురళికి అభినందనలు తెలిపారు.

# కన్నతల్లిని మాతృభూమిని ఎన్నటికి మరువవద్దు

## ఎనుగొండ ఉపేంద్రరావు





**వైరా (సింగిడి):** :ప్రతి విద్యార్థి తన జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ తన కన్నతల్లిని తన పుట్టి పెరిగిన ఊరును ఎన్నటికీ మరువరాదని లయన్స్ జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ గుట్టబడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ ప్రధాన కార్యదర్శి పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. గొల్లెనపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బండారు సరిత ప్రత్యేక చొరవతో పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన వెంపటి సత్యవర్ధన్ రావు వితరణతో 20 వేల రూపాయలు విలువ చేసే స్కూల్ బ్యాగ్స్ ను, పాఠశాల స్కావెంజర్ కు నిత్యవసర సరుకులను శనివారం అందజేశారు. తన భార్య స్రవంతి కుమార్తెలు రాగ వైష్ణవి,మేఘన గార్ల సహకారంతో తన మాతృమూర్తి రమాదేవి ద్వారా విద్యార్థులకు పంపిణీ చేశారు అనంతరం జీవి మాల్ వారి సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు ట్రౌజర్స్ పంపిణీ చేసి, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు డయాబెటిక్ అవేర్నెస్ మరియు చైల్డ్ వుడ్ కాన్సర్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సామ్రాజ్యం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లీలమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు ఎం చంద్రశేఖర్, జి రామకృష్ణ, బండారు సరిత, జి గృహలక్ష్మి, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సత్య వర్ధన్ కు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసినారు.

బస్వాపురం ప్రాజెక్టులోని నీటిని వదిలి

# పంట పొలాలను కాపాడాలి

## సిర్పంగి స్వామి



**వలిగొండ, (సింగిడి):** బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని బునాదిగాని కాలువ ద్వారా నీటిని వదిలి బునాదిగాని చెరువు ద్వారా వలిగొండ మండలంలో ఎండిపోతున్న పంట పొలాలను రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శనివారం మండలంలోని కెర్చిపల్లి, మొగిలిపాక, తుర్కపల్లి గ్రామాలలో ఈనెల 29,30,31 తేదీల్లో నిర్వహించనున్న సిపిఎం పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు విడుదల చేయడం ద్వారా భువనగిరి, వలిగొండ మండలాలతోపాటు ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు చెందిన పంట పొలాలకు నీరు అందుతుందని, వెంటనే నీటిని విడుదల చేసి బునాదిగాని కాలువ ద్వారా రైతాంగానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. వేలాది రూపాయల ఖర్చులతో పంట పొలాలను సాగు చేసుకున్న రైతులకు భూగర్భ జలాల కొరతతో నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని, వెంటనే ప్రభుత్వం ఎమ్మెల్యేలు స్పందించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు వెంకటేశం, కందాడి సత్తిరెడ్డి, మొగిలిపాక గోపాల్, దయ్యాల మల్లేశం, పలుసం స్వామి, జక్క రాఘవరెడ్డి, కందగట్ల సాయి రెడ్డి, సల్ల ఐలయ్య, తుమ్మల సంజీవరెడ్డి, లోడే మల్లేశం, తుమ్మల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు రైల్వే స్టేషన్ కోసం నిరాహార దీక్ష...

## కంచర్ల శ్రీను దీక్షకు మాజీ ఎమ్మెల్యే, సిపిఐ,సిపిఎం కుల సంఘ, నాయకుల సంఘీభావం

**ఇల్లందు, (సింగిడి):** 18 ఏళ్ల క్రితం రద్దయిన సింగరేణి ప్యాసింజర్ ట్రైన్ తో పాటు ఇల్లందు రైల్వే స్టేషన్ ఎత్తివేసినట్లుగా ప్రచారం అవుతున్న అంశాన్ని వెలికితీస్తూ ప్యాసింజర్ ట్రైన్ పునరుద్ధరించాలని రైల్వే స్టేషన్ ను తిరిగి కొనసాగించాలని పట్టణానికి చెందిన సామాన్యుడు కంచర్ల శ్రీను రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. శనివా రం పాత బస్టాండ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన ఈ దీక్షా శిబిరాన్ని దోమల సేకరయ్య ప్రారంభించారు. ఇల్లందు నుంచి హైదరాబాద్ తోపాటు విజయవాడ బెల్లంపల్లి ఇతర ప్రాంతాలకు గతంలో లింక్ బోగీలు ఉండేవని వీటిని కాలక్రమమైన ఎత్తివేసి చివరికి రైల్వే స్టేషన్ లేకుండా చేశారని వీటిని తిరిగి పునరుద్ధరించాలని దీక్ష చేపట్టిన శ్రీనివాస్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు

**నిరాహార దీక్షకు పలువురి సంఘీభావం...**

ఇల్లందు కు సింగరేణి ప్యాసింజర్ ట్రైన్ పునరుద్ధరించాలని రైల్వే స్టేషన్ ను తిరిగి ప్రారంభించాలని కంచర్ల శ్రీనివాస్ చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ,సిపిఎం నాయకులు బాస శ్రీను, దేవరకొండ శంకర్, నబి లతోపాటు పలుకుల సంఘాల నాయకులు పట్టణ ప్రముఖులు, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మ నర్సయ్య మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రైల్వే స్టేషన్ అభివృద్ధి ట్రైన్ పునరుద్ధరణ విషయాన్ని అనేక దఫాలుగా ఆనాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి నాయకులు అభివృద్ధి కంటే వారి ఆస్తులు పెంచుకోవడానికి మక్కువ చూపుతున్నారు అన్నారు ఇప్పటికైనా రైల్వేస్టేషన్ పునరుద్ధరణ, ప్యాసింజర్ ట్రైన్ కొనసాగింపు విషయాన్ని వారి పాలకు ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. దీక్షకు యాకూబ్,షావలి,గోపీనాథ్,, కొండూరు రామచందర్, మాజీ కౌన్సిలర్ మల్లేష్ తదితరులు సంఘీభావం తెలిపారు.



# జర్నలిస్టుల పాదయాత్రకు ప్రజా నీరాజనం!

## డప్పు చప్పుళ్లు.. కోలాటాల నడుమ కదం తొక్కిన కలం యోధులు!

### స్పందించకపోతే ఆమరణ దీక్షే: జర్నలిస్టుల హెచ్చరిక!.. మాట తప్పితే దీక్షల బాటే: ఖమ్మం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత..

**నేలకొండపల్లి (సింగిడి):** జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇళ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్––హెచ్ 2843) ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్ర తొలిరోజు ప్రజా మద్దతుతో అత్యంత ఉత్సాహంగా, దిగ్విజయంగా సాగింది. అమరవీరుడు షోయబుల్లాఖాన్ వర్థంతి సందర్భంగా ఆయన స్వస్థలమైన తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ నుంచి ప్రారంభమైన ఈ యాత్రకు ప్రజలు, ప్రజా సంఘాలు ఘన స్వాగతం పలికాయి. అక్కడి నుంచి పాదయాత్ర కూసుమంచి మండల కేంద్రానికి చేరుకోగా, స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ కు వినతి అందిస్తూ జర్నలిస్ట్ లు గత దశాబ్దాల నుండి ఎదుర్కుంటున్న సమస్యలను ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు ఖదిర్ వివరించారు. స్పందించిన కలెక్టర్ న్యాయబద్ధమైన కోర్కెలను తప్పకుండా తమ వంతుగా ముందుకు తీసుకెళ్తామని తెలియజేసారు. అనంతరం, పాదయాత్ర నేలకొండపల్లి మండల కేంద్రానికి చేరుకోగా మహిళల కోలాట నృత్యాలు, డప్పు చప్పుళ్లతో ప్రజలు, స్థానిక జర్నలిస్టులు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. యాత్ర బాధ్యులు, స్థానిక జర్నలిస్టులు కలిసి స్థానిక తహశీల్దార్ రాంప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించి, జర్నలి స్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సభ నిర్వహించారు. ఈ సభలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని జర్నలిస్టుల న్యాయమైన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వేతనాలతో లేకుండా వెళ్లదీస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కులు సాధించే వరకు ఈ ఉద్యమ ప్రస్థానం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రానున్న కాలంలో శాంతియుతంగా ఆమరణ నిరహారదిక్ష చేస్తామని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, మారిశెట్టి వెంకటేశ్వర్లు, పాగర్తి సుధాకర్, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, మదాసు వెంకన్న, పాత్రికేయులు కెవి నాగిరెడ్డి, ఎన్ది కర్ణ, కందికొండ శ్రీను, మోర సైదులు, రామదాసు, దుద్దెల సంజయ్, ఎం వెంకటేశ్వర్లు, కోలేటి నారాయణ, వెంకటేశ్వర్లు, దండ శ్రీనివాస్, పోనగల్ల శ్రీనివాస రెడ్డి, లిక్కి హనుమంత రావు, యలమంచి శివాజీ, పంబ రవి, బ్రహ్మం తదితర పాత్రికేయులు ప్రజలు పాల్గొన్నారు.



పాముకాటుకు

# గురై వ్యక్తి మృతి

**అశ్వరావుపేట (సింగిడి):** ఖమ్మంపాడు గ్రామానికి చెందిన పందు చిన రాముడు (36) అనే రైతు పాముకాటుకు గురై మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పందు చిన రాముడు శుక్రవారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో తన వరి పొలానికి నీళ్లు పెడుతుండగా పాము కాటుకు గురయ్యాడు. అతనితో పాటు పక్క చేనుకు నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రైతులు మొడియం దుర్గారావు, గొంది సిరమయ్యలు అతని అరుపులు విని వెంటనే పెద్దవాగు ప్రాజెక్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం అశ్వరావు పేటకు తీసుకెళ్లాలని సూచించగా, కుటుంబ సభ్యులు మద్దిగట్ల గ్రామంలో నాటు వైద్యం చేయించి ఇంటికి తీసుకెళ్లినట్లు సమాచారం. శనివారం మృతుడి ఆరోగ్యం విషమించడంతో అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం మరో ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు పరిశీలించి, మధ్యాహ్నం 2:10 గంటల సమయంలో మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి అన్న పందు నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై టి. యయాతి రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# బీసీ కుల గణన చేపట్టాలి..

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్




**వలిగొండ, (సింగిడి):** బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ జాబితా లేకపోవడం తో కొంత మంది గోత్రం ఇంటి పేరు చెప్పిన పరిస్థితి నెలకొం దన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బీసీలకు జనాభా ప్రాతిపదికన వాటా ఇస్తున్నారని బీసీలకు జనాభా ప్రతిపా దన వాటా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీ కులాల గణనకు వ్యతిరేకమని విమర్శించారు. నవంబర్ లో లక్ష మందితో పార్లమెంటు ముట్టడిస్తామన్నారు. బీసీ నాయకులు అంతా ఐకమత్యంతో ఉండాలని సూచించారు. స్పష్టమైన బీసీ కులాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ 25న దేశవ్యాప్తంగా చేపట్టే నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, నానాచర్ల రమేష్, వరికుప్పల మధు, జాజుల లింగం గౌడ్, తాడికొండ విక్రం, నరేష్, బాబు, స్వామి, గూడూరు భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యప్రదం... పుత్రదా ఏకాదశి వ్రతం



ఉప అంటే దగ్గరగా, వాసం అంటే ఉండటం; దైవానికి దగ్గరవాలనేదే ఉపవాసం లోని ఉద్దేశం. పూజ, జపం, ధ్యానం లేదా ఉపాసన మొదలైన సాధనల ద్వారా మనసును మాధవుడి పై లగ్నం చేయాలి. సాధారణంగా ఏడాదిలో 24, అధిక మాస యుక్త సంవత్సరంలో అయితే 26 ఏకాదశులు వస్తున్నా, దేని ప్రత్యేకత దానిదే. శ్రావణ శుక్ల ఏకాదశిని పుత్రదా ఏకాదశి అంటారు. పుత్రదా అనే పదానికి పుత్రులను ఇచ్చేది అని అర్థం. అందుకే శ్రావణ మాసంలో పుత్రద ఏకాదశి ఉపవాసం పాటించడం వల్ల పుత్ర సంతానం కలుగు తుందని నమ్ముతారు. భారతదేశ మంతటా శ్రావణ పుత్రద ఏకాదశిని భక్తి శ్రద్ధలతో జరుపు కుంటారు.

శ్రావణ మాసంలో శుక్ల ఏకాదశి రోజు ఉపవాసం ఉండి ప్రత్యేక వ్రతం ఆచరించడం ద్వారా సంతానం లేని దంపతులకు సంతానం కలుగుతుందని సాంప్రదాయ ఆచరణ పరుల విశ్వాసం. శ్రావణ పుత్రద ఏకాదశి ప్రాముఖ్యతను భవిష్య పురాణంలో ధర్మ రాజుకు శ్రీ కృష్ణుడు పుత్ర ఏకాదశి విశిష్టతను వివరించి, ఆ నాడు ఉపవాసం పాటించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి శ్రీకృష్ణుడు స్వయంగా వివరించాడు. అలాగే మహిజిత్తు అనే రాజు తన రాజ్యంలోని ప్రజలకు ఏ కష్టాలు లేకుండా కన్న బిడ్డల వలె చూసుకొనగా, రాజుకు సంతానం లేకపోవడం ఒక్కటే నిత్య బాధాకరంగా మారింది. గ్రామ ప్రజలు కూడా తమ రాజుకు సంతానం కలగాలని పెద్ద ఎత్తున పూజలు చేశారు. ఆ రాజ్యానికి సమీపంలోనే ఉన్న తాపసి లోమశుడనే మహర్షి వద్దకు వెళ్ళిన, గ్రామ ప్రజలు, ఏ చేస్తే తమ రాజుకు సంతానం కలిగే వ్రతం చెప్పమని వేడుకోగా మహర్షి శ్రావణ మాసంలోని మొదటి ఏకాదశిని నిష్ఠగా ఆచరిస్తే వారికి సంతానం కలుగుతుందని చెప్పాడు. ఆ మహర్షి సూచన ప్రకారం రాజ దంపతులతో పాటు ప్రజలందరూ కూడా ఎంతో నిష్టగా ఏకాదశి వ్రతాన్ని ఆచరించిన ఫలితంగా రాజుకు పుత్రసంతానం సంప్రాప్తి కలిగింది. అప్పటినుండి ఈ ఏకాదశిని పుత్రదా ఏకాదశి అని పిలుస్తారని పురాణ కథనం.

వ్రతాచరణ ప్రకారం విష్ణు విగ్రహానికి పంచామృతం అభిషేకం నిర్వహిస్తారు. పూజా ద్రవ్యాలు, పుష్పాలు, పండ్లు సమర్పిస్తారు. విష్ణువును స్తుతిస్తూ భజనలు, భక్తి పాటలు పాడుతూ రాత్రంతా జాగరణ చేస్తారు. ఏకాదశికి ముందు రోజు అంటే దశమి రోజు మధ్యాహ్నానికి ముందు 'సాత్విక' ఆహారాన్ని మాత్రమే తినాలి. దశమి రాత్రికి సంపూర్ణ బ్రహ్మచర్యం పాటించాలి. రాత్రి పూట భోజనం చేయకూడదు.

ఏకాదశి నాడు దంత దావనం చేయకుండా నిమ్మ, జామ లేక మామిడి ఆకులు నోట్లో వేసుకుని నమలాలి. ఏకాదశి రోజు ప్రాతఃకాలం అంటే సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానం, దైవారాధన, దీపారాధన చేసుకుని తమతమ కార్యాక్రమాలు యథావిధిగా చేసుకోవాలి. మధ్యాహ్నం, సాయంత్రం కూడా ఎటువంటి ఆహారాన్ని తీసుకోవద్దు. ఆరోగ్య పరంగా ఇబ్బందులు ఉన్నవారు, ఉద్యోగులు, శ్రామికులు, పిల్లలు, పెద్దలు తేలికపాటి అల్పాహారాన్ని తీసుకోవచ్చు. ఏకాదశి నాడు

ఉదయం పూట అవకాశం ఉన్నవారు దేవాలయాల సందర్శన, పూజలు, స్తోత్ర పారాయణాలు చేయాలి. వీలైతే తప్పక గోపూజ చేయాలి. విష్ణు నామస్మరణ చేయాలి. రాత్రివేళ భాగవతాన్ని చదువు కోవడం, విష్ణుసహస్రనామ పారాయణ చేయాలి. ఏకాదశి సూర్యోదయం నుండి ద్వాదశి తెల్లవారు జాము వరకు ఎలాంటి ఆహారాన్ని తిన కూడదు. మర్నాడు ద్వాదశి పారణ చేయాలి. అంటే ప్రాతః కాలంలోనే లేచి యధావిధిగా నిత్య కాలకృత్యాలు, దేవతారాధన చేసుకుని వెంటనే శుచితో చేసిన మహా నైవేద్యాన్ని దేవునికి నైవేద్యంగా సమర్పించి వెంటనే అతిథి ఉంటే వారికి భోజనం పెట్టి తర్వాత భోజనం చేయాలి. శ్రావణ శుద్ధ ఏకాదశికి మరో ప్రత్యేకత కూడా ఉంది. ఈ రోజు కుబేరుని జన్మదినం అని పండితులు చెబుతున్నారు. సిరి సంపదలకు అధిపతి అయిన కుబేరుని కనుక ఈ రోజున పూజిస్తే, ఆయన అనుగ్రహం తప్పక లభిస్తుందట. ఈ రోజు కుబేర యంత్రాన్ని పూజించినా, కుబేర మంత్రాన్ని జపించినా, కుబేర అష్టోత్తరాన్ని పఠించినా విశేషమైన ఫలితం దక్కుతుందని చెపుతారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494.**

ప్రభాతవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi ఆదివారం 23-8-2026

# వినతి పత్రానికీ నో ఎంట్రీ: బీజేపీ ఆగ్రహం

## పోలీసుల అడ్డగింత.. కలెక్టర్ గేటుకే వినతిపత్రం



**మంచిర్యాల, (సింగిడి):** ప్రభుత్వం తీసుకొచ్చిన 22 ఏ జీవో నిషేధిత భూముల జాబితాలో చోటు చేసుకున్న అక్రమాలు, తప్పిదా లపై సమగ్ర విచారణ జరిపించాలని, తప్పిదాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్ర ం అందజేయడానికి వెళ్లిన బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకోవడంపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియు తంగా ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం సరికాదని ఆయన మండిపడ్డారు. పోలీసుల తీరును నిరసిస్తూ నాయకులు వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయం గేటుకు కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భూములకు సంబంధించిన సమస్యపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజల గొంతుకను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రతిపక్ష పార్టీల బాధ్యత అని, దానిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. '22 జీవోలో తప్పిదాలు జరిగాయని ప్రభుత్వ పెద్దలే అంగీకరిస్తున్న పరిస్థితి ఉంటే.. వాటిపై విచారణకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు?' అని ప్రశ్నించారు. 22 జీవో పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల భూములపై అన్యాయంగా ఆంక్షలు విధించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. భూ వ్యవహారాల్లో చోటుచేసుకున్న అక్రమాలు, తప్పిదాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 జీవో విషయంలో జరిగిన పరిణామాలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని రఘునాథ్ డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై బీజేపీ మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

**కలెక్టర్ కార్యాలయం గేటుకే వినతిపత్రం**

కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసేందుకు అవకాశం కల్పించకపోవడంతో నాయకులు వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటుకు కట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై ఆగ్రహ ం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్‌రావు, పట్టి వెంకటకృష్ణ, రమణరావు, కమలాకర్‌రావు, ఆకుల అశోకవర్ధన్, ఆడే ప్రేమ్‌సింగ్, పచ్చ సప్నరాణి, బొడ్డు రఘునందన్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, సత్రం రమేష్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే మనోధైర్యం

**సుల్తానాబాద్, (సింగిడి):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు. మాజీ సర్పంచ్ మిసరగండ మల్లేశం, రాములు, హన్మంత్ కుటుంబాలతో పాటు ఎల్‌ఐసీ ఏజెంట్ బూర్ల మొగిలి శశిధర్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు తానిపర్తి మోహన్ రావు, బైరెడ్డి రాంరెడ్డి, మండల రైతు కమిటీ అధ్యక్షుడు బద్దం తిరుపతి రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజేశం, అనిల్, లింగారెడ్డి, జగన్, మహేష్ రెడ్డి, రాయుడు, వినోద్, కృష్ణ స్వామి, తిరుపతి తదితరులు ఆయనతో ఉన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకానికి.. కౌన్సిలర్ శ్రావణి ముద్ర

## ఆడబిడ్డకు జన్మనిచ్చిన 12వ వార్డు కౌన్సిలర్ ప్రభుత్వ వైద్యసేవలపై ప్రశంసల జల్లు



**సుల్తానాబాద్, (సింగిడి):** ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెంచేలా సుల్తానాబాద్ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ ఆదర్శంగా నిలిచారు. బుధవారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రావణి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కౌన్సిలర్ శ్రావణి ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, వార్డు ప్రజలు, పట్టణ ప్రముఖులు ఆమెకు,కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# 9వ తరగతి నుంచే పది పరీక్షలకు సన్నద్ధం కావాలి

## అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి)::** విద్యార్థులు 9వ తరగతి నుంచే పదో తరగతి వార్షిక పరీక్షలకు పటిష్టంగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ సూచించారు. శనివారం తిర్యాణి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యసన సామర్థ్యాలు, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచే విద్యా పునాదిని బలోపేతం చేసుకోవాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ ఇంటి వద్ద కూడా పాఠ్యాంశాలను సాధన చేయాలని సూచించారు. ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించేలా పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చేపట్టిన 'విద్యా ప్లస్' కార్యక్రమం గురించి వివరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. పిల్లల విద్యా ప్రగతిని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులపై అధిక ఒత్తిడి తీసుకు రాకుండా వారి ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి సరైన దిశలో ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నిర్మల్ ప్రతినిధి, తానూర్ (సింగిడి):** తానూర్ మండలం మొగ్లి గ్రామానికి చెందిన భుజంగ్ సింగ్ కారోబారి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఈ క్లిష్ట సమయంలో వారు ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ మనోధైర్యం నింపారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వారితో పాటు ప్రజా ప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.



# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు భరోసా





## ఉచిత షూస్ పంపిణీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత

**సుల్తానాబాద్, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత షూస్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దర్గానగర్ ప్రాథమికపాఠశాల విద్యార్థులకు శనివారం ఉచితంగా షూస్ పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత పాఠశాలకు చేరుకుని విద్యార్థులకు షూస్ అందజేశారు. ఈ సందర్భంగా అంతటి పుష్పలత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రాథమిక అవసరాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానోదోహదపడతాయని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై పాఠశాల అవసరాల భారం తగ్గించేందుకు ఉచిత షూస్ పంపిణీ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి సౌకర్యవంతంగా, ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించేలా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉచిత షూస్ అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ అయ్యప్ప ఆలయానికి అరుదైన గౌరవం

## అన్నపూర్ణ ఉత్తమ సేవా పురస్కారం



రాజవంశీయులు శ్రీశ్రీ రాజా తిరునాళ్ సురేష్ వర్మ

**సుల్తానాబాద్, (సింగిడి):** సుల్తానాబాద్ నీరుకుల్ల రోడ్డులోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో మహాశాస్త్ర సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నపూర్ణ పురస్కార ప్రదానోత్సవం--2026లో ఆలయానికి 'అన్నపూర్ణ ఉత్తమ సేవా పురస్కారంలభించింది. పందల రాజావారి చేతుల మీదుగా శ్రీశ్రీ కుసుమ ప్రదీప్ తాంత్రి గురు స్వామి పురస్కారాన్ని స్వీకరించారు. ఆలయం ద్వారా భక్తులకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పురస్కారం అందుకోవడంతో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామి సేవలో ఆలయానికి దక్కిన ఈ గౌరవం సుల్తానాబాద్ ప్రాంతానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# గౌరవించుకుందాం.. సోదర భావంతో జీవిద్దాం

## అహమే అనర్థాలకు మూలం ఒక్కక్షణం ఆలోచిస్తే వివాదాలకు చెక్ హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక





**మంచిర్యాల, (సింగిడి):** తోటి వారిని గౌరవించుకుంటూ, సోదరభావంతో మెలగుతూ సంతోషంగా జీవించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక పిలుపునిచ్చారు. శనివారంమందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు భవనాన్ని ఆయన ప్రారంభించారు. మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ. వీరయ్య, శారదాదేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి, మందమర్రి కోర్టు ఇన్‌చార్జి జడ్జి కె. నిరోష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త సత్తయ్య తదితరులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పండుగలా కోర్టు ప్రారంభం**

కోర్టు భవన ప్రారంభోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడం ఆనందంగా ఉందని న్యాయమూర్తి అన్నారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మొక్కలు నాటారు. మూడు మతాలకు చెందిన పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు. మతాలు, ధర్మగ్రంథాలు సైతం ప్రజల మధ్య శాంతి, సోదరభావాన్నే బోధిస్తున్నాయని, సమాజంలో శాంతి లోపించడమే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా పరస్పరం స్నేహభావంతో మెలగాలని సూచించారు. చైతన్య వంతంగా, శక్తివంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

**వాయిదాలు తగ్గించి.. త్వరిత న్యాయం..**

న్యాయస్థానాల్లో కేసుల పరిష్కారానికి పడుతున్న వాయిదా కాలాన్ని సాధ్యమైనంత మేర తగ్గించాలని న్యాయమూర్తి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కోర్టులు ప్రజలకు అందుబాటులో ఉండటం వల్ల చిన్నపాటి వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా న్యాయపరమైన పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**చీకటిలో శ్రమించి.. దేశానికి వెలుగులు..**

సింగరేణి కార్మికుల సేవలను న్యాయమూర్తి ప్రత్యేకంగా ప్రస్తావించారు. భూమి లోపల చీకటిలో చెమటోడ్చి పనిచేస్తూ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ ఎంతో గొప్పదన్నారు. వారి కష్టాన్ని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మందమర్రి, బెల్లంపల్లి పట్టణాల్లో కోర్టు భవనాల ప్రారంభంతో కేసుల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని అన్నారు. జిల్లాకు అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. కేసుల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గణపతి హోమంతో మార్మోగిన పోచమ్మ ఆలయం



**మంచిర్యాల, (సింగిడి)::** శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ఏరియాలోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిభావంతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన గణపతి హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు, కార్పొరేటర్ బండారి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అర్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు శాంతిపాఠం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, నవగ్రహ పూజలు, జలాధివాసం, గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి పునఃప్రతిష్ఠాపన వేడుకలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. హోమంలో పాల్గొన్న భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమాల సందర్భంగా మార్మోగిన మంత్రోచ్ఛారణలు, హోమగుండం నుంచి వెలువడిన పవిత్ర ధూప సువాసనలు భక్తుల్లో భక్తిభావాన్ని మరింత పెంచాయి.





## తోటి వారిని గౌరవిద్దాం .. చట్టాలని అనుసరిద్దాం ..

# ప్రశాంతమైన జీవితాన్ని ఆస్వాదిద్దాం

### ఘనంగా మందమర్రి, బెల్లంపల్లిలో నూతన న్యాయస్థాన భవనాల ప్రారంభోత్సవం
### కక్షిదారుల కేసులు త్వరితగతిన పరిష్కారాల కోసమే నూతన న్యాయస్థానాలు
### రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక





**ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో (సింగిడి):** మంచిర్యాల జిల్లా లోని మంద మర్రి లో నూతన న్యాయస్థానం బెల్లంపల్లి లో నూతన న్యాయస్థాన భవనాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయ మూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ప్రారంభించారు. మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివా రిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మంద మర్రి బెల్లం పల్లి లోని న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథి గ హాజరైన జస్టిస్ నగేష్ భీమపాక కేసులు త్వరగా పరిస్కారం అవ్వడా నికి ఈ నూతన న్యాయ స్థానాలు ఎంతగానో ఉపయోగపడి ప్రజలకు సంవత్సరాల తరబడి ఎదురుచూ డకుండా ఎంతగానో ఉపయోగప డతాయని, సమాజ ంలో తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా బ్రతకాల ని అన్నారు. శనివార ం జిల్లాలోని మందమర్రి పట్టణం లో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్ర మానికి మంచిర్యాల కుమ్రంభీం ఆసిఫాబా ద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ. వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె. నిరోష, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థాన ప్రభుత్వ న్యాయవాది సైదం లక్ష్మీనారాయణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి హాజరై గౌరవ వందనం స్వీకరిం చి మొక్కలు నాటిన అనంతరం 3 మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూ ర్తి మాట్లా డుతూ కోర్టు భవనాన్ని ప్రారంభిం చే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవ డం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పక్కవారిని గౌరవించాలని, సమా జంలో గొడవలకు, కేసుల నమోదుకు మనలోని అహం ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు ఒక్కక్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు. మన ధర్మాలు, గ్రంధాల ప్రకారం ప్రజలలో శాంతి లేకపోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని, చైతన్యవం తంగా, శక్తివం తంగా, ఆనందంగా బ్రతకా లని తెలిపారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని, వారి శ్రమ గుర్తించద గినదని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది సైదం లక్ష్మీనారా యణ మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు కష్టపడి చట్టాల పై అవగాహన పెంచుకోవాలని పుస్తకాలను,ఉన్నత న్యాయస్థానాల తీర్పులని పరిశీంచాలని వివరిస్తూ లైబ్రరీ నిమిత్తం 25 వేల రూపాయలని విరాళంగా ఇచ్చారు. మందమర్రి నూతన న్యాయస్థానం లో మొట్టమొదటి న్యాయాధికారి గా జూనియ ర్ సివిల్ జడ్జి నిరోష విధు లను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుం దని తెలిపారు. జిల్లాలో అవ సరమై న న్యాయస్థా నాలు, న్యాయ మూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబా టులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉం టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థా నాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసి యేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ అండ్ పీ సీ పోస్టుల్లో సమాన అవకాశాలు కల్పించాలి

**మంచిర్యాల, (సింగిడి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పీసీ విభాగంలో పోస్టులకు కేవలం మహిళా జనరల్ అసిస్టెంట్ల నుంచే దరఖాస్తులు ఆహ్వానించడాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ ఆర్కే 5 గని మేనేజర్‌కు జనరల్ అసిస్టెంట్ల తరఫున శనివారం మెమోరాం డం అందజేశారు. మహిళలకు నిబంధనల ప్రకారం రిజర్వేష న్ కల్పించడంతోపాటు, మిగిలిన అవకాశాలను అర్హత, సీని యారిటీ, సర్వీస్ నిబంధనల ఆధారంగా పురుష ఉద్యోగులకు కూడా కల్పించాలని కోరారు. గతంలో ఈ పీ ఆపరేటర్ పోస్టుల్లోనూ మహిళలకు మాత్రమే అవకాశం కల్పించి న అంశంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. G.O. సీశీ.03 ప్రకారం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, మిగిలిన అవకాశాల్లో అర్హులైన పురుష ఉద్యోగులకు సమాన అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో పోస్టింగులు, పని అవకాశాల్లో పారదర్శకత పాటించి లింగ వివక్షకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విధానంతో యువ కార్మికుల్లో అసంతృప్తి పెరగకుండా యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని మెమోరాండంలో కోరారు.

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 23-8-2026

# నిజామాబాద్‌లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం**
**భూభారతి సదస్సులు, సాదాబైనామా అర్జీలను వెంటనే పరిష్కరించాలి**
**ప్రజలను ఇబ్బంది పెడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు**






**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తిచే యా లని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వ హించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదా రులకు ఇళ్ళ పట్టాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవస రంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందుల కు గురిచేస్తే మాత్రం ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూభా రతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ సర్వే చేపడుతోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొం దించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ఇందులో భాగంగానే నిజామాబాద్‌లో ప్రయోగా త్మకంగా టవర్స్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించి నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ వ్యయం తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ. 230కే అందించేలా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. పేద కుటుంబాలపై నిర్మాణ భారం తగ్గించడంతో పాటు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో అందుతున్నాయా, నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తమ సొంతింటి కలను సాకారం చేసిం దని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి కృతజ్ఞత లు తెలిపారు. లబ్ధిదారుల సంతోషంలో భాగస్వా మ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొంటూ, నూతన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను బహూకరించారు. చివరి దశలో ఉన్న ఇళ్లను కూడా పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నిధుల కొరత లేదని, పనులు పూర్తయిన 24 గంటల్లోనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపది కన పూర్తి చేసి హౌసింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్య పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. మరో వారం, పది రోజుల్లో మరో 300 మంది లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తామని మంత్రి వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అయ్యే వరకు విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో పేదలకు తగిన స్థాయిలో ఇళ్లు నిర్మించలేదని విమర్శించిన మంత్రి, గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డా. భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, హౌసింగ్ శాఖ ఎండీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ – ఓయూ కాలనీ రోడ్డు విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**నిరసన వాక్‌థాన్ నిర్వహించిన 'మణికొండ ప్రజా ఐక్యవేదిక'**



**రాజేంద్రనగర్ (సింగిడి):** మణికొండ నుండి ఓయూ కాలనీ వరకు ఉన్న ప్రధాన రహదారి విస్తరణకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని 'మణికొండ ప్రజా ఐక్యవేదిక' కన్వీనర్ సీతారాం ధూళిపాళ డిమాండ్ చేశారు. శనివారం నార్సింగి సర్కిల్, మణికొండ డివిజన్ పరిధిలోని మర్రిచెట్టు ప్రధాన కూడలి వద్ద రహదారి విస్తరణను వెంటనే చేపట్టాలని కోరుతూ 'ప్రజా ఐక్యవేదిక' ఆధ్వర్యంలో నిరసన వాక్‌థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ... మణికొండ నుండి ఓయూ కాలనీ మార్గంలో రోజురోజుకూ వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ సమయాల్లో కూడా మర్రిచెట్టు – ఓయూ కాలనీ రోడ్డు తీవ్ర ట్రాఫిక్ రద్దీతో స్తంభించిపోతోందని తెలిపారు. దీనివల్ల వాహనదారులతో పాటు పాదచారులు, వృద్ధులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నిత్యం సురక్షితంగా నడవలేక నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

**రహదారి సామర్థ్యం పెంపు:** పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్డు విస్తరణ చేపట్టి, రహదారి సామర్థ్యాన్ని పెంచాలి. అలాగే ప్రత్యామ్నాయ మార్గాలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి.

**విద్యుత్ స్తంభాల తరలింపు:** రహదారికి ఆటంకంగా, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తక్షణమే తొలగించి/తరలించి, పాదచారులు నిర్భయంగా నడిచేలా చూడాలి.

**ప్రజా ధనం వృథా కావొద్దు:** ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రజా రహదారులు, ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ఆస్తులు నిరుపయోగంగా మారడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

అధికారులు వెంటనే స్పందించి విస్తరణ పనులు ప్రారంభించకపోతే ప్రజల భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యపై నిరంతరం పోరాడేందుకు, అధికారులతో సమన్వయం చేసుకునేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక 'రిలీఫ్/యాక్షన్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజా ఐక్య వేదిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి ఉన్నతంగా చదవాలి

**ప్రభుత్వం కల్పించిన వసతులు సద్వినియోగం చేసుకోవాలి**
**బగవేని నర్సింలు ప్రిన్సిపాల్**



**కోదేరు (సింగిడి)::** కోదేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026 – 27 విద్యా సంవత్సరం ప్రవేశము పొందిన నూతన విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు స్వాగత సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా మొదటి సంవత్సరము విద్యార్థులకు స్వాగతంపలికారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు జగదీష్, నరేష్ ,ఐశ్వర్య, నందిని, మంజుల , సాయిమేఘన నాయకత్వంలో కళాశాల ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను వేదికపైకి ఆహ్వానించారు. తర్వాత గత సంవత్సరము నుండి కళాశాలలో విద్యాబోధన, తరగతి గదుల సౌలభ్యత, క్రమశిక్షణ, క్రీడల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమములు జరిపిన విధానం విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదేరు నందు క్రమశిక్షణతో విద్య నేర్చుకున్నామని ఈ కళాశాలకు మంచి పేరు తేవడానికి అందరం కృషి చేయాలని ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఐశ్వర్య ప్రసంగిస్తూ తన అభిప్రాయాన్ని తెలియజేసింది. తర్వాత అధ్యాపకుల ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహ్మలు మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల క్రమశిక్షణ పట్ల అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తున్నామని అన్నారు. కళాశాలలో ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ చదువులో ప్రోత్సహిస్తూ, వారిలో ఉండే క్రీడానైపుణ్యాలు, సాంస్కృతిక నైపుణ్యాలను వెలికి తీస్తున్నామన్నారు. ఉచిత విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన వసతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తర్వాత విద్యార్థుల ఆటపాటలతో కళాశాల ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకురాలు శ్రీమతి పద్మావతమ్మ, వెంకట్ దాస్, శ్రీధర్ బాబు, ప్రవీణ్ కుమార్, షేక్ నాగుల్ మీరా, భోజ్య నాయక్, వెంకన్న, మొహమ్మద్ రఫీఖ్ పాషా, కళాశాల జూనియర్ అసిస్టెంట్ బి. వంశీకృష్ణ, ఆఫీస్ అటెండర్ శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జోయాలుక్కాస్ సరికొత్త డైమండ్ కలెక్షన్ 'ప్రిమోరా' ఆవిష్కరణ



**హైదరాబాద్ , (సింగిడి):** ప్రపంచవ్యాప్తంగా 12 దేశాల్లో 190కి పైగా షోరూమ్లు కలిగిన ప్రముఖ ఆభరణాల సంస్థ జోయాలు క్కాస్, ప్రకృతిలోని గొప్ప ప్రేమకథ నుంచి ప్రేరణ పొందిన ప్రత్యేక డిజైనర్ డైమండ్ జ్యువెల్లరీ కలెక్షన్ 'ప్రిమోరా'ను ఆగస్టు 22, 2026న అంతర్జాతీయ మార్కెట్లో విడుదల చేసింది. తన కాంతివంతమైన రూ పం, జీవితాంతం తోడుగా ఉండే అంకితభావానికి ప్రసిద్ధి చెందిన హార్న్‌బిల్ (ధనేశ) పక్షి స్ఫూర్తితో శాశ్వతమైన ప్రేమ, బంధాల వేడుక గా ఈ కలెక్షన్‌ను రూపొందించారు. ఈ కలెక్షన్‌లో సూక్ష్మమైన కళాత్మక తతో తీర్చిదిద్దిన నెక్లెస్‌లు, చెవిపోగు లు, గాజులు, పెండెంట్లు, ఉంగరాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఆభరణం ఆధునిక డిజైన్, శాశ్వత సొగసుల కలయికతో ప్రేమ, నిబద్ధ తలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ సరికొత్త కలెక్షన్ గురించి జోయాలు క్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జాయ్ ఆలుక్కాస్ మాట్లాడుతూ, ప్రతి ఆభరణాల కలెక్షన్ కస్టమర్ల హృద యాలను తాకే ఒక కథతో మొదలవు తుందని తెలిపారు. నిబద్ధతకు, ఐక్యతకు చిరకాల ప్రతీకైన ధనేశ పక్షి అసాధారణ అంకితభావం నుంచి ఈ కలెక్షన్ రూపకల్పనకు స్ఫూర్తి పొందా మని, బంధాలను వేడుకగా నిలుపు తూ అందానికి మించిన అర్థాన్ని మోసుకెళ్లే ఆభరణాలను సృష్టించ డమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల విలువైన జ్ఞాపకాలలో ప్రిమోరా ఒక ప్రియమైన భాగంగా మారుతుందని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కళాత్మక డిజైన్, అసాధారణ నైపు ణ్యంతో రూపొందించిన ప్రిమోరా కలెక్షన్, నాణ్యత మరియు ఆవిష్కర ణల పట్ల సంస్థ నిబద్ధతను చాటుతోంది. ఈ సరికొత్త ఆభరణాల శ్రేణి ఆగస్టు 22 నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని జోయాలుక్కాస్ షోరూమ్లలో లభిస్తుంది. కాగా ఈ అద్భుతమైన కలెక్షన్ ను హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో శనివారం జరిగిన వేడుకలో ప్రముఖ సినీ నటి మాళవిక శర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జోయాలుక్కాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ థామస్ మాథ్యూ, జ్యువెలరీ పర్చేస్ హెడ్ సురేష్ వి. ఎన్, మార్కెటింగ్ హెడ్ అనీష్ వర్గీస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు మరియు అధికారులు 'ప్రిమోరా' కలెక్షన్ ఆభరణాలను ప్రదర్శించారు. సహజ సౌందర్యం మరియు కాంతిని ప్రతిబింబించే అందమైన నేపథ్యం ఈ కలెక్షన్ స్ఫూర్తిని మరింత శోభాయమానంగా ప్రదర్శించిందని సందర్శించిన ప్రముఖులు కొనియాడారు.

# అర్బన్ లో డబుల్ బెడ్ రూమ్ టవర్లు నిర్మించాలి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి)::** నియోజకవర్గంలో స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల టవర్లను నిర్మించి ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో పేదలకు స్థలం ఉండే అవకాశం లేదని, కావున ప్రభుత్వ స్థలంలోనే హైదరాబాద్ తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల టవర్లను నిర్మించాలని కోరారు. ప్రధానంగా రెండు దశల్లో గత 12 సంవత్సరాలుగా తెలంగాణలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వని నియోజకవర్గం కేవలం నిజామాబాద్ అర్బన్ మాత్రమే అన్నారు. ఇప్పటికైనా ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇటీవల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి సంబంధించి పలు అంశాలను తీసుకెళ్లానని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** నిజామాబాద్ నగరంలోని 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇంటిని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, డివిజన్ కార్పొరేటర్ ఎర్రం గంగాధర్ లు ప్రారంభించారు. ప్రభుత్వం తమ సొంతింటి కలను సాకారం చేసిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల సంతోషంలో భాగస్వా మ్యం కావడం తనకు ఎంతో ఆనం దంగా ఉందని మంత్రి పేర్కొంటూ నూతన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం

## మంత్రి వివేక్ వెంకటస్వామి

**కార్మికులందరికీ కనీస వేతనాలు అందించేందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి కృషి అభినందనీయం: మధుయాష్కి గౌడ్**



**ఎల్బీ నగర్, (సింగిడి):** విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం, కార్మికులకు కనీస వేతనాలు అమలు కావాలన్నది తమ ప్రభుత్వ అభిమతమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో నిర్వహించిన తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 6వ వార్షికోత్సవాలకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తన తండ్రి వెంకటస్వామి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పటి నుంచి తనకు కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు. కుకింగ్ గ్యాస్ డెలివరీ కార్మికులే కాకుండా.. ఎక్కడ పని చేసే కార్మికులకైనా కనీస వేతనాలు అమలు కావాలన్నది తమ ప్రభుత్వ అభిమతమన్నారు. కార్మిక శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నట్లు వివరించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ ద్వారా విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. గిగ్ వర్కర్లకు కూడా ప్రత్యేక చట్టాన్ని చేసి రక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు. మధుయాష్కి మాట్లాడుతూ... కార్మికుల పక్షపాతిగా మంత్రి వివేక్ పనిచేస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు . రాహుల్ గాంధీ సూచనల మేరకు గిగ్ వర్కర్లకు కూడా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం అభినందనీయ మన్నారు. అమెరికాలోని భారత కాన్సులేట్ లో తాను పని చేస్తున్నప్పటి నుంచి వెంకటస్వామితో పాటు వారి కుటుంబ సభ్యులతో తనకు అనుబంధం ఉందన్నారు. వెంకటస్వామి ని నాన్న అని పిలిచేవాడినని గుర్తు చేసుకున్నారు. మంత్రి వివేక్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని.. మంచి ఇండస్ట్రియలిస్ట్ గా కూడా పేరు తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా తమ కంపెనీ ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చేలా జీవో విడుదల చేసి అమలు చేయడం మంత్రి వివేక్ వెంకటస్వామికి పేద వర్గాల పట్ల ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనం అన్నారు.

ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్ కూడా మాట్లాడారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, కుకింగ్ గ్యాస్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, చామకూర రాజు, కె. వి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎన్ఆర్ యాజమాన్యం తీరుపై విద్యార్థుల ఆగ్రహం

**ఎమ్మెల్యేను ఆశ్రయించిన విద్యార్థులు, తల్లిదండ్రులు**



**సంగారెడ్డి (సింగిడి)::** ఎంఎన్ఆర్ విద్యాసంస్థ యాజమాన్యం తమకు అన్యాయం చేస్తోందంటూ పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను ఆశ్రయించారు. విద్యార్థులను ఎంఎన్ఆర్ చేర్పించే సమయంలో యాజమాన్యం చెప్పిన విధంగానే ఫీజు చెల్లించి అడ్మిషన్లు తీసుకున్నామని తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు వివరించారు. అయితే నెల రోజుల పాటు తరగతులు నిర్వహించిన అనంతరం తమ విద్యార్థుల సర్టిఫికెట్లు ఫేక్ అని యాజమాన్యం పేర్కొంటోందని వారు ఆరోపించారు. ఈ విషయంపై విద్యార్థులు యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బందితో బయటకు పంపించారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా విద్యార్థులు తిరిగి విద్యాసంస్థలో కొనసాగాలంటే మరో రూ. 2 లక్షల ఫీజు చెల్లించాల్సిందేనని, లేదంటే విద్యాసంస్థలోకి అనుమతించబోమని యాజమాన్యం చెబుతోందని తల్లిదండ్రులు ఆరోపించారు. అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజు వివరాలను తెలుసుకుని, యాజమాన్యం సూచించిన విధంగానే ఫీజు చెల్లించిన తర్వాత మళ్లీ రూ. 2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో తమ పిల్లల చదువుకు నష్టం కలగకుండా న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. వారి సమస్యను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వెంటనే ఎం ఎన్ ఆర్ యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ విద్యార్థులకు అన్యాయం జరగకూడదని, వారి విద్యకు ఆటంకం కలగకుండా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు సోమవా రం ఎంఎన్ఆర్ యాజమాన్యం తనను కలవాలని ఎమ్మెల్యే సూచిం చారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యను పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భరోసా కల్పించారు.

# శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి అన్నపూర్ణ పురస్కారం




**సూర్యాపేట ప్రతినిధి (సింగిడి):** జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయాస్వామి దేవాలయంకు దక్షిణ భారత దేశంలో ప్రముఖ దేవాలయాలకు మహాశాస్త సేవా సంఘం అందించే ప్రతిష్టాత్మకమైన అన్నపూర్ణ పురస్కారం లభించింది. ఈ సంఘం దక్షిణ భారతదేశంలో ఎంపికన 12 దేవాలయాల్లో జిల్లా కేంద్రానికి చెందిన ఈ దేవాలయం ఉండడం విశేశం. దీంతో పాటు దేవాలయ ప్రధాన అర్చకులు రేంటాల సతీష్ కుమార్ శర్మ దేవాలయంలో నిర్వహిస్తున్న విశేష పూజలతో పాటు ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించిన సంఘం గురుపురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అర్చకులు మాట్లాడుతూ దేవాలయానికి అన్నపూర్ణ పురస్కారం, సతీష్ కుమార్ శర్మ గురుపురస్కారం అందుకోవడం హర్షణీయమని అన్నారు . ఈ కార్యక్రమంలో అనంతుల సూర్యనారాయణ, అనంతుల గణేష్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, యుగేందర్, శివ, వాసుదేవరావు, తేడ్ల ప్రభాకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపాలిటీలో పెన్షన్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించిన చైర్‌పర్సన్



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కె. స్వేత సత్యయాదవ్ పెన్షన్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఇప్పటివరకు 588 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు, మరో 126 దరఖాస్తులను అప్‌లోడ్ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెన్షన్ దరఖాస్తులకు ఆగస్టు 31 చివరి తేదీ కావున, పట్టణంలోని అర్హులైన వారు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల హక్కులు-భద్రతపై విద్యార్థులకు న్యాయ అవగాహన





**గద్వాల బ్యూరో (సింగిడి):** జాతీయ న్యాయ సేవా సంస్థ ( ఎన్ ఏ ఎస్ ఎల్ ఏ ) అమలు చేస్తున్న చిన్నారుల సంక్షేమం, రక్షణకు సంబం ధించిన పథకాలు మరియు చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవా సంస్థ, జోగు లాంబ గద్వాల ఆధ్వర్యంలో గద్వాల మండలంలోని పి ఎం ఎస్ ఆర్ ఐ జడ్పీ హెచ్ఎస్ అనంతపూర్ గ్రామంలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ రాజేందర్, లక్ష్మణ స్వామిపాల్గొని విద్యార్థులకు బాలల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, పి ఓ సి ఎస్ ఏ ఓ చట్టం–2012, బాల్య వివాహాల నిషేధ చట్టం–2006, బాల కార్మికుల (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, విద్యా హక్కు చట్టం–2009 ( ఆర్టీ ఈ), జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం–2015తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారి సురక్షితమైన, హింస రహిత వాతావరణంలో జీవించే హక్కు కలిగి ఉన్నా రని తెలిపారు. విద్యార్థులు ఏవైనా వేధింపులు, హింస లేదా ఇబ్బందులు ఎదురైనప్పుడు భయ పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితు ల్లోచైల్డ్ హెల్ప్‌లైన్–1098ఉచిత న్యాయ సహాయం కోసం ఎన్. ఏ ఎల్ ఎస్ ఏ టోల్ ఫ్రీ నంబర్–15100ను వినియోగించుకోవచ్చని వివరించారు. అలాగే గుడ్ టచ్–బ్యాడ్ టచ్, వ్యక్తిగత భద్రత, బాలల హక్కులు, ఆన్‌లైన్ భద్రత, సైబర్ వేధిం పులు, సోషల్ మీడియా బాధ్యతాయుత వినియోగం విద్య ప్రాముఖ్యతలిలి వంటి అంశాలపై విద్యార్థు లకు అవగాహన కల్పించారు. అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, ఫోటోలు లేదా ఇతర సున్నితమైన సమాచారాన్ని పంచుకోకూ డదని సూచించారు.



**మొబైల్ లోక్ అదాలత్ ద్వారా న్యాయ అవగాహన**

ఈ కార్యక్రమంలో మొబైల్ లోక్ అదాలత్–ఉచిత న్యాయ సేవల బస్సులిలి ద్వారా దృశ్య ప్రదర్శనలు, వీడియోలు మరియు అవగాహన కార్యక్రమాల సహాయంతో విద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలు, భద్రత, రక్షణ మరియు ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్‌ను జాగ్రత్తగా వినియోగించాలని, సైబర్ వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే విశ్వసనీయమైన పెద్దలకు, ఉపాధ్యాయులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస గౌడ్, భరోసా సెంటర్ ప్రతినిధి ఆమని, ఐసిపిఎస్ కౌన్సిలర్ సురేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలి

**తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్**



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** రైతులకు ఇబ్బం దులు కలిగిస్తున్న యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, రైతులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా యూరియా అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెడుతోందని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్లు వాడకంలో లేని రైతులు, పట్టాదారు పాస్ పుస్తకాలు లేని రైతులు,డిజిటల్ పరిజ్ఞానం కాని రైతులు ఈ యాప్ ద్వారా ఎరువులు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్యలు, సర్వర్ డౌన్ సమస్యల వల్ల ఎరువులు సకాలంలో అందడం లేదని, వెంటనే యాప్ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. పాత మాన్యువల్ విధానం ద్వారా ఎరువుల దుకాణాల వద్దే నేరుగా పాత పద్ధతిలో యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందజేయాలని, పట్టాదారు పాస్ బుక్ నిబంధనలను సడలింపు చేసి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులందరికీ యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అందజేయాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కోరారు.

singidinews@gmail.com

# చిరు సినిమాకు కాకాగా టైటిల్

## బడర్త్‌డే సందర్భంగా టైటిల్ రిలీజ్



అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధానపాత్రలో బాబీ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీమ్ అప్‌డేట్ ఇచ్చింది. సినిమా టైటిల్‌ను 'కాకా'గా ఖరారు చేస్తూ ఓ వీడియోను షేర్ చేసింది. ఇందులో చిరంజీవి మధ్యతరగతి వ్యక్తిగా కనిపిస్తున్నారు. అక్వా సంస్థలో ఉద్యోగిగా చిరంజీవి సత్యం అనే పాత్రలో నటిస్తున్నారు. 'ఇది సత్యం మాట.. ఇంకా డౌటా' అనే డైలాగు ఆయన పాత్ర స్వభావాన్ని తెలుపుతోంది. ఇందులో కనిపించిన 'ఐ లవ్ డాడీ' అనే కీ చైన్‌కు.. ఫ్లాష్ బ్యాక్‌లో ఆయనకు తండ్రితో అనుబంధం ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. టైటిల్ రివీల్ అనంతరం యంగ్ అండ్ స్టైలిష్ లుక్‌లో గన్స్ పేలుస్తూ చిరంజీవి ఇచ్చిన మాస్ పోజు.. మెగా ఫ్యాన్స్‌కు వింటేజ్ చిరును గుర్తుచేస్తోంది. ఇక 'కాకా' సినిమా సంక్రాంతి కానుకగా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## వివాహబంధంతో ఒక్కటైన అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా

బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ మరోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. 'ధురంధర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో విలన్‌గా మరింత గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ రాంపాల్.. తన ప్రియురాలు, మోడల్, నటి గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌ను అధికారికంగా వివాహం చేసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సహజీవనం చేస్తున్న ఈ జంట తాజాగా తమ బంధానికి అధికారికంగా మూడుముళ్ల బంధంతో ముగింపు పలికింది. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌లు ఉత్తర గోవాలోని మపుసా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నట్లు సమాచారం. సాయంత్రం 4 గంటల సమయంలో ఈ జంట కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. పెళ్లి సందర్భంగా ఇద్దరూ ఎలాంటి హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా చాలా సింపుల్‌గా సాధారణ దుస్తుల్లో కనిపించారు. రిజిస్టర్ మ్యారేజ్ సమయంలో కుటుంబ సభ్యులు, కొందరు స్నేహితులు, అత్యంత సన్నిహితులు మాత్రమే వారితో ఉన్నట్లు సమాచారం. గోవాలో అమల్లో ఉన్న యూనిఫామ్ సివిల్ కోడ్ నిబంధనల ప్రకారం వీరి వివాహం నమోదు చేసినట్లు మపుసా సబ్-రిజిస్ట్రార్ సూరజ్ వెర్నేకర్ వెల్లడించారు. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్ 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. చాలా కాలంగా కలిసి జీవిస్తున్న ఈ జంట తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను మాత్రం పెద్దగా బయటకు వెల్లడించలేదు. అయితే సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కలిసి కనిపిస్తూ తమ అభిమానులకు తమ బంధాన్ని పరిచయం చేస్తూ వచ్చారు.

## ఇరుముడి బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో మంచి జోష్‌లో దూసుకెళ్తుంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనతో భారీ వసూళ్ల దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఇరుముడి'కు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే పూర్తి నమ్మకంతో ముందుకు వెళ్లినట్లు సమాచారం. కథ, కాన్సెప్ట్‌పై నమ్మకం ఉన్నప్పటికీ.. ఓటీటీ రైట్స్ విషయంలో సినిమా స్టార్టింగ్‌లో మాత్రం అనుకున్న స్థాయిలో ఆసక్తి కనిపించలేదనే ప్రచారం జరిగింది. ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ తొలుత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్‌పై పెద్దగా ఆసక్తి చూపలేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపించింది. అయినప్పటికీ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. కథ, రవితేజ పాత్ర, శివ నిర్వాణ టేకింగ్‌పై ఉన్న



నమ్మకంతో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రమోషన్స్ మొదలైన తర్వాత పరిస్థితులు మారినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ముఖ్యంగా 'ఇరుముడి' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తర్వాత సినిమాపై ఒక్కసారిగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, ఈ చిత్రంలో రవితేజను ఇంతకుముందెన్నడూ చూడని విధంగా కొత్త తరహా పాత్రలో చూపిస్తున్నారనే విషయం బయటకు రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు ఈ మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ క్రేజ్‌ను గమనించిన నెట్‌ఫ్లిక్స్.. ఆ తర్వాత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్ కొనుగోలుకు ఆసక్తి చూపినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు మైత్రీ మూవీ మేకర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు ప్రస్తుతం సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం థియేటర్లలో ఈ సినిమాకు వస్తున్న స్పందనను చూస్తే.. మైత్రీ మూవీ మేకర్స్ ఈ కథపై పెట్టుకున్న నమ్మకం ఫలించినట్లే కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకవైపు బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి వసూళ్లు సాధించే దిశగా దూసుకెళు తుండగా.. మరోవైపు డిజిటల్ రైట్స్ దక్కించుకున్న నెట్‌ఫ్లిక్స్‌కు కూడా ఈ విజయం కలిసొచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



సిన్మా సింగిడి
Cinma Singidi
ఆదివారం
23-8-2026

## స్పిరిట్ కోసం భారీగా పారితోషికం డిమాండ్

### నటి దీపికాపై ప్రణయ్ ఆరోపణలు

ప్రభాస్ హీరోగా సందీప్ వంగా దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్పిరిట్' నుంచి దీపికా పదుకొణె వైదొలగడంపై అప్పట్లో తీవ్ర చర్చ జరిగింది. తాజాగా సందీప్ సోదరుడు ప్రణయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమె ప్రాజెక్ట్‌ను నుంచి వెళ్లిపోవడానికి కారణాన్ని పంచుకోవడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దీపిక ఈ సినిమా నుంచి వైదొలగడానికి కారణాన్ని ప్రణయ్ వివరించారు. తన డేట్స్ సర్దుబాటు చేయడంతో పాటు దీపిక భారీ పారితోషికం అడిగారని చెప్పారు. అలాగే సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని తెలిపారు. ఈ కామెంట్స్ ఒక్క రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారాయి. తాజాగా దీనిపై ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేసి తన స్పందనను పరోక్షంగా తెలిపారు. 'ఒక మహిళ ఇలాంటి డిమాండ్‌లు చేస్తే సహించలేకపోతున్నారు. ఆమె నో చెప్పడం వల్ల ఈగో సమస్యలు వచ్చాయి. ఇది కేవలం పురుషాధిక్య అహంకార సమస్య మాత్రమే అని ఇన్‌స్టాలో ఒకరు పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' లో మొదట దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. అయితే ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రిని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి.



## రాకా సినిమా కోసం ప్రత్యేక ప్రపంచం సృష్టి

### సినిమా షూటింగ్‌ను సందర్శించిన మంచు లక్ష్మి

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అట్లీ తన గత చిత్రాలకు భిన్నంగా ఈసారి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌ను ఎంచుకోవడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే అల్లు అర్జున్ లుక్, అట్లీ మేకింగ్ స్టైల్ గురించి రకరకాల వార్తలు వైరల్ అవుతుండగా.. తాజాగా నటి మంచు లక్ష్మీ చేసిన కామెంట్స్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఇటీవల మంచు లక్ష్మీ 'రాకా' షూటింగ్ జరుగుతున్న సెట్స్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న చిత్రీకరణను చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె చెప్పుకొచ్చారు. ముఖ్యంగా సినిమా కోసం సృష్టించిన ప్రపంచం, భారీ సెట్స్, విజువల్ ఎలిమెంట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటివరకు తాను చూడని ఒక కొత్త ప్రపంచాన్ని అక్కడ చూశానని మంచు లక్ష్మీ పేర్కొన్నారు. సినిమాలో భాగంగా కనిపించే కొన్ని జీవులు, ప్రాణుల డిజైన్లు కూడా తనను ఆశ్చర్యానికి గురిచేశాయని ఆమె వెల్లడించారు. దీంతో 'రాకా' సాధారణ యాక్షన్ సినిమా కాదనే విషయం మరింత స్పష్టమవుతోందనే చర్చ మొదలైంది. 'రాకా'ను సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మీ చేసిన వ్యాఖ్యలు సినిమాలోని ప్రపంచం ఎలా ఉండబోతుందనే ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కొత్త తరహా విజువల్స్, భారీ యాక్షన్ సీక్వెన్సులు, ఊహకు అందని క్రియేచర్స్‌తో దర్శకుడు అట్లీ ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో 'పుష్ప' సినిమాతో సొంతం చేసుకున్న క్రేజ్‌కు తగ్గట్టుగానే ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్కేల్‌లో రూపొందించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అల్లు అర్జున్, అట్లీ కలిసి ఎలాంటి విజువల్ వండర్‌ను సృష్టించబోతున్నారో తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మాత్రం మంచు లక్ష్మీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ 'రాకా'పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తున్నాయి

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090